అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
గురువారం 27-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 116 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

కొత్త సచివాలయానికి పోదాం

కార్యాలయాల తరలింపు షురూ

- ప్రారంభోత్సవంలో అందరూ పాల్గొనాలి : సీఎస్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొత్త సచివాలయం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రారంభమైంది. ఈమేరకు ఆ ప్రక్రియను ప్రభుత్వం బుధవారం చేపట్టింది. బీఆర్‌కే భవన్ నుంచి కొత్త సెక్రటేరియేట్‌కు ఫైళ్లు, కంప్యూటర్లు...5లో



దంతేవాడలో మందు పాతర...

మావోయిస్టుల పంజా..11 మంది పోలీసులు మృతి

- జవాన్లను ఆదుకుంటాం :ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్

నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడలో మళ్లీ ధనాధన్ అంటూ కాల్పులతో దద్దరిల్లింది. అరుణాపూర్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు పంజా విసిరారు. మావోయిస్టులు మాటు వేసి మండేదా అడవుల్లో మందు పాతర పేల్చడంతో పదిమంది డిఆర్‌జీ జవాన్లు, ఒక డ్రైవర్ మృతిచెందారు. బస్తర్ ఐజీ సుందర్‌లాల్.పి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం కూబింగ్‌కి వెళ్లిన జవాన్లు బుధవారం ప్రయివేట్ మినీ బస్సు ఆపి.అందులో ప్రయాణిస్తుండగా మావోయిస్టులు గురిపెట్టి సుమారు 50 కేజీల ఐఈడీని పేల్చారు. దాంతో జవాన్ల వాహనం తునాతునకలైంది. డ్రైవర్‌తోపాటు మొత్తం 10 మంది జవాన్లు మృతిచెందారు. పేలిన ప్రదేశంలో పది అడుగుల లోతు గుంట ఏర్పడింది. మృతులు హెడ్ కానిస్టేబుళ్లు జోగా మున్నా రామ్ కడ్తి, సంతోష్ తమో, దుల్గో మాండవి, లక్ష్మ మార్కం, జోగా కవాసి, హరిరామ్ మాండవి, జవాన్లు రాజు రామ్ కర్తమ్, జైరాం పొడియం, జగదీష్ కవాసి, డ్రైవర్ నిరామ్ యాదవ్ వీరమరణం పొందారని ఐజీ ధ్రువీకరించారు. విధి నిర్వహణలో ఉన్న జవాన్లను మట్టు బెట్టిన మావోయిస్టులను వదిలేది లేదు. వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని ఛత్తీస్‌గఢ్ సీఎం హామీ ఇచ్చారు.

హెలికాప్టర్ల ద్వారా గాలింపు చర్యలు

మావోయిస్టుల దాడి తర్వాత పోలీసులు వెంటనే ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొనడానికి అదనపు పోలీసులు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాలిస్తున్నారు. రాష్ట్రంలో మావోయిస్టు చర్యలను నిర్వీర్యం చేసేందుకు 2008లో డీఆర్‌జీని ఏర్పాటు చేశారు. ఈ దళాన్ని మొదట కంకేర్ , నారాయణపూర్‌లో మోహరించారు.అనంతరం 2013 లో బీజాపూర్ , బస్తర్, ఆపై 2014 లో సుక్మా, కొండగావ్, ఆ తర్వాత 2015 లో దంతెవాడలో బలగాలను ఏర్పాటు చేశారు.

నీరున్నా ఇవ్వరెందుకు?

మేకిన్ ఇండియా అంటూ...

ప్రతి వస్తువూ చైనా నుంచే దిగుమతి ఎందుకు?




- రైతు ఆత్మహత్యలు లేని మహారాష్ట్రగా తీర్చిదిద్దుతాం
- ఆ రాష్ట్రంలో భారీ కిసాన్ ర్యాలీ : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో కావాల్సినంత నీరున్నా ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వరెందుకు?. మేకిన్ ఇండియా అంటూ దేశమంతా చైనా బజార్లతో నింపారెందుకు?. మాంజా మొదలు అనేక వస్తువులు చైనా నుంచే దిగుమతి ఎందుకు చేసుకుంటున్నారు? ... అంటూ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్ర చంద్రాపూర్‌కు చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, 10- 12 లక్షల మందితో మహారాష్ట్రలో భారీ కిసాన్ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. మహారాష్ట్ర గడ్చిరోలి నుంచి గోదావరి ప్రవహిస్తున్నా... అక్కడ తాగునీరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ నాయకునికి నీటి గురించి చింత లేదనీ, ఓట్లు పడితే దుకాణం నడుపుకుంటున్నారని విమర్శించారు. మనలో చైతన్యం రానంత వరకు మన జీవితంలో మార్పు రాదని స్పష్టం చేశారు. దేశంలో ప్రతీ ఎకరానికి సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు ఇవ్వాలన్నదే బీఆర్ఎస్ నినాదమని తెలిపారు. "పెన్ గంగా, వార్ధా, గోదావరి నదులున్నా... కూడా తాగునీటికి కష్టాలే. ఔరంగాబాద్, అకోలాలో నీటి కష్టాలు ఉన్నాయి. పది రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయని చెప్పారు. దీనికి కారణం ఎవరు..? రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఆగాయి. కరెంట్ కష్టాలు కూడా మాయం అయ్యాయి. తెలంగాణలో పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి రెండు పంటలకు కలిపి రూ.10 వేలు ఇస్తున్నాం. తెలంగాణలో 15 నిమిషాలకో భూమి రిజిస్ట్రేషన్ అవుతుంది. పట్టా...5లో

నిప్పుల్లా పప్పులు..!

ఎండలు భగభగమంటున్నాయి.ఇంకోవైపు పప్పుల ధరలూ నిప్పుల్లా మండుతున్నాయి. సామాన్య,మధ్యతరగతి జనం పై అదనపు భారం పడటంతో..ఈ పూట గడిచేదెలా అంటూ జనం జేబులు తడుముకుంటూ..ఆందోళనచెందుతున్నారు.



కొండెక్కిన ధరలు | నియంత్రణలో కేంద్రం విఫలం

న్యూఢిల్లీ : మన దేశం ప్రపంచంలోనే పప్పు ధాన్యాలను అత్యధికంగా వినియోగిస్తోంది. అంతేకాదు... పప్పు ధాన్యాలను అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశం కూడా మనదే. పప్పు ధాన్యాలు, వంట నూనెలను పెద్ద ఎత్తున మనం దిగుమతి చేసుకుంటున్నాం.ఉత్పత్తి తక్కువగా ఉండడంతో 2021-22 పంట కాలంలో వీటి దిగుమతులు 9.44 శాతం పెరిగి 27 లక్షల టన్నులకు చేరాయి. 2020-21లో 24.66 లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మన దేశం దిగుమతి చేసుకుంది. పెసలు, మినుములు, ఎర్ర కందులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో వాటి ధరలు 30 శాతం మేర పెరిగాయి.

దేశంలో అధికంగా వినియోగించే కందిపప్పు ధర కిలో రూ. 185 పలుకుతోంది. కిలో పెసరపప్పు రూ. 249, మినపప్పు రూ. 115, ఎర్ర కందిపప్పు రూ. 160 పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా కేంద్రం మాత్రం చోద్యంలా చూస్తోందన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

దేశంలో పప్పు ధాన్యాల వినియోగం అధికంగా ఉన్నప్పటికీ ఇతర పంటలతో పోలిస్తే పప్పు ధాన్యపు పంటల ఉత్పత్తి ఏ మాత్రం పెరగడం లేదు. ఫలితంగా మన దేశం పప్పు ధాన్యాలు, వంట నూనెలను అంతర్జాతీయ మార్కెట్ల నుండి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది.

సరైన విధానపరమైన చర్యలు చేపట్టినట్లయితే వీటిని దేశీయంగానే సులభంగా ఉత్పత్తి చేయగలం. ఈ సంవత్సరం మార్చి 23 వరకూ మన దేశం 8.75 లక్షల టన్నుల బఠాణీలను, 5.12 లక్షల టన్నుల మినుములను దిగుమతి చేసుకుంది. 2022-23లో కందుల ఉత్పత్తి 9.8 శాతం, మినుముల ఉత్పత్తి 12 శాతం తగ్గిపోయింది. బీహార్‌లో కందుల ధర 89 శాతం పెరిగింది. ఈ నెలలో క్వింటాలు ధర రూ. 14,500 పలికింది. గత సంవత్సరం ఇదే నెలలో దీని ధర రూ. 7,681 మాత్రమే.

లాభాలు తెచ్చిపెట్టే సోయాబీన్, పత్తి పంటల వైపు రైతులు మొగ్గు చూపడంతో పప్పు ధాన్యాల ఉత్పత్తి పడిపోతోంది. పప్పు పంటల విస్తీర్ణం ఆరు శాతం తగ్గడం, సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో కోతలకు ముందు భారీ వర్షాలు కురవడం వల్ల కూడా ఉత్పత్తి తగ్గిపోయింది. అనేక రాష్ట్రాలలో బలమైన ఈదురు గాలులు వీచడం వల్ల గోధుమలు, పప్పు ధాన్యాల పంటలు దెబ్బతిన్నాయి. పప్పు ధాన్యాల లభ్యత సంతృప్తికర స్థాయిలో ఉండేలా చూసేందుకు, దేశీయ మార్కెట్‌లో ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం మినుములు, కందుల స్వేచ్ఛా దిగుమతి విధానాన్ని 2024 మార్చి 31 వరకూ పొడిగించింది. అయితే పప్పు ధాన్యాలను కేంద్రం దిగుమతి చేసుకుంటున్నంత వరకూ తమకు లాభాలు రాబోవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పప్పు ధాన్యాలకు సంబంధించి రైతుకు కనీస మద్దతు ధర కంటే తక్కువే లభిస్తోంది.

వినియోగదారులకు పప్పులు తక్కువ ధరకే లభించాలంటే గోధుమలు, బియ్యం మాదిరిగా వాటిని కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని వ్యాపారులు సూచిస్తున్నారు. పప్పుల ...5లో

మాంసకృత్తులు లభించాలంటే పప్పులే శరణ్యం

పేదలకైనా, ధనికులకైనా, శాఖాహారులకైనా, మాంసాహారులకైనా పప్పు ధాన్యాల వాడకం తప్పనిసరి. మన దేశంలో ఏటా రెండు కోట్ల టన్నుల పప్పు ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రపంచ ఉత్పత్తిలో మన వాటా ఇరవై ఐదు శాతమే. అదే సమయంలో.. ప్రపంచంలో వినియోగిస్తున్న పప్పు ధాన్యాలలో ఒక్క మన దేశంలోనే 27 శాతం వినియోగం అవుతోంది. సామాన్య ప్రజలకు మాంసకృత్తులు లభించాలంటే పప్పులే శరణ్యం. ఇంత ప్రాధాన్యత ఉన్న పప్పు ధాన్యాల ఉత్పత్తికి అవరోధంగా అంశాలేంటీ..?

ప్రభుత్వాల్లో కలవరం..



ఎన్నికల సంవత్సరంలో పప్పుల ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వాలు కలవరపాటుకు గురవుతున్నాయి. కందులు, మినుముల నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం నిల్వదారులు, మిల్లర్లు, ఫుడ్ ప్రాసెసర్లు, వ్యాపారులపై ఒత్తిడి తెస్తోంది. అంతేకాక పప్పుల ధరల పర్యవేక్షణకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. కానీ ధాన్యపు పంటలకు బదులుగా పప్పు ధాన్యాల పంటల వైపు రైతులను మళ్లిస్తే పరిస్థితిలో మార్పు వస్తుంది. దీనితో పాటు పప్పు పంటల రైతులకు సులభంగా రుణాలు అందించడం, బీమా సౌకర్యం కల్పించడం, ఆకర్షణీయమైన కనీస మద్దతు ధర ఇవ్వడం వంటి చర్యల ద్వారా ఉత్పత్తిని పెంచే అవకాశం ఉన్నదని రైతు సంఘాల నేతలు అంటున్నారు..

మీరు తొలగించినా..

మేం కొనసాగిస్తాం..

ఎన్సీఈఆర్టీ తొలగించిన పాఠ్యాంశాలను స్టేట్ పుస్తకాల్లో చేర్చేందుకు కేరళ నిర్ణయం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

పాఠ్యపుస్తకాల్లోని కొన్ని భాగాలను తొలగించాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) తీసుకున్న నిర్ణయంతో విభేదిస్తున్న కేరళ ప్రభుత్వం ఇందుకు ప్రత్యామ్నాయ చర్యలకు ఉపక్రమించింది. తొలగించిన ...5లో



లాకప్ డెత్...!

పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు మృతి

- కొట్టడం వల్లే చనిపోయాడని కుటుంబీకుల ఆందోళన
- ఎక్స్‌గ్రేషియా రూ.40 లక్షలివ్వాలని డిమాండ్

నవతెలంగాణ-బేగంపేట్

పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు అనామానాస్పద స్థితిలో మృతిచెందాడు. అయితే, పోలీసులు కొట్టడం వల్లే తట్టుకోలేక చనిపోయాడని నిందితుని కుటుంబీకులు ఆందోళన చేశారు. కుటుంబానికి రూ.40 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన హైదరాబాద్‌లో సంచలనం రేపింది. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన బుధవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సింగరేణి కాలనీకి చెందిన చిరంజీవి(38) ఆటోడ్రైవర్‌గా ...5లో

మాకు న్యాయం జరిగే దాకా

వెనక్కి తగ్గం...

రెజ్లర్ల ఆందోళన ఉధృతం



- ఖాప్ పంచాయతీల మద్దతు
- జంతర్ మంతర్ వద్దే క్రీడాకారుల వ్యాయామం, శిక్షణ 2లో..

తేలని విభజన

పంచాయతీ

కొలిక్కి రాని తెలుగు రాష్ట్రాల ఆస్తుల పంపకం

- వచ్చే వారం మరోసారి ఏపీ భవన్‌పై సమావేశం

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేండ్లు కావస్తున్నా విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఆస్తుల విభజన పూర్తి కాలేదు. విభజనకు నోడల్ ఏజెన్సీగా ఉన్న కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సమావేశాలు నిర్వహించినప్పటికీ సమస్యల పరిష్కారం కొలిక్కి రాలేదు. ఢిల్లీలోని ఏపీ భవన్ విభజనపై బుధవారం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులతో సమావేశం నిర్వహించింది. కేంద్ర హెూం శాఖ కేంద్ర, రాష్ట్రాల విభాగం జాయింట్ సెక్రెటరీ ...5లో

బీజేపీకి కష్టమే...



ఓటింగ్‌పై అవినీతి, ధరల పెరుగుదల, నిరుద్యోగం ఎఫెక్ట్

సర్వేలో వెల్లడించిన కన్నడ ఓటరు

బెంగళూరు : కర్నాటకలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీజేపీకి ఎదురుదెబ్బ తగిలే పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అవినీతి కీలక అంశంగా మారనున్నది. అలాగే, ధరల పెరుగుదల, నిరుద్యోగం అంశాలు కూడా ఇక్కడి ఓటింగ్‌పై ప్రభావం చూపనున్నది. కన్నడ సంస్థ 'ఈడిన' నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

ఈ సర్వేలో భాగంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్న తరుణంలో ఏవైనా రెండు సమస్యలను తెలపాల్సిందిగా సర్వేలో పాల్గొన్న ప్రజలను అడిగారు. ఇందులో 68 శాతం మంది అవినీతి సమస్య తమ ఓటింగ్ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ధరల పెరుగుదలపై 47 శాతం మంది, నిరుద్యోగంపై 34 శాతం మంది తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 13 శాతం మంది ప్రజలు మాత్రం మహిళల భద్రత, తాగునీరు, విద్యుత్తు వంటివి మేజర్ సమస్యలను.. అవి తమ ఓటింగ్ నిర్ణయంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. 12 శాతం మంది ఆరోగ్యం, విద్య అని చెప్పగా.. 10 శాతం మంది నేరాలు, అల్లర్లు, వేధింపుల గురించి మాట్లాడారు. కాగా, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, వొక్కలిగ, కురుబ సామాజిక వర్గం వారు ప్రస్తుత బీజేపీ సర్కారు కొనసాగడానికి తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని కిందటి సర్వేలో తేలిందని 'ఈడిన' వెల్లడించింది.రాష్ట్రంలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని ప్రభుత్వంలో తీవ్ర అవినీతి ఆరోపణలు వెలువడిన ...5లో

బేరానికి బీఎస్ఎన్ఎల్,ఎంటీఎన్ఎల్

ప్రయివేటుకు కట్టబెట్టేందుకు కేంద్రం యత్నం

- సీజీఎంలకు మోడీ సర్కార్ ఆదేశాలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీల ఆస్తుల విక్రయ ప్రక్రియను కేంద్రం వేగవంతం చేస్తోంది. అమ్మకానికి వీలున్న ఆస్తులను వేగంగా గుర్తించాలని బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ సంస్థలకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసిందని సమాచారం. రూ.10 కోట్ల వరకు విలువ కలిగిన కీలక, కీలకేతర ఆస్తులను గుర్తించాలని సూచించినట్టు ఈ వ్యవహారంతో సంబంధ కలిగిన వ్యక్తులు పేర్కొన్నట్టు ఎఫ్ఈ రిపోర్ట్ చేసింది. ఇప్పటికే ప్రతీ సర్కిల్‌లో బీఎస్ఎన్ఎల్ కనీసం 10 ఆస్తులను అమ్మకానికి వీలుగా గుర్తించింది. ప్రభుత్వ టెల్కోలకు ఇచ్చిన రూ.1.65 లక్షల కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీకి సంబంధించిన రుణ, వడ్డీ చెల్లింపులు, మూలధన వ్యయాల కోసం ఆస్తుల నగదీకరణ చేయాలని టెలికం శాఖ పేర్కొందని సమాచారం. సులభంగా అమ్మకానికి వీలయ్యే ఆస్తులను తొలుత గుర్తించాలని ఆయా సర్కిళ్ల చీఫ్ జనరల్ మేనేజర్లను ఆదేశించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మూడు ...5లో

పిల్లల భవిష్యత్తు బాధ్యత ఎవరిది?

నిండా 14ఏండ్లు లేవు, చదువుతున్నది తొమ్మిదో తరగతి. ప్రేమ వ్యవహారంతో గొడవపడి కత్తులతో పొడుచుకోవడం ఈమధ్య ఒక పాఠశాలలో జరిగిన సంఘటన. తనకు తానే అబార్షన్ చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిన 18ఏండ్ల అమ్మాయి చదువు ఒత్తిడిని అధిగమించలేక ఆత్మహత్య చేసుకున్న అబ్బాయి ఇలాంటి సంఘటనలు పాఠశాలల్లోనే కాదు, విశ్వవిద్యాలయాల్లోనూ పెరిగిపోయాయి. దేశంలోని అత్యున్నత కాలేజీలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు కూడా ఇందుకు మినహాయింపు కావు. ఎంతో మెరిట్ సాధిస్తేగాని అటువంటి కళాశాలలో అడ్మిషన్ దొరకదు. అంటే ఇక్కడ మనం గ్రహించాల్సింది వారందరూ చాలా తెలివైన పిల్లలు. అయినా వాళ్ళు కూడా అనాలోచితంగా ప్రవర్తించి, ఆందోళనలతో విపరీత నిర్ణయాలను తీసుకోవడం. ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. చదువు వారికి బతకడానికి కావాల్సిన నైపుణ్యాలు ఇవ్వడంలో వెనకబడిందా! ద్వేషాలు, మోసాలు స్థానంలో ప్రేమ, స్నేహం అందించే వ్యవస్థను సృష్టించలేకపోతోందా? వీటిలో బడి పాత్ర, కుటుంబ పాత్ర ఎంత ఉందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.



వంగీపురం స్వర్ణలత
9441750630

తల్లిదండ్రుల పాత్ర ఎంతవరకు?

నేడు అనేక కుటుంబాలు ఉమ్మడి కుటుంబాల నుండి బయటకు వచ్చేశాయి. ఉమ్మడి కుటుంబాలు బంధాలను బాంధవ్యాలను పట్టుకొని ఉండేవి. ఒకరు కాకపోతే మరొకరు పిల్లల్ని కనిపెట్టుకొని ఉండేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. తల్లిదండ్రులు ఇద్దరు పనులకు వెళ్లిపోతున్నారు. పిల్లల పెంపకం పట్ల దృష్టి పెట్టే తీరిక తల్లిదండ్రులకు లేదు. పిల్లలను మంచి బడిలో వేసావా లేదా? వాళ్లకు కావాల్సినవి అందించామా లేదా వీటిపైన తల్లిదండ్రులు దృష్టి పెడుతున్నారు. కానీ పిల్లల మానసిక స్థితిగతులు ఏంటి? ఆ వయసులో వాళ్ళు ఎటువంటి ఉద్వేగాలకు గురవుతున్నారు? మన ఆశలను తీర్చడంలో వారు సర్దుబాటు చేసుకోలేక ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారా? చదవడం అంటే మార్కులు తెచ్చుకోవడం మాత్రమే అనే అవగాహనతో తల్లిదండ్రులు పిల్లలపై తెచ్చే ఒత్తిడి నేడు సర్వ సాధారణం. పాపం తల్లిదండ్రుల కోరిక తీర్చలేకపోతున్నామనే బెంగతో ఆత్మహత్యలకు పాల్పడే పిల్లలు. ఇలాంటివి నెలకో కేసైనా మనం చూస్తున్నాం. తల్లిదండ్రుల కోసం ఖలీల్ గిబ్రాన్ అనే కవి తన కవితలో ఇలా అన్నాడు.. "మీ పిల్లలు మీ పిల్లలు కాదు, భవిష్యత్తు జీవితం కోసం తపించే కొడుకులు, కూతుళ్లు వాళ్లు మీ ద్వారా వచ్చారు కానీ మీ నుండి కాదు వాళ్లు మీతో ఉన్నప్పటికీ మీ వాళ్ళు మీ సొంతం కాదు. మీరు వాళ్ళకి ప్రేమను పంచవచ్చుగాని మీ ఆలోచనలు కాదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికి వారి సొంత ఆలోచనలు ఉంటాయి. మీరు వారి రేపటి భవిష్యత్తును కలలో కూడా దర్శించలేరు. మీరు వాళ్ళ లాగా ఉండేందుకు ప్రయత్నించవచ్చు కానీ వారిని మీలాగా మార్చాలని ప్రయత్నించకండి. ఎందుకంటే జీవితం వెనక్కిపోదు, నిన్నటితో ఆగదు, జీవితం భవిష్యత్తులోకి ప్రయాణిస్తుంది. మీరు భవిష్యత్తులోకి మీ పిల్లలతో కలిసి ఎంత దూరం ప్రయాణించగలరో ఆలోచించండి" దీని అర్థం తల్లిదండ్రులు పిల్లల విషయంలో ఎక్కడ పట్టుకోవాలి, ఎక్కడ సహకరించాలి, ఎక్కడ వారిని వారిగా వదిలేయాలి, ఎక్కడ జోక్యం చేసుకోవాలి అనే సంగతులు గమనించి తెలుసుకోవాలి. పిల్లలను కనిపెట్టు కోవలసిన బాధ్యత తల్లిదండ్రులదే. పిల్లలను అర్థం చేసుకొనే ప్రయత్నం ఎంతమంది చేస్తున్నారో ఆలోచించు కోవాలి. ఎలాంటి సంఘర్షణలు అయినా మాట్లాడితే సర్దుకుంటాయి అంటారు. పూర్వం నుండి ఇంటి సమస్యలు కావచ్చు, ఆస్తి గొడవలు కావచ్చు పెద్దల ముందు పెట్టి చర్చించుకుని సామరస్యంగా పరిష్కరించుకునేవారు. పిల్లల విషయంలోనూ అంతే. మాట్లాడితేనే పిల్లల మనోగతాలు బయటపడతాయి. మాట్లాడితేనే పిల్లలకు తల్లిదండ్రులు వారికి అండగా నిలబడ్డారు అనే ధైర్యం వస్తుంది. మాట్లాడితేనే పిల్లల ఆలోచన ధోరణి మారుతుంది ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

బడి పాత్ర ఎంత?

సమాజంలో విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణానికి బడి పునాదులు వేస్తుంది. బడి అనగానే ఉపాధ్యాయులు, పుస్తకాలు, పిల్లలు సిలబస్, పరీక్షలు వీటి చుట్టూనే ఒక వెబ్ లాగా చదువు అల్లుకోబడి ఉంది. ఈ చట్రం నుండి ఎవరూ బయటపడలేని స్థితికి నేటి వ్యవస్థ మారిపోయింది. చదువు చెప్పడం అంటే పుస్తకాల్లోని పాఠాలను పూర్తి చేయడం, పరీక్షల్లో పిల్లల జ్ఞానాన్ని అంచనా వేయడం, మార్కుల ద్వారా పిల్లల గ్రేడ్లను నిర్ణయించడం. ఇది నేటి విద్యా వ్యవస్థ నడుస్తున్న తీరు. ఒక క్రమశిక్షణ, విలువలు, మనోవికాసం, జీవన నైపుణ్యాలు వంటి వాటికి మార్కులు లేవు. కాబట్టి అది మన సబ్జెక్టు కాదు అనుకునే ఉపాధ్యాయులు లేకపోలేదు. జాతీయ విద్యా విధానం 2020లో విలువలు అన్నీ ప్రతి సబ్జెక్టులో



ఏదో ఒక రూపంలో మిళితమై ఉంటాయని వాటిని విడివిడిగా చూడకూడదని చెబుతోంది. కరికులం, కోకరికులం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలని సబ్జెక్టును చెప్పేటప్పుడు వాటిని కలుపుకుంటూ చెప్పాలని అప్పుడే ఆ విలువలు పిల్లల మనసులో నాటుకుపోతాయని చెప్పింది. పిల్లల మనోవికాస కేంద్రాల అయిన తరగతి గదులను ఒత్తిడి ఆందోళనకు గురి చేసే కేంద్రాలుగా మార్చకూడదు. మన పాఠం ద్వారా మన పిల్లలు ఏమి నేర్చుకున్నారు? ఏ విలువలు పొందగలిగారు? అవి వారి జీవితానికి ఎక్కడ, ఎలా ఉపయోగపడుతుందో చెప్పగల ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు? తల్లిదండ్రులకే కాదు ఉపాధ్యాయులకు మరింత ఎక్కువగా పిల్లలతో భావావేశ బంధాన్ని కలిగి ఉండాలి. పిల్లల అభ్యసనలో వాళ్లకు సహాయపడా లంటే పిల్లల కుటుంబ నేపథ్యంతో పాటు పిల్లలు ఎమోషన్స్ వారి ప్రవర్తనల గురించి ఉపాధ్యాయులకు తెలిసి ఉండాలి. ఉపాధ్యాయుడే వారికి ఒక గురువు, మిత్రుడు, ఒక కౌన్సిలర్ అవ్వాలి.

మార్పు ఎక్కడరావాలి?

పిల్లల పెంపకం ఎవరి బాధ్యత ఎంతో తెలిపే వ్యవస్థ మనకు లేదు. పూర్వపు భయభక్తులు నేడు లేవు. గట్టిగా చెబితే ఏమి రాద్ధాంతం చేస్తారో అని తల్లిదండ్రులు, గట్టిగా మందలిస్తే ఏ అఘాయిత్యాలకు పాల్పడతారో అని ఉపాధ్యాయులు పిల్లల్ని వారి మానానికి వారిని వదిలేస్తున్నారు.

'దేశం అంటే మట్టి కాదు... దేశమంటే మనుషులోయ్' ఒక దేశం మంచి దేశం ఎప్పుడు అవుతుంది? మంచి నడవడిక నైపుణ్యం, వివేకం కలిగి ఉన్న మనుషులు ఉన్నప్పుడే కదా! పిల్లలను క్రమశిక్షణలో పెట్టడం అంటే మౌలికంగా మనల్ని మనం క్రమశిక్షణలో పెట్టుకోవడమే' అని ఎ.ఎస్.నీల్ అంటారు. పిల్లలను పట్టించుకోవడం అంటే మన అభిప్రాయాలు రుద్దడం కాదని తల్లిదండ్రులు గ్రహించాలి. పెద్దల్లో మార్పు వస్తే పిల్లలు మారుతారు. పిల్లలతో గడపడానికి వారితో మాట్లాడడానికి రోజులో ఎంత సమయాన్ని కేటాయిస్తున్నామో తల్లిదండ్రులు ఆలోచించాలి. మన ఆకాంక్షలతో పిల్లల్లో ఒత్తిడి గురి చేస్తున్నామా ఆలోచించాలి. పరిస్థితులను సర్దుబాటు చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వడంలో కూడా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. పిల్లలను ఇతర పిల్లలతో కలిసి ఆడటం, కలిసి చదువుకోవడం ప్రోత్సహించాలి. కలిసి పని చేయడంలో ఉన్న ఆనందాన్ని వారికి రుచి చూపించాలి. మరీ ఒంటరిగా గదిలో కూర్చుని చదువుకోవడం, బడికి వెళ్లడం, ఇంటి కి రావడం మళ్ళీ పుస్తకాలు వేసుకుని కూర్చోవడం ఇదీ పిల్లల దినచర్య. ఎలాంటి కొత్తదనం లేదు. మాటా మంతీ లేదు. వీటికి తలిదండ్రులు చెక్ పెట్టాలి.

మాటల నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలి

బడిలో బోధనా విధానంలోనే కొన్ని సంస్కరణలు చోటు చేసుకోవాల్సిన అవసరం ఉంది పిల్లల బయటి పరిసరాలు జ్ఞానం పిల్లల అనుభవాలు తరగతి గదిలో చర్చించబడాలి. పిల్లల్లోని ఆసక్తి అన్వేషణ పెంచే విధంగా బోధనా అభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. 'ఆలోచింప చేయడమే నిజమైన విద్య' అన్నారు. పిల్లలను ఆలోచింపజేయడంలో మన వంతు కర్తవ్యాన్ని గుర్తించాలి. పిల్లలకు సరిపడా నేర్చుకునే అంశాలు లేనప్పుడు వారికి ఆసక్తికరంగా ఆక్టివిటీ లేనప్పుడు ఇలాంటి ఇతర అంశాలపై దృష్టి మరలుతుంది. వారి జ్ఞానతృష్ణకు తగిన వసతులు బడిలో కల్పించబడాలి.■

ఉదాహరణకు కొన్ని ప్రాక్టీసెస్ చూద్దాం...

పూర్వం బడులలో వివిధ హౌసులు సిస్టం ఉండేది. ఒక్క హౌస్‌లో 6 నుండి 10 తరగతుల పిల్లలు మెంబర్లుగా ఉండేవారు. బడిలో ఒక్కొక్క వారం ఒక్కొక్క హౌస్ వారు బాధ్యత చేపడతారు. అసెంబ్లీ నిర్వహణ నుండి పాఠశాల శుభ్రత, తరగతి క్రమశిక్షణ కార్యక్రమాల నిర్వహణ ఆటలు వంటివి అందులో భాగాలు. హౌస్‌ల మధ్య పోటీలు ఉండేది. ఇందులో చిన్న పెద్ద పిల్లల మధ్య సోదర భావవం, సమిష్టిగా పనిచేయడం ఒకరికొకరు సహకరించుకోవడం, బాధ్యతలు పంచుకోవడం, తమ శక్తి యుక్తులను గరిష్టంగా వినియోగించుకోవడం జరుగుతుండేది. అలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో వారికి తెలియకుండా సర్దుబాటు చేసుకునే లక్షణంతో పాటు కలిసి పనిచేయడంలో ఉండే ఆనందాన్ని పొందడంతో బాటు, సమస్య పరిష్కారాన్ని చేసుకొని నైపుణ్యాలను పొందడం, నాయకత్వ లక్షణాన్ని పొందడం వారికి తెలియకుండానే వచ్చేసేవి. అలాగే పిల్లలు తాము నేర్చుకున్న అంశాలతో నిర్వహించే బాల సభ . పిల్లలు తాము నేర్చుకున్న పాఠాలను వివిధ సబ్జెక్టులకు సంబంధించినవి ప్రదర్శించే వేదిక బాలసభ. అంటే ఇది ఒక విధంగా వారి నైపుణ్యాలు ప్రదర్శించడానికి అవకాశం ఇవ్వడమే. పాఠాన్ని ఒక నాటిక రూపంలో నృత్య రూపంలో కథ రూపంలో, ఒక ప్రయోగ రూపంలో, ఒక పాట రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. పిల్లలు కరిక్యులర్ ఒత్తిడిని అధిగమించాలంటే వాటి రూపాలు మారాలి.

పైన పేర్కొన్న కృత్యాలలో పిల్లల మధ్య మాటల బంధం ఏర్పడుతుంది. ఒకరికొకరు అర్థం చేసుకోవడానికి బృందాలతో పని చేయడానికి అవకాశం కలుగుతుంది. ఇది ఉపాధ్యాయులు చేయాల్సిన పని. ప్రతి జట్టు పని పిల్లలు సంఘటితం చేయడానికి, వారి మధ్య సత్సంబంధాలు ఏర్పడడానికి దోహదపడు తుంది. ఇలాంటివి బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా కావాలి. ఉపాధ్యాయుడికి విద్యార్థికి తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఉన్నప్పుడే పిల్లల్లో బహుముఖ వికాసాన్ని సాధించవచ్చు. నిజానికి వ్యక్తి పరిణతి చెందడానికి స్వేచ్ఛగా ఉండడానికి ప్రేమతో మంచితనంతో వికసించడానికి విద్య సహాయపడాలి. పిల్లలను విద్యావంతులను చేయడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమానంగా బాధ్యత తీసుకోవాలి.పిల్లల్లో ఎక్కువ తక్కువ నెన్నడం, తెలివిగల వారని, లేని వారిని పోలిక లేకుండా ఉన్నప్పుడే పెద్దలకు పిల్లలకు నడుమ వాత్సల్య పూరితమైన సంబంధాలు నిలిచి ఉంటాయి. వాత్సల్యం ఉన్నప్పుడే అవగాహన సూటిగా స్వచ్ఛంగా ఉంటుంది. పిల్లల పైన ఒత్తిడి గాని వారు దారి తప్పడం గాని ఉండవు. ఇదే ఉపాధ్యాయులకు వర్తిస్తుంది. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడడం ప్రారంభిస్తే ఏ కౌన్సిలర్లు అవసరం ఉండదు. మనం చేయాల్సిందే వారికి ఎటువంటి కష్ట పరిస్థితులైన ఎదుర్కోగలిగే ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడం. 'మాత శత పితా వైరీ యేన బాలోన పాటితః' పిల్లల్ని సరైన మార్గంలో పెంచని తల్లిదండ్రులు తమ బిడ్డలకు శత్రు సమానులు అని ఈ శ్లోక అర్థం. సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత అందరిదీ అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచానికి మనం ఇచ్చే బహుమతే పిల్లలు.


ఈ పుస్తకం 'రాజకీయ వృత్తి'కి మార్గదర్శిని

రోజు రోజుకూ దిగజారిపోతున్న రాజకీయాలలో చేరడం అవసరమా? రాజకీయ రంగంలో కేరీర్ అవకాశాలు చాలా తక్కువ కదా! రాజకీయాల్లో నిలదొక్కుకోవాలంటే చాలా ఎక్కువ కాలం పడుతుంది! పొలిటికల్ కంటిన్యూటీ ఉండదు. మొత్తం కేరీర్ పది లేదా పదిహేనేండ్ల కంటే మించి ఉండదు. రాజకీయాలు జుగుప్సా కరంగా మారుతున్నాయి. అవంటే అసహ్యం, విలువవుండదు. రాజకీయాల్లో ఉండాలంటే కోట్లకొద్ది డబ్బు కావాలి కదా! ఎన్నికల్లో గెలవకపోతే భవిష్యత్తు ఆగమవుతుంది. రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఎదగలేము! మొదలైన మరెన్నో సందేహాలకూ ప్రశ్నలకూ సుదీర్ఘ సమాధానపత్రమే నేలంటి మధు రాసిన "రాజకీయ వృత్తి" నాయకత్వ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు - కొత్తకాలానికి కొత్త రాజకీయం అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన 300 పేజీల పుస్తకం. ఇలాంటి ఒక సమగ్ర రాజకీయ ఆచరణలకు, అందులోని వివిధ స్థాయిలకు, విభాగాలకు, అవకాశాలకు సంబంధించిన పుస్తకం ఇంత క్రితం నాకైతే కనపడలేదు. ఇది నేటి యువతరానికి ఎంతో బాగా ఉపయోగపడే పుస్తకం. అంతే కాదు, రాజకీయాలలో ఇప్పుడు కొనసాగుతున్న వాళ్లు కూడా అధ్యయనం చేయాల్సిన పుస్తకం. ఇప్పటికీ రాజకీయాల్లో ఉన్న అనేక మందికి రాజకీయాలపట్ల పూర్తి అవగాహనలేదు. అంతే కాదు, గత చరిత్రను బట్టి అర్థం చేసుకునే పాఠాలూ తెలియదు. వర్తమానం ఎంత మార్పు చెందినదో కూడా అవగాహన కావటం లేదు. ఈ పుస్తకంలో సాధారణంగా ఎకడమిక్ పుస్తకాల్లో ఇచ్చిన రాజకీయ విశ్లేషణలు, నిర్వచనాలకు భిన్నంగా వాస్తవికంగా, ఆచరణాత్మకంగా వివరించారు. 'పరిపాలనలేని చోట బలవంతుడు బలహీనుని మింగేస్తాడు. పరిపాలన ఉన్న చోట బలహీనుడు బలవంతుని నిరోధిస్తాడు.' అన్న సూక్తి ఆధారంగా పరిపాలనను అజ్ఞానులకు, స్వార్థపరులకు, అవకాశవాదులకు వదిలేస్తే 'బలవంతుడు దుర్బల జాతిని బానిసలను గావించాడు' అన్న చందంగానే రాజకీయాలూ ఉంటాయని మధు చెప్పారు.

పన్నెండు చాప్టర్లు ఉన్న ఇందులో 1. రాజ్యాంగం, రాజకీయం మొదలైన అంశాల వివరణ 2. ప్రజారంగంలో రాజకీయ నాయకత్వ అవకాశాలు, 3. రాజకీయ పార్టీల్లో నాయకత్వ అవకాశాలు, 4. ప్రభుత్వంలో రాజకీయ నాయకత్వ అవకాశాలు, 5. సామాజిక ఉద్యమరంగం నాయకత్వ అవకాశాలు, 6. అంతర్జాతీయ రాజకీయ రంగంలో అవకాశాలు, 7. రాజకీయ ఉద్యోగావకాశాలు, 8. రాజకీయరంగంలో స్వయం ఉపాధి అవకాశాలు, 9. రాజకీయ కల్సెల్టెన్సీ, 10. రాజకీయాల రిపేరింగ్ 11. యువత-రాజకీయాలు, 12. రాజకీయ కేరీర్ - సందేహాలు మొదలైన విభాగాలలో చాలా విషయాలను అనుభవపూర్వకంగా వివరించారు.

సుస్థిర జీవనం, సామాజిక అస్తిత్వం పొందిన విభిన్న ప్రజలందరినీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా దేశీయతా గుర్తింపుతో జీవింప చేసే నోబుల్ ఎంటిటీ రాజకీయం అని ప్రస్తావిస్తారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో సామాజిక బాధ్యతతో రాజకీయాలు కొనసాగించారు. ప్రజాస్వామిక వ్యవస్థలను స్థాపించారు. ఇప్పుడు ఈ వ్యవస్థలను ధ్వంసం చేశారు. సొంత ప్రయోజనాలకు రాజకీయాలను కులాల స్థాయికి దిగజార్చారు అని ఆరంభిస్తారు. అయితే వర్గ సమాజంలో దోపిడీ శక్తులకు సాధనంగా రాజకీయాలు కొనసాగుతాయనేది శాస్త్రీయ చరిత్రకారుల విశ్లేషణ. రాజకీయాలు ఎందుకోసం పుట్టాయి? రాజ్యాంగం ఏయే హక్కులు, బాధ్యతలను మనకిచ్చింది. రాజకీయాలు అంటే ఎవరు? పరిపాలన ఎవరి చేతుల్లో ఉంటుంది. మొదలైన విషయాలెన్నో ఇందులో సవివరంగా ఇచ్చారు. పన్నెండు చాప్టర్లు సామాజిక రంగంలో, రాజకీయ రంగంలో ఆసక్తి ఉన్న వాళ్లు తప్పకుండా చదవాలి. ఇక ఆసక్తిలేని వాళ్లు కచ్చితంగా చదవాలి. ఎందుకంటే, రాజకీయాలతో సంబంధం, అవసరం లేకుండా జీవనం ఉండదు.

ఇక ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రాజకీయాల్లో ఉండటమంటే ఎన్నికల్లో నిలబడటమే కాదు, ఒక పార్టీలో ఏయే అంశాలుంటాయి, ఏ విభాగానికి మనం సరిపోతాము అని నిశ్చయించుకోవచ్చు.



కార్యకర్త, ఏజెంట్, అధికార ప్రతినిధి, నాయకుడు, పార్టీ ప్రజా సంఘ నాయకుడు మొదలైనవెన్నో ఉంటాయి. రాజకీయాలతోనే ప్రభుత్వాలేర్పడతాయి కాబట్టి ప్రభుత్వాలతో ఏయే అవకాశాలున్నాయో తెలుస్తుంది. స్థానిక ప్రభుత్వాలు, సామాజిక ఉద్యమ రంగంలో స్వచ్ఛంద సంస్థలలో, అంతర్జాతీయ రంగంలో ఎలా పనిచేయవచ్చో వివరిస్తారు. రాజకీయ ఉద్యోగవకాశాలను చాలా స్పష్టంగా పేర్కొన్నారు.


రాజకీయాలు చెడిపోయాయని, అసహ్యించుకోవడం వల్ల ఉపయోగం లేదు. వాటిని మార్చాలి. అంటే యువత రాజకీయాల్లోకి రావాలి. వారు వచ్చినప్పుడు మాత్రమే నేటి తరం ఆశలకు, ఆశయాలకు రాజకీయాల్లో చోటు ఉంటుంది. ఆ ఉద్దేశ్యంతో రాజకీయాలను తమ కెరీర్‌గా ఎంచుకునే వారికి హ్యాండ్‌బుక్‌గా ఉండదగిన పుస్తకంగా ఇది ఉపయోగపడుతుంది. గత 50 సంవత్సరాలుగా రాజకీయ సామాజిక పరిణామాలను చూస్తూ అధ్యయనం చేస్తూ, జర్నలిజంలో విశేష అనుభవమున్న స్వయంగా రాజకీయాలలో పాల్గొన్న మధురాసిన 'రాజకీయ వృత్తి' పుస్తకం విలువైనది. అధ్యయనం చేయదగినది.

\- కె. ఆనందాచారి

మాకు న్యాయం జరిగే దాకా వెనక్కి తగ్గం

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు చేస్తున్న ఆందోళన ఉధృతమవుతోంది. దేశవ్యాప్తంగా 4500 ఖాప్ పంచాయతీలు రెజ్లర్లకు మద్దతు తెలిపారు. జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ సంఘీభావం ప్రకటించి.. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు జంతర్ మంతర్ వద్ద చేస్తున్న ఆందోళన బుధవారం నాలుగో రోజు కూడా కొనసాగింది. నిరసన ప్రదేశాన్ని శిక్షణా, వ్యాయామ కేంద్రంగా మార్చుకున్నారు. నిరసన తెలిపే జంతర్ మంతర్ వద్దే కోచ్ సుజీత్ మాన్ పర్యవేక్షణలో మల్లయోధులు ఉదయం 7:30 గంటలకు శిక్షణ ప్రారంభించారు. సెషన్ 8:45 వరకు కొనసాగింది. క్రీడాకారులు కుస్తీ వ్యాయామాలు చేస్తూ కనిపించారు. వినేష్ ఫోగట్, సంగీతా ఫోగట్‌తో శిక్షణ పొందుతుండగా, సాక్షి మాలిక్ కి అర్జున అవార్డు గ్రహీత, రెజ్లర్ అయిన ఆమె భర్త సత్యవర్త్ కడియన్ సహాయం చేశారు. ఇంతలో ఒలింపిక్ కాంస్య పతక విజేత కొంత స్ట్రెచింగ్ చేసే ముందు, ఒక ఫిజియో బజరంగ్ పునియాకు మ్యాట్‌పై సహాయం చేస్తూ కనిపించారు. వారంతా అలసిపోయినట్టు కనిపించారు. కానీ నిద్రలేని రాత్రులు గడిపినప్పటికీ క్రీడ పట్ల వారి మక్కువ స్పష్టంగా కనిపించింది. "మాకు న్యాయం జరిగే వరకు మేము ఇక్కడ నుండి వెళ్ళం. మేము తప్పు చేస్తే శిక్షను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. కుస్తీ మాకు సర్వస్వం. మేము మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండాలనుకుంటున్నాము. మేము ఇక్కడ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటాము" అని బజరంగ్ పునియా అన్నారు. మల్లయోధులకు గాయాలయ్యే అవకాశం ఉన్నందున, రోడ్లపై శిక్షణ ఇవ్వడం ప్రమాదకరం కాదా? అని అడిగిన ప్రశ్నకు, కోచ్ సుజీత్ మాన్ "మాకు ఎటువంటి ఎంపిక లేదు. మనం బలవంతంగా రోడ్డుపై శిక్షణ పొందవలసి వచ్చింది. మేము ఏమి చేస్తాము? ఇది ఆసియా క్రీడలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల సంవత్సరం. ఇది ఒలింపిక్ క్వాలిఫైయర్, రెజ్లర్లు లైన్‌లో ఉండలేరు" అని అన్నారు. "సామాగ్రి, జిమ్ లేదు, చాప లేదు, కాబట్టి పరిస్థితులలో మనం ఏమి చేయగలం, మేం చేస్తున్నాం. నేను వారిని పరిగెత్తమని అడిగాను. వారు మనిషి నుండి మనిషికి టెక్నిక్ ప్రాక్టీస్ కూడా చేశారు" అని అన్నారు. "ప్రతి ఫైట్‌లో ఫిట్‌నెస్ ముఖ్యం. మన రెజ్లర్లు దానిని అర్థం చేసుకుంటారు. వారు దేశాన్ని చాలాసార్లు గర్వించేలా చేశారు. స్టేడియంలో ఉండాల్సిన సమయంలో వారు ఇక్కడ నిరసన ప్రాంతం జంతర్ మంతర్ వద్ద ప్రాక్టీస్ చేయడం బాధగా ఉంది. రెండు నెలల్లో మేజర్ టోర్నీలు రానున్నాయి. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని వారికి న్యాయం చేయాలి" అని అన్నారు.



చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది : సత్యపాల్ మాలిక్

జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనలో జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ పాల్గొన్నారు. రెజ్లింగ్ బాడీ నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లకు తన మద్దతును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వర్గాల నుంచి రెజ్లర్లకు మద్దతు లభిస్తూనే ఉందన్నారు. "మద్దతు పెరగాల్సిన అవసరం ఉంది. దానిని పెంచడానికి నేను వ్యక్తిగతంగా నా వంతు కృషి చేస్తాను. ఎందుకంటే ఈ పోరాటం వారిది మాత్రమే కాదు. ఇది మన దేశంలోని మహిళలందరికీ సంబంధించినది" అని ఆయన విలేకరులతో అన్నారు. "నేను ఈ యువతులకు ఓపిక పట్టమని చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే మీరు విజయం సాధిస్తారు. దేశం మొత్తం మీ వెంటే ఉంది. కుస్తీ రంగంలో అవినీతిని అంతమొందించినందుకు చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది" అని పేర్కొన్నారు. "ఒత్తిడిలో ఉన్నప్పటికీ మీరు పోరాడుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను. కొన్ని నెలల క్రితం రైతు సంఘాలు ఆందోళన చేసినప్పుడు, వారి ఆందోళనకు ప్రధాని క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు వారు మీ వెనుక ఉన్నారు. రైతులు మీ పక్షాన ఉన్నందున మీ విజయం ఖాయం. మరో ప్రశ్న లేదు, మీరు విజయం సాధిస్తారు" అని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించి దేశంలో గౌరవప్రదమైన క్రీడాకారులు న్యాయం కోసం వీధుల్లో పోరాటం చేయడం సిగ్గుచేటని అన్నారు. "మా కుమార్తెలు పతకాలు సాధించి, త్రివర్ణాన్ని ఎగురవేసినప్పుడు, ఆ సమయంలో చాలా సిగ్గు లేకుండా, వారిని సన్మానించడానికి, వారితో ఫోటోలు క్లిక్ చేయడానికి, వారిని టీ కోసం పిలుస్తాము. ఈ రోజు వారు రోడ్డుపై ఉన్నారు. మేము సిగ్గుతో ఉండాలా?" అని మాలిక్ ప్రశ్నించారు. "వారి పోరాటం ముగిసే వరకు వారికి మద్దతు ఇవ్వాలని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశం మరింత పెద్దదిగా ఉండాలి" అని అన్నారు. మహిళా రెజ్లర్లు లైంగిక దోపిడీకి పాల్పడినట్లు ఆధారాలు ఇవ్వమని అడగడం దురదృష్టకరమని అన్నారు. "ఇది మీ పోరాటం మాత్రమే కాదు. మా ఆడపిల్లల పరువు కోసం జరిగే యుద్ధం. ఒక మహిళ లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేస్తే, ఆమెను ప్రశ్నించవద్దని, ఆమె నుండి ఎటువంటి ఆధారాలు డిమాండ్ చేయకూడదని చౌదరి చరణ్ సింగ్ చెప్పేవారు. వారు చెప్పేది అంగీకరించండి. విశ్వసించండి. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి ఢిల్లీ పోలీసులకు ఒక్క నిమిషం కంటే ఎక్కువ సమయం పట్టదు" అని అన్నారు.

ఎఫ్ఐఆర్ నమోదుకు కొంత ప్రాథమిక విచారణ అవసరం: సుప్రీంకు ఢిల్లీ పోలీసులు

బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ రెజ్లర్లు చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు కొంత ప్రాథమిక విచారణ అవసరమని ఢిల్లీ పోలీసులు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం ముందు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. కొంత ప్రాథమిక విచారణ అవసరమని, అయితే ఈ కోర్టు ఆదేశిస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చని అన్నారు. కొంత విచారణ జరగాలని అధికారులు భావిస్తున్నారని మెహతా తెలిపారు. సాధారణంగా ఇలాంటి పిటిషన్లను స్వీకరించే ముందు ఎదుటివారి అభిప్రాయాన్ని కోరతామని, అయితే ఇది భిన్నంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. "మీరు (పోలీసులు) శుక్రవారం అఫిడవిట్‌పై మీ అభిప్రాయాన్ని ఉంచండి, మేము దానిని పరిశీలిస్తాము" అని అందులో పేర్కొంది.

మాకు బెదిరింపులు: రెజ్లర్లు

దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు బజరంగ్ పునియా, సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ మాట్లాడుతూ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై లైంగిక వేధింపులు, క్రిమినల్ బెదిరింపులపై వేర్వేరు ఫిర్యాదులు చేసిన ఏడుగురు మహిళా రెజ్లర్లకు భయంకరమైన పరిణామాలు, డబ్బు ప్రేరేపణలు, బెదిరింపులు జరుగుతున్నాయని అన్నారు. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత వినేష్ ఫోగట్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల 'సంకల్పాన్ని విచ్ఛిన్నం' చేయాలని బెదిరింపులు జరుగుతున్నాయని విమర్శించారు. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత బజరంగ్ పునియా ఫిర్యాదు చేసిన ఏడుగురు వ్యక్తులలో ఒకరైన మైనర్ కుటుంబాన్ని బ్రిజ్ భూషణ్ బెదిరించారని ఆరోపించారు. అనేక రైతు సంఘాలు, ఖాప్ పంచాయత్ నాయకులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు గత మూడు రోజులుగా నిరసన స్థలంలో మల్లయోధులను సందర్శించి వారి మద్దతునిచ్చాయి. ఆప్ అధికార ప్రతినిధి రీనా గుప్తా మద్దతు తెలిపారు.

రోడ్లు ఊడ్చిన వీఓఏలు

- కొనసాగిన సమ్మె
- సంఘీభావం తెలిపిన పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-విలేకరులు

ఐకేపీ వివోల సమ్మెలో భాగంగా బుధవారం రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా ముదిగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీవోఏలు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలపై ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం వేతన స్కేలును ప్రకటించి వారికి న్యాయం చేయాలన్నారు. వారికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సహకారం అందిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో వీవోఏలు రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. భద్రాచలంలో సీఐటీయూ నాయకులు ఏజే రమేష్, నర్సారెడ్డి సంఘీభావం తెలిపారు. దమ్మపేటలో జనసేన పార్టీ



నాయకులు మద్దతు తెలిపారు.నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఐకెపి వీఓఏ ఉద్యోగుల సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని మద్దతు ప్రకటించారు. కేతెపల్లిలో వీవోఏలు రోడ్లు ఊడ్చారు. చిట్యాల మండలంలో వీవోఏలు రోడ్లను ఊడుస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు వైయస్సార్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోకల అశోక్ మద్దతు తెలిపారు. మర్రిగూడలో వీఓఏల సమ్మె కొనసాగింది. నాంపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు ఊడ్చారు. పెద్దవూర మండల కేంద్రంలో వీఓఏలు వంటావార్పు నిర్వహించారు.

ఆర్టీసీ, సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ), సింగరేణి కాలరీస్‌లో తక్షణమే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలంటూ కోర్టు ఆదేశించిందని, గతంలో సింగరేణి ఎన్నికలపైనా ఆదేశాలున్నాయని బుధవారం ఒక ప్రకటనలో గుర్తు చేశారు. ఈ రెండు స్వాతంత్ర్యం పూర్వం ఏర్పడిన సంస్థలని, తెలంగాణలో అత్యధిక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగం సంస్థలని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియను పరిపుష్టం చేసే విధానమని, దీని ద్వారా కార్మికులు, యాజమాన్యం మధ్య అంతరాలు రాకుండా సుహృద్భావ వాతావరణం నెలకొల్పబడుతుందని తెలిపారు. తద్వారా సమస్యల పరిష్కారానికి ఉపకరిస్తుందని వివరించారు.

సర్పంచ్‌లకు పెండింగ్‌లు బిల్లులు చెల్లించాలి

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో చేసిన పనులకు సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు బుధవారం ఆయన లేఖ రాశారు. ఒక్కొక్క గ్రామపంచాయతీకి రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఇతరుల నుంచి అప్పు తెచ్చి పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్ర మానసిక వ్యధకు గురవుతున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మే 26 నుంచి డీవైఎఫ్ఐ జాతీయ సమావేశాలు

- హైదరాబాద్‌లోని ఎస్వీకేలో
- 28 వరకు నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జాతీయ సమావేశాలు వచ్చేనెల 26 నుంచి మూడురోజులపాటు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే)లో జరగనున్నాయి. మంగళవారం డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చేనెల 26 నుంచి 28వ తేదీ వరకు ఈ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి యువజన సంఘం నాయకులు హాజరవుతారని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ ఉన్న ఉద్యోగాలనే తొలగిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు యువతను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం దేశ యువతలో మతోన్మాద విషబీజాలు నాటుతున్నదని తెలిపారు. పాఠ్యాంశాల నుంచి జాతీయ నాయకుల జీవిత చరిత్రను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించటం ద్వారా విద్యార్థులను శాస్త్రీయ భావాలకు దూరం చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణాకు ఇచ్చిన విభజన హామీలను మోడీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వం కాలయాపన చేయకుండా సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత గడువులోపు వేసిన నోటిఫికేషన్లన్నింటికీ ఉద్యోగాలు భర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీర్, తిరుపతి, శివవర్మ, మల్లం మహేష్, సహాయ కార్యదర్శులు జావేద్, పెద్ది సూరి, క్రిష్ణ నాయక్, కిరణ్, యంగ్ ఉమెన్స్ కన్వీనర్ రోషిని ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 50 కరోనా కేసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బుధవారం ఒక్క రోజే 50 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కోవిడ్ స్టేటస్ బులెటిన్ విడుదల చేసింది. 50 మంది కరోనా నుంచి కోలుకున్నారు. 363 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా అనుమానిత లక్షణాలున్న 5,813 మందికి టెస్టులు చేయగా వారిలో 0.86 శాతం మందిలో కోవిడ్-19 ఉన్నట్టు ఫలితాల్లో వెల్లడైంది.

మతి భ్రమించిన బండి సంజయ్

- 3 వేల కొనుగోలు కేంద్రాల్లో 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు : సర్దార్ రవీందర్ సింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని పౌరసరఫరాల సంస్థ చైర్మెన్ రవీందర్ సింగ్ విమర్శించారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు తెరవడం వల్లనే ధాన్యం తడిచిపోయిందన్న బండి ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ నుంచి కొనుగోలు ప్రారంభించాలని ఆదేశించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 13వ తేదీ నుంచే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 3,000 కేంద్రాలను ప్రారంభించి 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు. గతేడాది ఇదే సమయానికి 93 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్టు తెలిపారు. బండి సంజయ్ ఆరోపణలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయనీ, వాటిని రైతులు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గారు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు అభయమిచ్చారని పేర్కొన్నారు. ప్రచారం కోసం వాస్తవాలను వక్రీకరించి మాట్లాడడం బండి సంజయ్‌కే చెల్లుబాటవుతుందని విమర్శించారు. చేతనైతే రాష్ట్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించేందుకు కేంద్రం నుంచి కమిటీని రప్పించాలనీ, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చూడాలని సవాల్ చేశారు.



మోడల్ ఎంసెట్‌తో విద్యార్థులకు ఉపయోగం

- ఓయూ డీన్ మల్లేశం
- ఎస్ఎఫ్ఐకి అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడల్ ఎంసెట్ పరీక్షతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఓయూ యూజీసీ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మల్లేశం అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షను హైదరాబాద్‌లోని నానో జూనియర్ కళాశాలలో బుధవారం ప్రశ్నాపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లేశం మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షలంటే భయం పోగొట్టడానికి ఇలాంటి మోడల్ ఎంసెట్, నీట్ ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఎంసెట్, నీట్ పరీక్షల్లో రాణించేందుకు ఇవి ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంచడం కోసం ఇలాంటి పరీక్షలను నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఆయన అభినందించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ 18 ఏండ్లుగా ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎంసెట్‌ను నిర్వహించామని గుర్తు చేశారు. ఈ పరీక్షల్లో రాణించిన విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే పరీక్షలో సైతం మంచి ర్యాంకులు పొందారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడం కోసమే ఈ మోడల్ ఎంసెట్, నీట్‌ను నిర్వహిస్తున్నామని అన్నారు.

నానో కళాశాల చైర్మెన్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సహాయ కార్యదర్శి దామెర కిరణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, నాయకులు స్టాలిన్, శివ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సంపాదకీయం

బిల్లులపై ఇదేం పద్ధతి..?

రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న వివక్షా పూరిత వైఖరి మరోసారి తేటతెల్లమైంది. గవర్నర్ వద్దనున్న పెండింగ్ బిల్లుల అంశంలో ఇది మరోసారి ప్రస్ఫుటమైంది. సుప్రీంకోర్టు మందలించటం వల్లనో... మరే కారణం వల్లనో తెలియదు గానీ, ఇటీవల మన రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్... తన

రాజ్యాంగం తమకు కల్పించిన సర్వ హక్కులపైనా రాష్ట్రాలు గొంతెత్తాలి. నిధులు, విధులు, అధికారాలపై నినదించాలి. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల హడావుడి మొదలైన నేపథ్యంలో ఇప్పుడు మరింతగా పిడికిలి బిగించి... బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జనానికి విడమరిచి చెప్పాలి. ఈ కర్తవ్యాన్ని సీపీఐ(ఎం), సీపీఐ భుజాన వేసుకుని తమ వంతుగా ప్రజల్ని కార్యోన్ముఖుల్ని చేస్తున్నాయి. బాధ్యత ఎక్కువగా ఉన్న అధికార బీఆర్ఎస్ ఇప్పటికే ఆ దిశగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తోంది. అయితే ఆ బాధ్యతను అది మరింత సమర్థవంతంగా పోషించాల్సిన తరుణం ఆసన్నమైంది.

వద్ద నున్న వాటిలో కొన్ని బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణలు అడిగారు. మరికొన్నింటిని తిప్పి పంపారు. తద్వారా తన వద్ద ఎలాంటి పెండింగ్ బిల్లులూ లేవని 'అనిపించారు...' కాగా ఈ అంశంలో రాజ్యాంగ ప్రతినిధి అయిన గవర్నర్, ప్రభుత్వం మధ్య వాదోపవాదలు కొనసాగుతున్నాయి. బిల్లుల్లోని సాధారణ సాంకేతికాంశాలను సాకుగా చూపి... వాటిని పక్కన పెట్టేందుకు రాజ్‌భవన్ ప్రయత్నిస్తోందనటంలో ఎలాంటి సందేహమూ అక్కర్లేదు.

ప్రభుత్వ వైద్యరంగంలోని వివిధ ఉన్నతాధికారులు, ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్ల పదవీ విరమణ వయస్సును 61ఏండ్ల నుంచి 65ఏండ్లకు పెంచటం వల్ల ఖజానాపై ఆర్థిక భారం పడుతుందనీ, అందువల్లే సంబంధిత బిల్లును తిరస్కరించానంటూ గవర్నర్ చెప్పటం ఇక్కడ గమనార్హం. అయితే ఇక్కడ ఆర్థిక భారాలు, ఖజానా తిప్పల గురించి ఆలోచించాల్సింది... అంచనా వేయాల్సింది... భరించాల్సింది రాష్ట్ర ప్రభుత్వం తప్ప రాజ్‌భవన్ కాదు. ఈ చిన్నపాటి లాజిక్కు గవర్నర్ బంగ్లాకు తెలియదని మనం భావించాలా..? మరోవైపు 'యువతకు ఉద్యోగాలు, పిల్లలకు ఉత్తమ విద్యనందించేందుకు వీలుగా ప్రొఫెసర్ల నియామకానికి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇలాంటి విధానం బీహార్ తదితర నాలుగు రాష్ట్రాల్లో అమల్లో ఉంది...' అంటూ మంత్రి హరీశ్‌రావు స్పష్టీకరించారు. మన గవర్నర్ మాత్రం అందుకు సంబంధించిన బిల్లుని ఏడు నెలలుగా తొక్కిపెట్టటం విస్తుగొలిపే అంశం.



ఈ రకంగా బిల్లుల లొల్లి కొన్ని నెలలుగా కొనసాగుతున్నప్పటికీ దీని వెనుకున్నది మాత్రం ఫక్తు బీజేపీ అజెండానే. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తి, రాష్ట్రాల హక్కులంటే ఎంతమాత్రమూ గిట్టని కాషాయ పరివారం... గవర్నర్‌లను అడ్డుపెట్టుకుని కావాలనే రాష్ట్రాలతో గిల్లికజ్జాలాడు తోంది. ఒక్క తెలంగాణ ప్రభుత్వమే గాదు... కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలు, అక్కడి ప్రభుత్వాలతో సైతం ఇదే రకంగా అది సయ్యాటలాడుతోంది. 'మాకు లొంగుంటే ఒక లెక్క... లేకపోతే మరో లెక్క...' అన్నట్టుగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోంది. అది ఈ మధ్య మరింత పరకాష్టకు చేరి... అది బిల్లుల రూపంలో బయటపడుతోంది.

బలమైన రాష్ట్రాల ద్వారానే బలమైన కేంద్రం సాధ్యమైన నగ్న సత్యాన్ని కేంద్రం పట్టించుకోకపోవటం వల్లే రాష్ట్రాల పట్ల ఈ వివక్ష, కక్షలు కొనసాగుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ఆరెస్సెస్ మూల సిద్ధాంతాల ఆధారంగా ఈ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ... రాష్ట్రాలు బలంగా ఉండాలని ఎలా కోరుకుంటుంది..? అందుకే వాటికున్న సర్వ హక్కుల్నీ కాలరాసి... స్వేచ్ఛను హరించి తన పబ్బం గడుపుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నది. అందుకు ఓ పావుగా ఉపయోగపడే సాధనమే గవర్నర్ వ్యవస్థను వాడుకుంటున్నది. తద్వారా తను అనుకున్న పనులను నిరాటంకంగా, యథేచ్ఛగా నిర్వర్తించేలా అది ప్రణాళికలను రూపొందించుకుంటున్నది. దాని ప్రణాళికలను బద్ధలు కొట్టటమే ఇప్పుడు ప్రతిపక్షాల ముందున్న అసలు సిసలు సవాల్.

ఈ క్రమంలో ఒక్క బిల్లుల గురించే కాదు... రాజ్యాంగం తమకు కల్పించిన సర్వ హక్కులపైనా రాష్ట్రాలు గొంతెత్తాలి. నిధులు, విధులు, అధికారాలపై నినదించాలి. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల హడావుడి మొదలైన నేపథ్యంలో ఇప్పుడు మరింతగా పిడికిలి బిగించి... బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జనానికి విడమరిచి చెప్పాలి. ఈ కర్తవ్యాన్ని వామపక్షాలు భుజాన వేసుకుని తమ వంతుగా ప్రజల్ని కార్యోన్ముఖుల్ని చేస్తున్నాయి. బాధ్యత ఎక్కువగా ఉన్న అధికార బీఆర్ఎస్ కూడా ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది. అయితే ఆ బాధ్యతను అది మరింత సమర్థవంతంగా పోషించాల్సిన తరుణం ఆసన్నమైంది.

మోడీ తొమ్మిదేండ్ల పాలన-దేశం తొంభై ఏండ్లు వెనక్కి

మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యానికి ప్రతిపక్షమే కీలకం. కానీ ప్రతిపక్షాలు లేకుండా ఏకపక్షపాలన చేయాలనుకుంటుంది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం. తొమ్మిదేండ్ల కిందట అధికారంలోకి రాకముందు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అవినీతికి తావులేని పాలన అందిస్తామని నమ్మబలికిన బీజేపీ గద్దెనెక్కాక అది పూర్తిగా విస్మరించింది. పేదలను కొట్టి పెద్దలకు పెట్టే చర్యలనే అమలు చేస్తున్నది. ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసం, తమ అనుయాయుల కోసం మాత్రమే పాలన సాగిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న వ్యతిరేకత బీజేపీకి అనుకూలంగా మారడంతో అధికారంలోకి వచ్చింది బీజేపీ. కానీ నేడు మోడీ పాలనంతా బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగానే ఉన్నది. ఓవైపు కరెన్సీ విలువ పడిపోతున్నది. మరోవైపు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నది. ఇంకోపక్క ఆర్థిక సంక్షోభం అలుముకుంటున్నది. జీడీపీ తలకిందుల వుతున్నది. వస్తు ఉత్పత్తి తగ్గిపోతున్నది. కేంద్ర ప్రభుత్వం వీటన్నింటినీ పక్కనపెట్టి వాస్తవాలు మాట్లాడ కుండా, తెలియనీయకుండా మభ్యపెట్టే ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఈ సంక్షోభం ఇలా కొనసాగుతుంటే కార్పొరేట్ల సంపద మాత్రం లక్షల కోట్లకు పెరిగిపో తున్నది. ఇది తొమ్మిదేండ్ల పాలనలో దేశం తొంభై ఏండ్లు వెనక్కి వెళ్లేలా మోడీ సాధించిన ఘనత. మోడీని ప్రజలు ఎన్నుకున్నది తమ బతుకులను బాగుచేస్తాడని? ఉపాధి కల్పిస్తాడని, ప్రజలం దరిని సోదరభావంతో కలిపి ఉంచుతాడని. ఒక్కసారి కాదు రెండుసార్లు గద్దెనెక్కించి ఇప్పుడు కడగండ్ల పాలవు తున్నారు.ఇదేం పాలన? అని ఆందోళన చెందుతున్నారు.



జూలకంటి రంగారెడ్డి

ప్రభుత్వరంగాలు ప్రయివేటుపరం

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కోసం ఆనాడు పంచవర్ష ప్రణాళికలలో భాగంగా ప్రభుత్వ రంగాన్ని నెలకొల్పి ప్రజా సంక్షేమానికి, దేశ ప్రగతి కోసం ఏర్పాటు చేసింది నెహ్రూ ప్రభుత్వం. దేశ ప్రజలకు అవసరమైన బిలాయి, విశాఖ లాంటి ఉక్కు కర్మగారాలను, బడా మందుల సంస్థలను, ఎల్ఐసి లాంటి ప్రజాప్రయోజన వ్యవస్థలను, ఈసీఐఎల్ లాంటి సాంకేతిక పరిశ్రమలను, షిప్పింగ్ కార్పొరేషన్‌లను వందల, వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసింది.కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రమక్ర మంగా నష్టాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసే ప్రక్రియ ప్రారంభించింది. నిర్లజ్జగా, నిస్సిగ్గుగా, కారుచౌకగా అమ్మకాలను తలుపులు తెరిచింది. తన సంపన్న మిత్రులకు దోచిపెడుతోంది. గత ఏడు సంవత్సరాలుగా నిరాటంకంగా బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, స్టీల్ లాంటి లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను అంబానీలకు, అదానీ లాంటి పారి శ్రామిక దిగ్గజాలకు కారుచౌకగా కట్టబెడుతున్నది.అందులో భాగంగానే ఎన్నో త్యాగాలతో సంపాదించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మకాలకు తెరలేపింది. ఇప్పటికే రోడ్డున పడ్డ కార్మికులు, కుటుంబాలు ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకునే పరిస్థితిలో లేదు మోడీ ప్రభుత్వం. అధికారంలోకి వస్తే ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఊసే మరిచింది. పరిశ్రమలు క్రమంగా మూతపడేలా చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడంతో చదివిన చదువులకు ఉద్యోగాలకు రాక నిరుద్యోగం పెరిగింది. ఇది రానురానూ దేశాన్ని దారిద్ర్యరేఖకు తీసుకెళ్లడమే తప్ప అభివృద్ధికి వైపు తీసుకెళ్లే చర్యలు ఏమాత్రం కావు. వామపక్షాలు సాధించిన ఉపాధి చట్టాన్ని కూడా నిర్వీర్యం చేసింది. బడ్జెట్‌లో నిధులకు కోత పెట్టింది. సంస్కరణల పేరుతో రైతాంగానికి వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా మూడు వ్యవసాయక చట్టాలు తీసుకొచ్చి రైతులను అగచాట్ల పాలుచేసింది. దేశవ్యాప్తంగా తీవ్రమైన నిరసనలు వెల్లువెత్తడంతో వెనక్కితగ్గింది. కార్మిక చట్టాలను సవరణ పేరుతో నాలుగు కోడ్‌లుగా విభజించి పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేకూర్చింది. దీంతో అప్పటిదాకా ఏండ్లుగా పోరాడి సాధించుకున్న 8గంటల పని కూడా 12గంటలకు మార్చబడింది.


గత ఐదేండ్లలో 2017 నుంచి 2022 మధ్యకాలంలో ఇతర రాష్ట్రాలకు నిధులు నిలుపుదల చేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ ఇతర పద్దుల కింద రూ.1.18లక్షల కోట్ల ప్రజాధనం పం పిణీ పేరుతో అయిన వాళ్లకు అందించింది. గ్రాంట్లకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతోందని కాగ్ తన నివేదికలో ఆరోపించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తు తెలియని సంస్థలకు, ఏజెన్సీలకు ఏకంగా రూ.24,764.54 కోట్లను చెల్లించింది. మోడీ సొంత రాష్ట్రమైన గుజ రాత్‌కు మాత్రం భారీగా నిధులు గ్రాంట్ల రూపంలో విడుదల చేస్తూ సహకారమందిస్తున్నది. తనకు అనుకూలమైన రాష్ట్రాలకు ఆర్థిక పరమైన చెల్లింపులలో మోకాలడ్డుతున్నది.అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఒకటి.

అదానీ సేవలో మోడీ

పేద, మధ్య తరగతి వర్గాలపై అధిక భారాలు మోపుతూ పెద్దలకు మాత్రం రాయితీల మీద రాయితీలు కల్పిస్తూ వారికి అంతులేని లాభాలను కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. గుజరాత్‌కు సీఎంగా ఉన్నప్పటి నుంచే గౌతమ్‌అదానీ మోడీకి మధ్య ఉన్న బంధం తెలిసిందే. ఆయన ప్రధాని అయ్యాక ప్రపంచ కుబేరుల్లో భారత్ నుంచి స్థానం సంపాదించుకున్నవాడు అదానీ. అంటే దీనికి కారణం మోడీ అందదండలే. తాజాగా అదానీ కంపెనీకి చెందిన ఎస్ఎమ్ఐఏఎల్ సంస్థకు రూ.12,770 కోట్ల రుణాన్ని ఎస్‌బీఐ మాఫీ చేసింది. ఆదాని ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టు ఆర్థిక పరమైన ఇబ్బందులకు ముగింపు పలికింది. 2021 జులైలో అదాని ఏయిర్ పోర్ట్ హోల్డింగ్ లిమిటెడ్ ద్వారా ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్‌ను సొంతం చేసుకున్నట్లు ఎన్ఎంఐఏఎల్ వెల్లడించింది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. అదానీ డొల్ల వ్యాపారాలను బహిర్గతమైన తర్వాత పార్ల మెంట్‌లో మోడీ నిర్లజ్జగా వెనుకేసుకు రావడం వెనక వాస్తవాలు ఏమిటో దేశ ప్రజలకు తెలియాలి? పార్లమెంట్‌లో చర్చ జరగకుండా, అదాని గుట్టు బయటపడకుండా మోడీ ప్రభుత్వం కాపాడింది. మోడీయే అదాని, అదానీయే మోడీ అన్నట్లుగా దేశ ప్రజల ముందు అప్పుడే వెల్లడైంది. అధికారంలోకి రాకముందు నల్లధనం వెలికితీసి ప్రతి పౌరుడికి రూ.15 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. తొమ్మిదేండ్లు గడిచినా పైసా కూడా బయటికి రాలేదు. కనీసం రూ.15 అయినా సామాన్యుని ఖాతాలో జమ కాలేదు. కానీ అదానీ లాంటి బడాబాబుల ఆస్తులు మాత్రం రూ.లక్షల కోట్లకు ఎగబాకాయి. ఇదీ మోడీ పాలనా నిర్వాకం. ఇదేకాదు బీజేపీ పాలిత రాష్ట్రమైన గుజరాత్‌లోనూ బీజేపీ సర్కార్ రూ.లక్ష కోట్ల స్కామ్‌కు తెరలేపిందని వార్తలు వెలువడుతున్నాయి. కాగ్ నివేదికలో ఈ విషయం బట్ట బయలైంది. గత ఐదేండ్లలో 2017 నుంచి 2022 మధ్యకాలంలో ఇతర రాష్ట్రాలకు నిధులు నిలుపుదల చేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ ఇతర పద్దుల కింద రూ.1.18లక్షల కోట్ల ప్రజాధనం పం పిణీ పేరుతో అయిన వాళ్లకు అందించింది. గ్రాంట్లకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతోందని కాగ్ తన నివేదికలో ఆరోపించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తు తెలియని సంస్థలకు, ఏజెన్సీలకు ఏకంగా రూ.24,764,54 కోట్లను చెల్లించింది. మోడీ సొంత రాష్ట్రమైన గుజ రాత్‌కు మాత్రం భారీగా నిధులు గ్రాంట్ల రూపంలో విడుదల చేస్తూ సహకారమందిస్తున్నది. తనకు అనుకూలమైన రాష్ట్రాలకు ఆర్థిక పరమైన చెల్లింపులలో మోకాలడ్డుతున్నది.అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఒకటి.

ప్రజాస్వామ్యం స్థానంలో నియంతృత్వం

భిన్నత్వంలో ఏకత్వంగా సాగుతున్న ప్రజల్ని కులం పేర, మతం పేర చీల్చే ప్రయత్నాలు చేస్తున్నది. అధికారమే పరమావధిగా తన విధానాలను నిరంకుశంగా కొనసాగిస్తున్నది. దేశభక్తి పేరుతో బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల పట్ల గొంతెత్తినా పత్రికల్లో రాసినా, మీడియాలో చూపినా అక్రమ అరెస్టులు, కేసులు, జైళ్ల పాలు చేస్తూ భయానకమైనటువంటి పరిస్థితులను కల్పిస్తున్నది. అందులో భాగమే ఇటీవలి వరుస ఘటనలు. నిన్నగాక మొన్న ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వాలే పెంచి పోషించిన నేరస్తులను పోలీసుల సమక్షంలోనే కాల్చివేసిన ఉదంతం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది. విలేకరుల




ముసుగులో 'జైశ్రీరామ్, జై భజరంగబళి' అంటూ పోలీ సులు చుట్టూ ఉండగానే జరిగిన కాల్పుల ఘటన ఏ సంకేతాలను అందిస్తున్నదో గమనించాలి! యూపీలో ఇప్పటి వరకు యోగి పాలన నేరచరిత్ర పేరిట 233మందిని ఎన్‌కౌంటర్ చేసింది. 4484మందిని నేరస్తుల పేరుతో కస్టడీలో మగ్గేలా చేసింది. ఇదిలావుంటే... చట్టసభల్లో ఉన్న 403మంది శాసనసభ్యు లలో 205మందీ నేరచరిత్రేనని ఇటీవల అమీరస్ క్యూరీ నివేదిక వెల్లడించింది. ఈ దేశ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ హంతకులతో పాటు, ఉగ్రవాదులు అద్మల్ కసబ్, పార్లమెంట్‌పై దాడి చేసిన అఫ్జల్ గురులను కూడా చట్ట ప్రకారం కోర్టు బోనుల్లో నిలిపి శిక్షలు పడే విధంగా చేసినటు వంటి దేశంలో... ప్రస్తుతం అరాచకం రాజ్యమేలుతున్నదనేది అందరికీ తెలియాల్సిన అంశం. తమ మాట వినని ప్రతిపక్షాలను, నాయకులను అక్రమ కేసులు పెట్టి ఈడీ, సిబిఐ సంస్థల ద్వారా లొంగ దీసుకుంటున్నది. గవర్నర్లను రబ్బర్ స్టాంపులుగా ఉపయోగించుకుంటూ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒడిగడుతున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను సంఘటితంగా ఎదుర్కొనేందుకు వామపక్షాలతో సహా దేశంలోని వివిధ ప్రతిపక్షాలన్నీ ప్రతిఘటిస్తున్నాయి. అయినా మోడీ నిస్సిగ్గుగా తను చేయదలుచుకున్నది చేస్తూ పోతున్నాడు. "నియంతలు ధరాధి పతులై చరిత్ర కెక్కిరి" అన్న విధంగా మోడీ పరిపాలన కొనసాగుతుందని చెప్పకతప్పదు. అయితే మోడీ ఈ తొమ్మిదేండ్ల పాలన తొంబై ఏండ్లు తిరోగమన పరిపాలనగా దేశాన్ని అధోగతి పాలు చేసింది. నియంత పాలనను గద్దెదించేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజ లందరూ భాగస్వాములవ్వాలి. 'మోడీ హటావో! కార్పొరేట్ హటావో!', నినాదాలతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్నీ, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.

ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టే విధానాలను అనుసరిస్తున్నది.తాజాగా మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోంది. తమ స్వార్థ, రాజకీయ ప్రయో జనాలకు మతాన్ని వాడుకుంటూ ప్రజల్ని రెచ్చగొడుతున్నది.

పుల్వామా ఘోరం..మోడీ పాపం

ఇటీవల జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ మోడీ ప్రభుత్వంపై సంచలమైన ఆరోపణ చేశారు. పుల్వామా ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరే కారణమని ఆయన వైర్, టెలిగ్రాఫ్ మీడి యాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. తాను జమ్ము కాశ్మీర్‌లో పరిస్థితులను వివరించి సైన్యాన్ని తరలించడానికి విమానాలను ఉపయోగించాలని తెలిపినా కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆయన ఆరోపించారు. కేంద్రం అసమర్థత, చేతకానితనం వల్లనే 40మంది జవానులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే పుల్వామా ఘోరం మోడీ పాప ఫలితమేనన్నది సత్యపాల్ మాటల సారాంశం. ఇలాంటి విధానాలు మోడీ ప్రభుత్వానికి మాయని మచ్చగా ఉన్నాయి. అంబేద్కర్ పేరు చెబుతూ రాజ్యాంగాన్ని నీరు గారుస్తున్నది. ఈడీ, సీబీఐ లాంటి స్వతంత్ర సంస్థలను గుప్పెట పెట్టుకుని ప్రతిపక్షాలపై ప్రయోగిస్తున్నది. రాజ్యాంగ రహిత పరిపాలన సాగిస్తున్నది. దళితులపై, మైనార్టీలపై, మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నా మౌనం వహిస్తున్నది. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో బిల్కిస్‌బానోపై సామూహిక లైంగికదాడి కేసులో నిందితులు పదకొండుమందిని ప్రభుత్వం నిర్దోషులుగా విడు దల చేయటాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల్లో ఇదొక ఉదాహరణ మాత్రమే! కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒడిగడుతున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను సంఘటితంగా ఎదుర్కొనేందుకు వామపక్షాలతో సహా దేశంలోని వివిధ ప్రతిపక్షాలన్నీ ప్రతిఘటిస్తున్నాయి. అయినా మోడీ నిస్సిగ్గుగా తను చేయదలుచుకున్నది చేస్తూ పోతున్నాడు. "నియంతలు ధరాధి పతులై చరిత్ర కెక్కిరి" అన్న విధంగా మోడీ పరిపాలన కొనసాగుతుందని చెప్పకతప్పదు. అయితే మోడీ ఈ తొమ్మిదేండ్ల పాలన తొంబై ఏండ్లు తిరోగమన పరిపాలనగా దేశాన్ని అధోగతి పాలు చేసింది. నియంత పాలనను గద్దెదించేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజ లందరూ భాగస్వాములవ్వాలి. 'మోడీ హటావో! కార్పొరేట్ హటావో!', నినాదాలతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్నీ, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.



'విజ్ఞానం' సమాధి...

దేశ పాలకవర్గం మత దురాభిమానంతో అడ్డూ అదుపూ లేకుండా ప్రవర్తిస్తుంది. చరిత్రకారులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకుల నుండి వచ్చిన అభ్యంతరాలు, నిరసనలను తోసిపుచ్చి మొఘల్ పాలన, గాంధీజీ హత్య, ఆరెస్సెస్ ప్రమేయం వంటి అధ్యాయాలను ఎటువంటి కారణాలను చూపకుండానే ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుండి తొలగించింది. చరిత్రను వక్రీకరించి, కొన్ని విషయాలను మొత్తానికే మాయం చేసి చరిత్రకు కొత్త భాష్యాన్ని కల్పిస్తూ... బీజేపీ చెప్పేదే చరిత్ర అని ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. దురదృష్టవశాత్తు మతం మత్తులో మునిగిన ప్రజలు తమ ఆలోచనా శక్తినీ, విజ్ఞతను కోల్పోయి ప్రభుత్వం ఏది చేసినా, చెప్పినా తమ ఆమోదాన్ని బహిరంగంగా కొందరు, మౌన సమ్మతితో మరి కొందరు తెలుపుతున్నారు.

ఇక ఇప్పుడు ఇంకా తెగించి శాస్త్ర విజ్ఞానానికే ఎసరు పెడుతున్నారు. విద్యావంతులు, వైజ్ఞానిక ప్రపంచం దిగ్భ్రాంతి చెందేలా, శాస్త్రీయతకు షాక్ ఇస్తూ, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం ఎన్‌సీఈఆర్‌టీ పదవ తరగతి సైన్స్ పుస్తకాల నుండి తొలగించబడింది. జీవ రాశుల పరిణామం, ముఖ్యంగా మనిషి పరిణామ క్రమాన్ని విశదపరిచేది డార్విన్ theory of evolution. ఇది ప్రపంచం మొత్తం ఆమోదించబడిన సిద్ధాంతం. దీనిని ప్రతిపాదించిన తరువాత అనేక ఆధారాలూ రుజువులతో క్రమానుగత సమాజం ఆమోదించింది కూడా.

18వ శతాబ్దంలో మొదటసారి ఈ సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టినప్పుడు సహజంగానే మత విశ్వాసాలకు ఒక పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. మనిషి దేవుడి సృష్టి అని నమ్మించే మత ఛాందస వాదులకు ఇది మింగుడు పడలేదు. ప్రకృతిలో సహజ సిద్ధమైన ఉరుములు, మెరుపులను చూసి భయపడే స్థితి నుండి, తనతో పాటు భూమి మీద మనుగడ సాగించే అనేక జీవరాశుల ఉనికిని గుర్తించి వాటిలో కొన్నిటిని మచ్చిక చేసుకునే స్థితికి ఎదిగిన మానవ జీవన క్రమం అర్థం చేసుకోవటానికి దోహదపడేది శాస్త్రీయ విజ్ఞానమే. కోపర్నికస్ భూమి కాదు సూర్యుడు కేంద్రంగా విశ్వం ఉన్నదని ప్రకటించినప్పుడు అంగీకరించని ఆనాటి సమాజం తర్వాతి కాలాల్లో ఆయనను ఎంతో గౌరవించింది. 16వ శతాబ్దంలో సూర్యుడు భూమి చుట్టూ తిరగడం కాదు, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుంది అని గెలీలియో నిరూపించాడు. గెలీలియో గ్రీక్ దేశపు భౌతిక, భౌగోళిక శాస్త్రవేత్త, గొప్ప తత్వవేత్త. తను కనుగొన్న టెలీస్కోప్ ద్వారా గ్రహాల కదలికలను నిర్ధారించగలిగాడు. ఆనాడు మత పెద్దలు చర్చీ ధిక్కారానికి పాల్పడుతున్నాడని, నేరం మోపి అతనికి శిక్ష విధించారు. అతని రచనలను ప్రచురించరాదని ఆంక్షలు విధించారు. అతని సిద్ధాంతాలు సత్యం అనే విషయాన్ని అతని మరణం తరువాతే గ్రహించారు. ఇటు వంటి శాస్త్రీయ అవగాహన కొరవడితే, ఇప్పటికీ గ్రహాల గురించి తెలిసేది కాదు. గ్రహణం అంటే రాహు, కేతువులు సూర్యుణ్ణి, చంద్రుణ్ణి మింగుతాయి అనే అపోహలోనే ప్రజలు ఉండేవారు. విద్యను హేతుబద్ధీకరించడం అనే ప్రలోభంలో అహేతుక మైన, అశాస్త్రీయ మైన పాఠ్యాంశాలను చొప్పించి విద్యార్థులను కేవలం అక్షరాస్యులుగా మాత్రమే మిగల్చదలచు కుందా ఈ ప్రభుత్వం?

ఇప్పటి వరకు వ్యాపార ప్రకటనలు, సినిమా ప్రకటనలు మాత్రమే చూసాం. ఈ ప్రభుత్వం పబ్లిసిటీ ఇచ్చుకోవటంలో మేటి. ఒక అబద్ధమైనా పదిసార్లు చెప్తే ప్రామాణికంగా స్వీకరించ బడుతుంది అని అంటారు. ఒక విషయమై వ్యతిరేకత తలెత్తి ఉధృతం కాక ముందే, తన చెప్పుచేతల్లో ఉండే మీడియాలో, ప్రభుత్వ ప్రసార సాధనాలైన రేడియో, దూరదర్శన్‌లలో ఈ చర్యను సమర్థిస్తూ వ్యాసాలు, డిబేట్‌లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించడం పకడ్బంది కార్యాచరణ ప్రణాళికకు నిదర్శనం.

శాస్త్రీయ జ్ఞానం, మతం ఎప్పుడూ ఒకదానితో ఒకటి ఘర్షణ పడుతున్నాయనే వాస్తవాన్ని గుర్తించి, అవి రెండూ నాణానికి చెరో వైపు అనే సత్యాన్ని గమనంలో ఉంచుకుని పాశ్చాత్య సమాజాలు తమ మత విశ్వాసాలను చెక్కు చెదరనీకుండా సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగమించాయి. భారతదేశం అన్ని రంగాలలో పురోగమిస్తోంది ముఖ్యంగా 2014 నుండి కని, వినని రీతిలో దేశ ఆర్థిక పురోగతి, సాంకేతిక ప్రగతి, విద్యా, వైద్య రంగాలు ఎంతో ఉన్నతిని సాధిస్తున్నాయి అని మోడీ వర్గం సగర్వంగా చెప్పుకుంటుంది. అంతరిక్ష యానంలో కొత్త అంచులను చేరుకోవాలని, చంద్రయాన్ పేరిట ఇతర దేశాలకు ధీటుగా స్పేస్ పరిశోధనల్లో పరుగులు పెడుతుంది. చంద్రునిపైకి వ్యోమగాములను పంపడానికి కూడా కృషి చేస్తున్నప్పుడు శాస్త్రీయ పురోగతిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నప్పుడు, పాలక వర్గం తీసుకున్న ఈ నిర్ణయం తిరోగమనం తప్ప వేరే ఏదీ కాదు. హైందవ పురాణాలలో శ్రీమహా విష్ణువు "దశావతారాలు" మత్స్యావతారం నుండి మొదలుకొని కల్కి అవతారం వరకు మానవ పరిణామ క్రమాన్ని తెలియ చేస్తుందనే విశ్లేషణ, వివరణ పండితులు ఇస్తూనే ఉన్నారు. అయితే ఇవి పురాణాలే అయినప్పటికీ దశావతారల్లో కూడా కొందరికి నచ్చని చేప, పంది, తాబేలూ వంటి వాటిని తొలగించి మరి కొన్నింటిని చేర్చే ప్రమాదమూ లేకపోలేదు సుమా! బుద్ధుణ్ణి అవతారాల్లో చేర్చిన ఘనత ఉండనే ఉందిగా! చరిత్రను మరుగుపరిచే ప్రయత్నం, విజ్ఞానాన్ని సమాధి చేసే చర్యలు - వీటి వల్ల మన తర్వాతి తరానికి ఏమి బోధిస్తున్నాం? విద్య పట్ల అశాస్త్రీయ విధానంతో మనం ఎలాంటి వారసత్వాన్ని నిలుపుతాం? శాస్త్రవేత్తల్లో మతాన్ని గాఢంగా విశ్వసించేవారు చాలా మంది ఉన్నారు. కానీ అది మానవజాతి పురోగతికి అవసరమైన కొత్త ఆవిష్కరణలు చేయడంలో, కాస్మోస్ రహస్యాలను ఛేదించడం నుండి వారిని ఆపదు. ప్రపంచం మొత్తం ప్రగతి వైపు పయనిస్తుంటే, అంధ విశ్వాసాల అగాధంలో భారతీయులమైన మనం వెనుకబడి ఉండాలా? ఈ సందర్భంగా గొప్ప శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ చెప్పిన మాటలను స్మరించుకోవడం అవసరం. "మతం లేని సైన్స్ కుంటిది, సైన్స్ లేని మతం గుడ్డిది". పాలక వర్గం ఇకనైనా కళ్ళు తెరిచి తుగ్లక్ చేష్టలను కట్టి పెట్టి దేశాన్ని కాంతి మార్గంలో పయనింపచేయాలి.


- ఎస్. ఝాన్సీ లక్ష్మి

ఆధిపత్య సంస్కృతి - గ్రాంసీ వెలుగులో ప్రతిఘటన

వర్గ చైతన్యమే వర్గ పునాది అని భావించినవారు, ఆ చైతన్యాన్నే పరమావధిగా తలచి ఎప్పటికప్పుడు అధ్యయనంతో తమ ప్రాపంచిక వర్గ దృక్పథాన్ని పదును పెట్టుకుంటూ ఉంటారు. తాము తెలుసుకున్న జ్ఞానాన్ని శ్రేణులకు, స్నేహితులకు, ఆ తర్వాత ప్రజలకు ఉద్యమాల ద్వారా వంట పట్టించేలా పాటుపడతారు. తత్సంబంధిత వ్యూహాలు, ప్రణాళికలు రచించి పాఠశాలలు, గోష్ఠులు, సదస్సులు నిర్వహించడం కమ్యూనిస్టులకు కొత్తేం కాదు. అయితే ఇది నిబద్ధతతో కూడిన నిత్య ప్రక్రియ. ఈ ప్రక్రియలో ఏ మాత్రం అలక్ష్యం, శూన్యం ఆవహించినా, ఆ శూన్యంలోకి అన్యవర్గ భావజాలమో, ఆధిపత్య భావజాలమో రాకమానదు. అందుకే చైతన్య వంతమైన కార్యకర్తలు నిత్య జాగురకతతో ఎప్పటికప్పుడు అప్ర మత్తులవుతూ ఉంటారు. ఎందుకంటే మానవాళి విముక్తికి దారిదీపం వర్గ సంఘర్షణే కదా!

సాంస్కృతిక చైతన్యం అనేది విడదీయలేని జంటపదం. సంస్కృతి స్థలకాలాదులకు లోబడి ఉంటుంది. ప్రాంతం ప్రాంతానికి, తరతరానికి మారుతూనే ఉంటుంది. ఓ సామూహిక జీవన విధానంగా 'సంస్కృతి'ని నిర్వచించినప్పుడు ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, అలవాట్లతో పాటు భాష, భావధార (ఆలోచనాతీరు) కూడా సంస్కృతిలో అంతర్భాగం అవుతుంది.

సాంస్కృతిక ఆధిపత్యం (హెజిమోని) అంటే సైద్ధాంతిక సాంస్కృతిక మార్గాల్లో పాలకులు పట్టు సంపాయించడం అని గ్రాంసీ పేర్కొంటాడు. అందుకు విలువలు, ఆలోచనలు, అంచనాలు చివరకు ప్రాపంచిక దృక్పథాన్ని సైతం వారు తలకిందులు చేయగలరు. ఆచరణలో అవి అలా బలంగా సాగేలా అధికారంలో ఉన్నవారు వ్యవహరిస్తారు. మీడియాతో సహా సకల రాజకీయ, ఆర్థిక సంస్థలను వారికి దాసోహం అయ్యేలా వారు చేసుకుంటారు.



కె శాంతారావు
9959745723

పాలకవర్గం తనదైన ఆధి పత్యాన్ని, దృక్పథాన్ని రూపొందిం చే క్రమంలో సాంస్కృతిక జాతీయ వాదాన్ని సృష్టించి బలంగా రుద్దుతుంది. దేశ సమాజం కోసమే తమ ఆర్థిక, రాజకీయ, నిర్మాణాలని పదే పదే చెబుతుంది. నిజంగానే వీటిని మేధావులతో సహా చాలామంది విశ్వసిస్తారు కూడా. అయితే వాస్తవంగా ఆ నిర్మాణాలు పాలక వర్గానికే ఉపయోగ పడతాయి. 'పాలకవర్గం వాటిని గుప్పెట పట్టి వాటి ద్వారా సమాజంపై పట్టును బిగదీస్తుంది' అని అంటాడు గ్రాంసీ.

రాజ్యాంగ వ్యవస్థలు - ఎన్నికల కమిషన్, కోర్టు, ఈడీ, ఐ.టి, మీడియా మొదలైనవాటిని తమకు అనుకూలంగాను, ప్రత్యర్థులకు వ్యతిరేకం గానూ ఉపయోగించడం నేడు మనం కళ్లారా చూస్తున్నాం.

దీనినే మరొలా కూడా చెప్తాడు గ్రాంసీ. 'పాలకవర్గం భావాలు కేవలం రాజ్యం ద్వారా మాత్రమే తమ ఆధిపత్యాన్ని చెలాయించలేవు. రాజ్యం అనేది కేవలం కోటముంగిట ఉండే కందకం వంటిది మాత్రమే. కోట - కోటలోపల అనేక మార్గాలు, కట్టడాలు మాదిరి అనేక అంశాలు, వ్యవస్థలు పాలకవర్గ సాంస్కృతిక ఆధిపత్యాన్ని బలోపేతం చేస్తాయి.

20వ శతాబ్దంలో ప్రజాస్వామ్య సంస్కృతి బలోపేతం అయింది. రెండు ప్రపంచ యుద్ధాల ద్వారా పెల్లుబికిన విశ్వశాంతి ఉద్యమం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు, వలస పాలనా విముక్తి స్వతంత్ర పోరాటాలు, అన్నింటికీ మించి దోపిడీ. అణచివేత వ్యతిరేక పోరాటాలు మానవీయ పతాకను ఎత్తిపట్టాయి. మనిషిని మనిషిగా చూడాలనే ఆధునిక భావనకు ఊపిరిలూదాయి. ఈ క్రమంలో ప్రజాస్వామ్య సంస్కృతి అనేది ఓ జీవన విధానంగా రాజకీయ కార్యకలాపాల్లోనే కాకుండా నిత్య దైనందిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయింది.



(నేడు ఆంటోనియా గ్రాంసీ 86వ వర్ధంతి)
జనవరి 22, 1891 - ఏప్రిల్ 27, 1937

అంతిమంగా సాటి మనిషిని గౌరవించడం, వారి హక్కులను గుర్తించడం, బాధితులకు, శ్రామికులకు అండగా నిలబడటం ఓ మానవీయ సంస్కృతిగా పరిఢవిల్లింది.

గ్రాంసీ మానవహక్కుల కోణంలో మనిషి సంస్కృతిని పరిశీలించే తీరు ఆసక్తిగా ఉంటుంది. ఇందుకు నాలుగు ప్రతిపాదనలు చేసాడు.

1. ప్రతి వ్యక్తి సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తాడో, తిరిగి సమాజంచేత ఏ విధంగా ప్రభావితం అవుతాడో తెలుసుకోవడం అవసరం. మనిషి సామాజిక జీవి అయినప్పుడు, అతని సామాజిక స్పృహను అంచనా వేసుకోవాలి. తన వ్యక్తిత్వాన్ని మార్చుకోవడం అంటే సమాజాన్ని మార్చుకోవడం అని గ్రహించాలి.

మనిషిని గురించి అంచనా వేసే మార్గంలో ఆ మానవ సమాజానికి లభిస్తున్న విజ్ఞాన శాస్త్రానికి, పారంపర్యంగా వస్తున్న తత్వజ్ఞానానికి మధ్య గల సంబంధాన్ని కూడా అధ్యయనం చేయాలని చెపుతాడు. ఇదే వైయుక్తిక అంశానికి - ప్రాకృతిక ప్రపంచానికి గల అంతర్లీన సంబంధంగా భావిస్తాడు.

2. మానవ హక్కుల కేంద్రం సమాజమే తప్ప రాజ్యం కాదు అని తేల్చిచెబుతాడు. అంతేకాదు చైతన్య రహిత తిరుగుబాటు మానవ హక్కులకు ప్రమాదం అని కూడా అంటాడు.

మనిషి తన అవసరాలు తీర్చుకునే క్రమంలో ఏర్పరుచుకున్న ఉత్పత్తి (మానవ) సంబంధాలను, ప్రకృతిని మార్చుకోవలసి ఉంటుంది. ఆ ఘర్షణలో మానవ హక్కులు ఉనికిలోకి వస్తాయి.

మానవ హక్కుల ఉద్యమం - మనుగడ పరిణతిపైనే రాజ్యం స్వభావం ఆధారపడి ఉంటుంది. రాజ్యాన్ని ప్రధాన ఛోదక శక్తిగా చేసి సమాజాన్ని ద్వితీయ శ్రేణిగా భావిస్తే మానవ హక్కుల అభివృద్ధి తిరోగమనంలో పడుతుందని గ్రాంసీ వివరిస్తాడు.

అంటే ఇక్కడ ఉపశ్రేణులను, ప్రజా సంఘాలను, ప్రజా ఉద్యమాలను నిత్యం పనిలో ఉంచుతూ సామాజిక చైతన్యానికి అగ్ర తాంబూలం ఇవ్వాలని వక్కాణిస్తాడు.

3. కింది వర్గాలలో చైతన్య మవుతున్నవారిని తమకు అనుకూలంగా మార్చుకుని, ఆ కింది వర్గాలపైనే పెత్తనం చేసే పద్ధతిని 'అణు పరిణామం'గా వర్ణిస్తాడు. నయానో, భయానో వారిని రాజ్యాధికారంలో కలుపు కోవడం. ఇది నిజంగా పీడితవర్గాల స్వేచ్ఛాభి వృద్ధికి పెద్ద ఆటంకం. ఈ ప్రక్రియ ద్వారా వారి సాంస్కృతిక చైతన్యం గందరగోళంలో పడుతుంది.

సమాజంలో అణచివేతకు గురయ్యే అట్టడుగు వర్గాలవారు సహజంగానే తమ హక్కులను కోల్పోతారు. ఆ కోల్పోయే తీరును అనివార్యంగా తమ కళల్లో వ్యక్తీకరిస్తారు. అటువంటి కళాకృతులను 'సబ్-ఆల్టర్న్' అంటాడు గ్రాంసీ. వీటిని లోతుగా అధ్యయనం చేస్తేనే సామాజిక - సాంస్కృతిక చైతన్యం ఒకదానితో ఒకటి పెనవేసుకున్న తీరు అర్థం కాదు. వీటిని శ్రద్ధగా వృద్ధిచేసుకోవాలి.

4. ఇక చివరిగా రాజ్యం - పౌర సమాజం - వర్గం అనే త్రికోణంలో బందీ అయిన మనిషి, ఏ ఒక్కదాన్నో విమర్శించి, మిగిలినవాటి పట్ల అంత శ్రద్ధ చూపకపోతే మనిషి సమూలంగా విముక్తికావడం అసాధ్యం అని పేర్కొంటాడు.

అందుకే సాంస్కృతికరంగంలో వర్గపోరాటం అంటే కేవలం రాజ్యంపై అస్త్రాలను ఎక్కుపెడితే చాలదు. తనతో సహా తన చుట్టూ ఉన్న సమాజాన్ని నిత్య జాగురుకతతో పరిశీలించడం, సరిచేసుకోవడం, అధ్యయనం చేయడం, శాంతియుత సహజీవనానికి నడుం కట్టడం అనివార్యం. ఈ కృషిలో పీడిత వర్గాల నుండి లేదా నిస్వార్థంగా ఆ వర్గాల హక్కులకు కట్టుబడే సజాతి కళాకారులు, మేధావుల (ఆర్గానిక్ ఆర్టిస్ట్, ఇంటలెక్టువల్స్) కృషి అపారంగా తోడ్పడుతుందని తెలుపుతాడు. ఇప్పుడు మనకు ఎదురవుతున్న ఫాసిస్టు ప్రమాదంలో సాంస్కృతిక ప్రతి వ్యూహంగా మనం చేపట్టాల్సిన పనులు ఇవే.

రాగిలో పీచు పదార్థం ఎక్కువ. గుండె జబ్బులతో బాధపడే వారికి కూడా ఇది అద్భుతమైన ఆహారం. రాగులు ఊబకాయాన్ని నివారించడంతో పాటు జీర్ణక్రియని మెరుగుపరుస్థాయి. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తాయి. ముఖ్యంగా పాలిచ్చే తల్లులు క్రమం తప్పకుండా రాగులతో చేసిన పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో కొవ్వు తక్కువ ఉండటం వల్ల గుండె జబ్బులతో బాధపడే వాళ్ళు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. అయితే రాగులతో జావ, రాగి దోశ మాత్రమే కాదు... ఇంక అనేక రుచికరమైన పదార్థాలను తయారు చేసుకోవచ్చు. అవేంటో మీరు ఒకసారి చూసేయండి.

రాగులతో భలే వంటలు



బర్ఫీ

పాన్ స్టౌ మీద పెట్టుకుని అందులో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి పోసి వేడి చేసుకోవాలి. అందులో కొద్దిగా రాగి పిండి వేసుకుని బాగా కలుపుకోవాలి. సన్నని మంట మీద మూడు నుండి ఐదు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. తర్వాత అందులో కప్పు బెల్లం పొడి వేసి మరో ఐదు నిమిషాల పాటు ఉడికించాలి. ఆ తర్వాత పావు కప్పు బాదం పొడి, కప్పు పాలు, స్పూను యాలకుల పొడి వేసుకుని ఆ మిశ్రమాన్ని బాగా దగ్గరపడేదాక ఉడికించుకోవాలి. తర్వాత దాన్ని నెయ్యి రాసిన ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత బర్ఫీ ముక్కలు మాదిరిగా కట్ చేసుకోవాలి.





లడ్డు

పాన్‌లో కప్పు నెయ్యి వేసుకుని అందులో కప్పు రాగి పిండి వేసుకోవాలి. పిండి పచ్చి వాసన పోయేంత వరకు సుమారు ఐదు నుండి ఏడు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. అది కొంచెం చల్లారిన తర్వాత కప్పు బెల్లం వేసుకుని బాగా కలుపుకోవాలి. తర్వాత యాలకుల పొడి, టేబుల్ స్పూను యాలకుల పొడి వేసుకుని కలుపుకోవాలి. మిశ్రమం వేడిగా ఉన్న సమయంలోనే చేతితో లడ్డూల మాదిరిగా ఉండలు చేసి గాలి చొరబడని సీసాలో భద్రపరుచుకోవాలి.



పాన్ కేక్

పాన్ కేక్‌లు పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు. రాగి జావ తాగని పిల్లల కోసం తల్లులు ఇవి ట్రై చేసి చూడండి. మీ పిల్లలు ఎంతో ఆబగా వీటిని తినేస్తారు. కప్పు రాగి పిండి, కప్పు గోధుమ పిండి, టీ స్పూన్ ఉప్పు, టీ స్పూను బేకింగ్ పౌడర్, కప్పు బెల్లం పొడిని తీసుకుని బాగా కలుపుకోవాలి. స్టవ్ మీద పాన్ పెట్టి బాగా వేడి చేసిన తర్వాత దాని మీద నూనె లేదా నెయ్యి రాయాలి. ఒక గంటె పిండిని తీసుకుని పాన్ మీద వేసి రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. అంతే వేడి వేడి రాగి పాన్ కేక్ రెడీ. ఇవే కాదు రాగి ఇడ్లీ, రాగి దోశ కూడా చేసుకోవచ్చు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా రాగి పిండితో ఈ వంటకాలు చేసి రుచి చూసేయండి.

కుకీస్

50 గ్రాముల రాగి పిండి, 50 గ్రాముల గోధుమ పిండి తీసుకుని దాన్ని ఐదు నుండి ఏడు నిమిషాల పాటు బాగా వేయించుకోవాలి. దాన్ని మిక్సింగ్ గిన్నెలోకి మార్చుకోవాలి. మరో గిన్నెలో 60 గ్రాముల బెల్లం పొడి, 80 గ్రాముల వెన్న వేసుకోవాలి. దాంట్లో వేయించి పెట్టుకున్న రాగి పిండి మిశ్రమాన్ని, టీ స్పూను బేకింగ్ పౌడర్ వేసి కలుపుకోవాలి. అన్ని బాగా కలుపుకొని ముప్పై నిమిషాల పాటు నానబెట్టాలి. ఓవెన్‌ను 160 డిగ్రీల వద్ద పెట్టి బేకింగ్ ట్రేలో రాగి పిండి ముద్దలను కుకీల షేప్‌లో వేసుకుని పెట్టేయాలి. కుకీలను 15 నిమిషాల పాటు కాల్చుకోవాలి. వాటిని గాలి చొరబడని కంటైనర్‌లో పెట్టుకుని నిల్వ చేసుకోవచ్చు.



ఒంటరి ప్రయాణమా..?

పర్యాటక ప్రాంతాలు, కొత్త ప్రదేశాలు చుట్టి రావాలి.. ప్రకృతిలో గడపాలని అనుకునేవారికి వేసవి సరైన సమయం. అయితే ఒంటరిగా వెళ్లాలనుకుంటున్నారా? కొన్ని చిట్కాలు అవసరం అంటున్నారు నిపుణులు.

❄ ఎంచుకున్న ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను ముందుగానే తెలుసుకోవాలి. దూర ప్రాంతాలకు ప్రయాణించినా సౌకర్యవంతంగా ఉండేలా వస్త్రాలకు ప్రాధాన్యమివ్వాలి. పర్వతారోహణ, ఈత వంటివి ఏం చేయాలనుకున్నా తగ్గవి తీసుకెళ్లాలి.

❄ పర్యటించే ప్రాంతాల్లోని ప్రత్యేక వంటకాలను రుచి చూడొచ్చు. అయితే ఎంత రుచిగా ఉన్నా నియంత్రణ తప్పదు. ఇంకా పోషకాలు అందుతున్నాయో లేదో కూడా చెక్ చేసుకోవాలి. ఎండలకు డీహైడ్రేట్ కాకుండా నీరు, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి. చర్మ పరిరక్షణకీ ప్రాధాన్యమివ్వాలి.

❄ ఆనందంలో పడి అప్రమత్తత మరవొద్దు. పరిసర ప్రాంతాలను నిత్యం గమనించుకోవాలి. తెలియని ప్రాంతంలో రాత్రిళ్లు ఒంటరిగా తిరగొద్దు. అత్యవసర నంబర్లనూ సేకరించుకుంటే ఇంకా మంచిది. అపరిచితుల సాయం తీసుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి.



❄ ప్రభుత్వ రవాణాకే ప్రాధాన్యతనివ్వాలి. ఆ అవకాశం లేకపోతే యాప్స్‌లో రైడ్ షేరింగ్‌ను ఎంచుకోవచ్చు. వెళ్లబోయే ప్రాంతాల మ్యాప్‌లను సిద్ధం చేసుకుంటే ఎంత సమయం పడుతుందన్న వాటిపై అవగాహన ఉంటుంది. విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లొద్దు. ఇలా కాస్త జాగ్రత్తగా వెళితే మీ ప్రయాణం మధురమైన జ్ఞాపకంగా మారడం ఖాయం.

వేసవి తాపాన్ని భరించలేక కూలర్లు, ఏసీలు ఉపయోగించడం సహజం. అయితే కూలర్‌లతో పోలిస్తే ఏసీని ఉపయోగించడం ఖర్చుతో కూడుకున్న పని. ఎందుకంటే ఇది ఎక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది. చాలా మంది రాత్రంతా ఏసీ పెట్టుకుని పడుకుంటారు. దీంతో కరెంటు బిల్లు పెరుగుతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే రోజంతా ఏసీ వేసినా కరెంటు బిల్లు తక్కువగా వస్తుంది. అవేంటో చూద్దాం...

ఖర్చు తగ్గించుకుందాం...



ఏసీని ఎప్పుడూ తక్కువ టెంపరేచర్ వద్ద సెట్ చేయకూడదు. 16 లేదా 18 డిగ్రీల వద్ద ఉంచడం వల్ల మంచి కూలింగ్ వస్తుంది. కానీ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) ప్రకారం మానవ శరీరం సౌకర్యవంతంగా ఉండే కనిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీలు. కాబట్టి ఉష్ణోగ్రత 24 వద్ద ఉంచండి. దీనివల్ల విద్యుత్తు కూడా చాలా వరకు ఆదా అవుతుంది. ఏసీ ఉష్ణోగ్రతను ఎక్కువగా సెట్ చేయడం వల్ల 6 శాతం విద్యుత్ ఆదా అవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

❄ ఏసీ చాలా కాలం ఉపయోగించకుండా ఉండి సర్వీసింగ్ లేకుండా వాడితే కరెంటు బిల్లు పెరగవచ్చు. చాలా కాలం పాటు ఉపయోగించకుండా ఉండటం వల్ల ఏసీ దుమ్ము కణాలతో మూసుకుపోతుంది. దీనివల్ల ఏసీ మరింత ఎక్కువగా పనిచేయాల్సి వస్తోంది.

❄ ఏసీ ఆన్ చేసే ముందు గది తలుపులు, కిటికీలను సరిగ్గా మూసేయండి. ఇది వేడి గాలి గదిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. గదిలోని చల్లని గాలి బయటకు వెళ్లదు. లేకుంటే ఏసీ ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది. దాంతో కరెంటు బిల్లు కూడా పెరుగుతుంది.

❄ ఈ రోజుల్లో చాలా ఏసీలు స్లీప్ మోడ్ ఫీచర్‌తో వస్తున్నాయి. దీనిలో ఉష్ణోగ్రత, తేమ స్వయంచాలకంగా సర్దుబాటు చేయబడతాయి. దీని ద్వారా 36శాతం విద్యుత్ ఆదా అవుతుంది.

❄ కాసేపు ఏసీని వాడండి, ఆ తర్వాత ఫ్యాన్ వేసుకుంటే అది గదిలోని ప్రతి మూలకు ఏసీ గాలిని తీసుకువెళ తుంది. దాంతో గది మొత్తం చల్లగా అవుతుంది. దీంతో విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు.

జామాకులు చేసే మేలు



జామ ఆకులు చర్మం, జుట్టుకు చాలా మేలు చేస్తాయి. చాలా మంది ముఖం కడుక్కోవడానికి నీటిలో జామ ఆకులను ఉపయోగిస్తే, కొందరు తలస్నానానికి ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇది చర్మం, జుట్టుకు సంబంధించిన అనేక సమస్యలను అధిగమించడానికి సహాయ పడుతుంది.

❄ జామ ఆకులలో చర్మం, జుట్టుకు అవసరమైన విటమిన్ సి, ప్రోటీన్ వంటి అనేక పోషకాలు ఉన్నాయి. అలాగే యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీ బాక్టీరియల్ యాంటీ ఆక్సిడెంట్లు వంటి పుష్కలమైన ఔషధ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి.

❄ జుట్టు రాలడం, పెళుసుగా మారడం, పలుచబడడం వంటి అనేక జుట్టు సమస్యలకు చుండ్రు కూడా ఓ కారణం. జామ ఆకు నీరు స్కాల్ప్ మురికి, స్కాల్ప్ అలర్జీలు, చుండ్రు, సోరియాసిస్ మొదలైన వాటిని తొలగించడంలో కూడా సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది చుండ్రును తొలగించి జుట్టును ఒత్తుగా చేస్తుంది.

❄ పొడి, చిట్లిన జుట్టును వదిలించుకోవడానికి జామ ఆకు సహాయపడుతుంది. తెల్ల జుట్టును నివారిస్తుంది. జుట్టు పెరగడానికి, కొత్త జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

❄ జామ ఆకుల నీటితో స్నానం చేయడం వల్ల మొటిమలు, మచ్చలు, అలర్జీలు, దద్దుర్లు మొదలైన సమస్యలు తొలగిపోతాయి. ఇది చర్మంలోని మృతకణాలను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది. స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది.

❄ జామ ఆకు నీరు చర్మాన్ని బిగుతుగా మార్చడంలో సహాయపడుతుంది. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. గీతలు, ముడతలను తగ్గించడంలో అలాగే రంధ్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో చర్మం సజీవంగా, యవ్వనంగా కనిపిస్తుంది.

❄ జామ ఆకుల నీటితో స్నానం చేయడం వల్ల పొడి చర్మం సమస్యను తొలగించి, మృదువుగా ఉండే చర్మాన్ని అందించడంలో సహాయపడుతుంది. అలెర్జీ కారకాలను తొలగించడానికి, చర్మంలోని తేమను లాక్ చేయడానికి సహాయపడుతుంది.

లాకప్ డెత్..!

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్నాడు. భార్య మంజుల, ఇద్దరు కుమారులు, కూతురుతో కలిసి నివసించేవాడు. అయితే, మొబైళ్ల చోరీ కేసులో నిందతునిగా అతన్ని తుకారంగేట్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారిస్తున్న సమయంలో అతను కుప్పకూలాడు. వెంటనే పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి చిరంజీవి మృతిచెందాడు. చిరంజీవి గతంలో పలు కేసులలో నిందితునిగా ఉన్నాడు. అతను అనారోగ్యంతో మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.

చిరంజీవి మృతిచెందిన విషయం తెలుసుకున్న అతని బంధువులు, కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి చేరుకున్నారు. పోలీసులు కొట్టడంతోనే చిరంజీవి మరణించినట్టు ఆరోపిస్తున్నారు. పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించడంతోనే చిరంజీవి మృతిచెందాడని, తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. మంగళవారం రాత్రి 11 గంటలకు చిరంజీవి మృతిచెందితే.. బుధవారం ఉదయం గాంధీ ఆస్పత్రికి వచ్చి మృతదేహాన్ని తీసుకువెళ్లాలని పోలీసులు తమకు ఫోన్‌చేసి చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవికి ఎలాంటి అనారోగ్య సమస్యలూ లేవని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి కొట్టడం వల్లే చనిపోయాడని ఆరోపించారు. రూ.40లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి వరకు గాంధీ ఆస్పత్రి వద్ద ఆందోళన కొనసాగింది. ఈ క్రమంలో గాంధీ ఆస్పత్రి ప్రధాన గేటుకు పోలీసులు తాళాలేశారు. ఎవరినీ లోనికి అనుమతించలేదు.

పరీక్షలు రాసేదెట్లా?

- ఎగ్జామ్ ఫీజు చెల్లింపునకు నేడే ఆఖరు
- మొత్తం ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతి
- ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల ఇష్టారాజ్యం
- డిగ్రీ విద్యార్థుల్లో ఆందోళన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'కాలేజీ ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతి ఇస్తాం. మొత్తం ఫీజు కట్టకుంటే విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు కూడా తీసుకునేది లేదు.'అంటూ హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యం హుకుం జారీ చేసింది. ఇదే పరిస్థితి మిగిలిన ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లోనూ ఉన్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్‌తోపాటు గతంలో ఫెయిలైన సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లింపునకు గురువారంతో గడువు ముగియనుంది. ఆలస్య రుసుం రూ.500తో ఈనెల 29 నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు అవకాశమున్నది. అయితే కాలేజీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్షా ఫీజు తీసుకుంటామంటూ కాలేజీ యాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. డిగ్రీ పరీక్షలు రాసేదెట్లా?అంటూ మానసిక వేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలేజీ ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజును తీసుకునేలా ప్రయివేటు డిగ్రీ కాలేజీలను ఆదేశించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఓయూ పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వచ్చేనెల 18 నుంచి ప్రారంభమవుతాయని తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇంకోవైపు మరికొన్ని ప్రయివేటు డిగ్రీ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. విశ్వవిద్యాలయం నిర్ణయించిన ఫీజు కంటే అదనంగా విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. దీన్ని అరికట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

'అవంతి కాలేజీలో మా బాబు బీకాం జనరల్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఆ కాలేజీ మొత్తం ఫీజులో రూ.15 వేలు చెల్లించాల్సి ఉన్నది. రూ.10 వేలు కాలేజీ ఫీజు కట్టి పరీక్ష ఫీజు చెల్లిస్తామని చెప్పాం. మిగిలిన రూ.ఐదు వేలు పరీక్షల సమయంలో హాల్‌టికెట్ తీసుకునే సమయంలో కడతామని కాలేజీకి చెప్పాం. కానీ ఆ కాలేజీ యాజమాన్యం అందుకు అంగీకరించడం లేదు. పరీక్షా ఫీజు కట్టించుకోకుండా ఉంటే మా బాబు భవిష్యత్తు ఏంటీ?. పరీక్షలు రాయకుండా ఉండాల్సిందేనా?. ఆ కాలేజీ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలి. మాకు న్యాయం చేయాలి'అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నత విద్యామండలికి (పేరు చెప్పడానికి ఇష్టపడని)ఓ తండ్రి విజ్ఞప్తి చేశారు.

మీరుతొలగించినా..మేం కొనసాగిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

భాగాలను స్టేట్ సిలబస్‌లో చేర్చడం ద్వారా అనుబంధ పాఠ్య పుస్తకాలను తీసుకురావాలని నిర్ణయించింది. ఎన్సీఈఆర్టీ ఇటీవల 10, 11, 12 తరగతికి చెందిన చరిత్ర, రాజకీయ శాస్త్రం పుస్తకాల నుంచి కొన్ని భాగాలను తొలగించింది. మహాత్మాగాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు, మొఘలుల చరిత్ర, ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని మినహాయించడం వంటి కొన్ని ముఖ్యమైన భాగాలను పాఠ్యాంశాల నుంచి తొలగించింది. ఈ చర్యను కేరళ ప్రభుత్వం బహిరంగంగానే విమర్శించింది. పాఠ్యపుస్తకాల్లో చరిత్రను వక్రీకరించే కేంద్రం చర్య గర్హనీయమని పేర్కొంది. ఎన్సీఈఆర్టీని పునర్వ్యవస్థీకరించాలనీ, ఇందులో రాష్ట్ర ప్రతినిధులకు చోటు కల్పించాలని డిమాండ్ చేసింది. తొలగించిన భాగాలతో అనుబంధ పాఠ్యపుస్తకాలను తీసుకురావడానికి గల అవకాశాలను పరిశీలిస్తామని కూడా తెలిపింది.

ఇందుకనుగుణంగానే స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎస్సీఈఆర్టీ) కరిక్యులమ్ స్టీరింగ్ కమిటీ సమావేశమై తొలగించిన భాగాలపై సమగ్రంగా చర్చించింది. ఈ చర్య సహేతుకం కాదని కమిటీ అభిప్రాయపడింది. రేషనలైజేషన్ పేరుతో తొలగించిన భాగాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కేరళ పాఠ్యాంశాలలో వీటిని

యథాతథంగా ఉంచాలని అభిప్రాయపడింది.

అనుబంధ పాఠ్యపుస్తకాలు

కాగా, చరిత్ర, రాజకీయ శాస్త్రం, అర్థశాస్త్ర, సోషియాలజీలో కొన్ని భాగాలను ఎన్సీఈఆర్టీ తొలగించడం సహేతుకం కాదని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం.జయచంద్రన్ మండిపడ్డారు. తొలగించిన భాగాలను అనుబంధ పాఠ్యపుస్తకాలలో చేర్చి, వాటిని రాష్ట్రంలో పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రెండు నెలల్లో పాఠ్యపుస్తకాలను సిద్ధం చేస్తామని, ఆగస్టు నాటికి పుస్తకాలు విద్యార్థులకు చేరుతాయని తెలిపారు. స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్‌గా ఉన్న కేరళ విద్యా శాఖ మంత్రి వి.శివన్‌కుట్టి సైతం ఇప్పటికే పాఠ్యాంశాల్లో ఎన్సీఈఆర్టీ చేసిన మార్పులపై కేంద్రాన్ని, ఎన్సీఈఆర్‌టిని తప్పుపట్టారు. రాజకీయ దురుద్దేశాలతోనే ఈ మార్పులు చేశారని ఆరోపించారు.

బీజేపీకి కష్టమే...

(మొదటిపేజీ తరువాయి)

విషయం విదితమే. ఈ విషయంలో గతేడాది ఆగస్టులో రాష్ట్రంలోని 13వేల పాఠశాలలు ప్రధాని మోడీకి కూడా లేఖలు రాశాయి. విద్యా శాఖ ముడుపులు డిమాండ్ చేస్తున్నదని ఆరోపించాయి. అలాగే, కర్నాటక మంత్రి అవినీతిని పేర్కొంటూ సంతోశ్ కె. పాటిల్ అనే కాంట్రాక్టర్ గతేడాది ఏప్రిల్‌లో బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టించింది. అలాగే, నిత్యవసర ధరలు, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదల రాష్ట్రంలోని ప్రజల్లో బీజేపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరగడానికి కారణాలయ్యాయని నిపుణులు తెలిపారు. అలాగే, ఇక్కడి యువత నిరుద్యోగం విషయంలో తీవ్ర ఆగ్రహంగా ఉన్నదన్నారు. దీనికితోడు సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకత.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓటమి దిశగా తీసుకెళ్లడం ఖాయమని చెప్పారు.

కొత్త సచివాలయానికి పోదాం

(మొదటిపేజీ తరువాయి)

జిరాక్స్ యంత్రాల తరలింపు ప్రక్రియకు ఆయా శాఖల అధికారులు శ్రీకారం చుట్టారు. షెడ్యూల్‌కు అనుగుణంగా ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన చెందిన వస్తువులను కొత్త సెక్రటేరియేట్ లోకి తరలిస్తున్నారు. బుధవారం ఏడు, గురువారం పది, శుక్రవారం మరో పది శాఖలను తరలించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈమేరకు ప్రత్యేకంగా షెడ్యూల్ ఇచ్చారు. ఎస్సీ అభివద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు ఇప్పటికే తరలింపును చేపట్టాయి. ఎస్సీ అభివద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కొత్త సచివాలయంలోని తన కార్యాలయానికి వెళ్లారు. ఆయా శాఖలకు చెందిన ఫైళ్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, జిరాక్స్ యంత్రాలను నూతన భవనంలోకి తీసుకెళ్లారు. కొత్త సెక్రటేరియేట్‌లో కొత్త ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయడంతో పాత భవనం బీఆర్‌కే భవన్‌లోనే ఫర్నిచర్‌ను ఉంచేయాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. బీఆర్‌కే భవన్ నుంచే గాక నగరంలోని ఇతర కార్యాలయాల నుంచి కూడా అంబేద్కర్ సచివాలయానికి తరలించేందుకు సన్నాహాలు చేశారు. కాగా సచివాలయం ప్రారంభం రోజున ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ కచ్చితంగా విధులకు హాజరుకావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి ఆదేశించారు . తొలిరోజు జరిగే ప్రారంభోత్సవ సభలో అందరూ విధిగా పాల్గొనాలని ఉత్తర్వులు జారీచేశారు.

విధుల్లోకి టీఎస్‌పీఎస్పీ

ఇక కొత్త సెక్రటేరియేట్ భద్రతా బాధ్యతలను టీఎస్‌పీఎస్పీ చేపట్టింది. ఇప్పటిదాకా ఎస్పీఎఫ్ ఆ బాధ్యతలను నిర్వర్తించగా, ఆ శాఖ నుంచి టీఎస్-ఎస్‌పీకి అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎఎస్‌ఓ)గా అదనపు కమాండెంట్ పి. వెంకట్రాములును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అందుకు అనుగుణంగా టీఎస్‌పీఎస్పీ బలగాలు బుధవారం నుంచి విధుల్లో చేరాయి. టీఎస్‌పీఎస్పీతో పాటు ఏఆర్, సీఎస్‌డబ్ల్యూ, ఐఎస్‌డబ్ల్యూ, ట్రాఫిక్ విభాగాలకు చెందిన 468 మంది భద్రతా సిబ్బంది కొత్త సచివాలయం భద్రతా విధుల్లో భాగస్వాములవుతారు. వీరిలో టీఎస్ఎస్‌పీ సిబ్బందినే 270 మంది ఉన్నట్టు అధికారిక సమాచారం.

మీడియాకు 'నో' ఎంట్రీ

కొత్త సచివాలయంలోకి ఆయా ప్రభుత్వ కార్యాలయాల తరలింపుకు సంబంధించి వార్తలను కవర్ చేసేందుకు అక్కడకు వెళ్లిన పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లకు అనుమతి లభించలేదు. సామాగ్రి తరలిస్తున్న వాహనాల ఫోటోలను పాత సచివాలయంతోపాటు కొత్త సెక్రెటరియేట్ మెయిన్‌గేట్ రోడ్డు బయట నుంచే తీసుకోవాల్సి వచ్చింది. సెక్యూరిటీని అడిగినా లోపలకు పోనివ్వలేదు. ఇక గత్యంతరం లేక బయట నుంచే మీడియా తమ విధులను పూర్తిచేసుకోవాల్సి వచ్చింది.

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వేముల

ఈనెల 30న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన సెక్రటేరియట్ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి సభ ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏరియాను చూశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా శాఖల సచివాలయ ఉద్యోగులు, పలువురి సీటింగ్, వారికి కేటాయించబడిన పార్కింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా మంత్రి సంబంధిత అధికారులతో చర్చించారు. తెలంగాణ వైభవం ఉట్టి పడేలా సెక్రటేరియట్ లైటింగ్ వంటి సుందరీకరణ పనులపై ప్రధానంగా దష్టి సారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

వికలాంగుల శాఖకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించాలి

ఈనెల 30వ తేదీన ప్రారంభమయ్యే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వికలాంగుల సంక్షేమ శాఖకు గ్రౌండ్ ఫ్లోర్‌లో కేటాయించాలని టీఆర్ఎస్వీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్నా డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సామాజిక మాధ్యమం ట్విట్టర్ ద్వారా బుధవారం ఆయన లేఖ రాశారు. వికలాంగులు లిఫ్టులున్నా కూడా పై అంతస్తుల వరకు వెళ్లి సమస్యలను చెప్పే పరిస్థితి ఉండబోదని తెలిపారు. పూర్తి వైకల్యం ఉన్న వారు చాలా అవస్థలకు గురవుతారని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి వికలాంగుల సంక్షేమ శాఖను సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయాలని కోరారు.

బేరానికి బీఎస్ఎన్ఎల్,ఎంటీఎన్ఎల్

(మొదటిపేజీ తరువాయి)

నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సీజీఎంలకు సూచనలు ఇచ్చారు. ఇంతక్రితం ఫిబ్రవరిలో రూ.50 కోట్ల విలువ చేసే తొమ్మిది ఆస్తుల విక్రయానికి గాను బీఎస్ఎన్ఎల్ బోర్డు ఆమోదం తెలిపింది.

రూ.10 కోట్ల లోపు విలువ చేసే ఆస్తుల విక్రయానికి మంత్రి వర్గం ఆమోదం అవసరం ఉండదు. రూ.10 కోట్ల పైబడిన ఆస్తులకు మాత్రమే మంత్రివర్గ ఆమోదం తప్పనిసరి. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన రూ.18,200 కోట్ల ఆస్తులు, ఎంటీఎన్ఎల్‌కు సంబంధించి రూ.5,158 కోట్ల ఆస్తులను విక్రయించడానికి గత ఫిబ్రవరిలో దీపమ్ ఆమోదం తెలిపింది. 2022 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లోని బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన 13 ఆస్తులను కేంద్రం వేలానికి పెట్టింది. వీటికి డిసెంబర్ 5 నుంచి బిడ్డింగ్‌లను ఆహ్వానించింది. ఆస్తుల నగదీకరణలో భాగంగా వీటిని అమ్మేస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం, కొండపల్లిలోని ఆస్తులు,తెలంగాణలోని పటాన్‌చెరు ఆస్తులు ఈ వేలంలో ఉన్నాయి. ఈ ప్రక్రియ ఎక్కడి వరకు వచ్చిందో తెలియాల్సి ఉన్నది.

నీరున్నా ఇవ్వరెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

చేతికొస్తుంది. తెలంగాణలో సాధ్యమైనన్నీ మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కావు. మహారాష్ట్రలో వచ్చే జెడ్పీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి. ఓటు వేస్తేనే మీకు ఎవరైనా సహాయం చేస్తారు... "అని కేసీఆర్ చెప్పారు.

మహారాష్ట్రలో జిల్లా పరిషత్ ఎన్నికలతో బీఆర్ఎస్ పని మొదలవుతుందని తెలిపారు. నాగ్‌పూర్, ఔరంగాబాద్‌లో బీఆర్ఎస్ శాశ్వత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మే 7 నుంచి జూన్ 7 వరకు మహారాష్ట్రలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ కమిటీలు వేస్తామని కేసీఆర్ ప్రకటించారు.

తేలని విభజన పంచాయతీ

(మొదటిపేజీ తరువాయి)

సంజీవ్ కుమార్ జిందాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆదిత్య నాథ్ దాస్, ప్రేమ చంద్రారెడ్డి, ఎస్ ఎస్ రావత్ , హిమాన్షు కౌశిక్ తదితర ఉన్నతాధికారులు హాజరుకాగా, తెలంగాణ ప్రభుత్వం తరపున రామకృష్ణారావు, గౌరవ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఢిల్లీలో ఇండియా గేట్ పక్కన 20 ఎకరాలలో ఉన్న ఏడు వేల కోట్ల విలువ చేసే ఈ ఉమ్మడి ఆస్తిపై చర్చించారు. విభజన చట్టం ప్రకారం ఏపీకి 58 శాతం, తెలంగాణకు 42 శాతం వాటా చెందాల్సి ఉన్నది. ఏపీ భవన్ విభజనపై మూడు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. తొమ్మిదేండ్లుగా ఒకే ప్రాంగణంలో ఏపీ, తెలంగాణ భవన్లు కొనసాగుతున్నాయి. తాత్కాలికంగా 58:42 నిష్పత్తి పద్ధతిలో గదుల విభజన, నిర్వహణ జరిగింది. తాజాగా మరి కొన్ని ప్రతిపాదనలు తెరపైకి రావడంతో, వచ్చే వారం మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

నిప్పుల్లా..పప్పులు..!

(మొదటిపేజీ తరువాయి)



మార్కెట్ ధరల కంటే కనీస మద్దతు ధర తక్కువగానే ఉంటోంది. దీంతో రైతులు పప్పు పంటల వైపు మొగ్గ చూపడం లేదు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది. దిగుమతి బిల్లులు పెరుగుతున్నాయి. వాణిజ్య సమతూకం దెబ్బతింటోంది. కనీస మద్దతు ధరల్లో తేడాల కారణంగా బియ్యం, గోధుమలకు ప్రత్యామ్నాయ పంటలు వేయడం రైతులకు సవాలుగా మారింది. పైగా బియ్యం, గోధుమలు రాజకీయ పార్టీలకు అతి పెద్ద 'ఓటు బ్యాంకు'గా మారాయి. వీటిని కాదని వేరే పంటల వైపు మరలితే రైతుల నుంచి ప్రతిఘటన ఎదురవుతుందేమోనని పార్టీలు భయపడుతున్నాయి.

నవతెలంగాణ

బిజినెస్

ఈపీఎఫ్ఓ సర్వర్ మళ్లీ డౌన్

న్యూఢిల్లీ : ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) సర్వర్ పదే పదే మొరాయిస్తోంది. బుధవారం కూడా సర్వర్ డౌన్ కావడంతో ఈ-పాస్‌బుక్ సేవల కోసం ప్రయత్నించిన లక్షలాది చందాదారులు అసహనం వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ఓ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి ఇ-పాసుబుక్ సేవలు పొందాలని ప్రయత్నించినప్పుడు 404 పేజ్ నాట్ ఫౌండ్ అని ఎర్రర్ వస్తోంది. అసౌకర్యానికి చింతిస్తున్నామనే సందేశం దర్శనం ఇస్తుంది. దీనిపై ఇపిఎఫ్ఒకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

రూ.3వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం

- తెలుగు రాష్ట్రాల్లో మరో 10 శాఖలు
- వి-ట్రాన్స్ ఛైర్మన్ వెల్లడి



హైదరాబాద్ : ఆర్థిక సంవత్సరం 2025-26 నాటికి రూ.3,000 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లాజిస్టిక్స్ సంస్థ వి-ట్రాన్స్ ఛైర్మన్ మహీంద్రా షా తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ షాతో కలిసి మహీంద్రా షా మాట్లాడారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1450 కోట్ల టర్నోవర్ సాధించామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 26 శాతం వృద్ధితో రూ.1,800 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమకు ప్రస్తుతం 50 శాఖలు ఉన్నాయని తెలిపారు. ఏడాదిలో మరో 10 శాఖలను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 10 లక్షల చదరపు అడుగుల గిడ్డంగులు ఉన్నాయని.. వీటిని 20 లక్షల చదరపు అడుగులకు విస్తరించుకోవాలని యోచిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తమకు 1000 పైగా శాఖలున్నాయని.. వచ్చే ఏడాది కాలంలో మరో 100 శాఖలను తెరువనున్నామన్నారు.

పెట్టుబడులకు సిప్ ఉత్తమం
బంధన్ ఏఎంసీ సేల్స్ హెడ్ గౌరబ్

హైదరాబాద్ : పెట్టుబడులకు ఉత్తమ మార్గాల్లో ఒక్కటని బంధన్ మ్యూచువల్ ఫండ్ పేర్కొంది. ఇంతక్రితం ఈ సంస్థ ఐడిఎఫ్‌సి ఎంఎఫ్‌గా ఉంది. సిప్ పెట్టుబడిదారులకు నిర్దిష్ట కాల వ్యవధిలో క్రమం తప్పకుండా పెట్టుబడులకు అనుమతిస్తుందని బంధన ఏఎంసీ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో సిప్‌ల్లో పెట్టుబడులు 25 శాతం పెరిగి రూ.1.56 లక్షల కోట్లకు చేరాయని తెలిపారు.

ఐఎఫ్ఎల్‌కు రూ.67 కోట్ల ఎగుమతి ఆర్డర్లు

IFL ENTERPRISES LIMITED

హైదరాబాద్ : అన్ని రకాల పేపర్లు, స్టేషనరీ వస్తువుల వ్యాపారంలో ఉన్న ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్‌కు 8.16 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.67 కోట్లు) ఎగుమతి ఆర్డర్లు దక్కినట్టు ఆ సంస్థ పేర్కొంది. కెన్యా కంపెనీ ప్రెరీనా హోల్డింగ్ లిమిటెడ్ నుంచి ఈ ఆర్డర్‌ను పొందినట్లు పేర్కొంది. అక్కడి పాఠశాలలకు రాత పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, బాండ్ పేపర్లు, కాపీ పేపర్లను సరఫరా చేయనుంది. ఎగుమతులు 2023 జూన్ నుంచి మార్చి 2024 నాటికి వీటి సరఫరా పూర్తి చేయనున్నామని ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్ ఎండీ, సీఎఫ్ఓ డోలార్ షా పేర్కొన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో అలర్ట్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి


ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు పేల్చిన మందుపాతరకు 13 మంది సాయుధ జవాన్లు బలికావడంతో తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో హైఅలర్ట్‌ను ప్రకటించారు. ఘటన గురించి తెలియగానే ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని ఉన్న సరిహద్దు జిల్లాల ఎస్పీలను రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం చేశారు. ఇటీవలి కాలంలో ఎన్నడూ లేని విధంగా మావోయిస్టులు జరిపిన వ్యూహాత్మక దాడిలో కూంబింగ్‌కు వెళ్లి వస్తున్న ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సాయుధ పోలీసుల్లో 13 విగతజీవులు కావడం, మరికొందరు తీవ్రంగా గాయపడిన ఘటన రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను సైతం కలవర పెట్టింది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో సాయుధ పోలీసు బలగాల గాలింపు చర్యలు తీవ్రతరం కావడంతో మావోయిస్టులు సరిహద్దు దాటి తెలంగాణ జిల్లాల్లోకి ప్రవేశించే ప్రమాదమున్నదని రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం అనుమానిస్తున్నది.

ఒకేరోజు నాలుగు పరీక్షలతో నిరుద్యోగులకు అన్యాయం

- వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 30వ తేదీన ఒకేరోజు కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) పరీక్షలను నిర్వహించడం సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించాయి. ఒకే రోజు నాలుగు పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం కలుగుతుందని ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, టి నాగరాజు, ఆనగంటి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు పరీక్షలు రాయడానికి అర్హులైన వారికి ఒకే రోజు అన్ని పరీక్షలు నిర్వహిస్తే అన్నింటికీ ఎలా హాజరవుతారని ప్రశ్నించారు. వేర్వేరు తేదీల్లో పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, బోర్డుల మధ్య సమన్వయం లేకుండా అధికారులు ఇష్టారాజ్యంగా పరీక్షల తేదీలను ఖరారు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీలో ప్రశ్నాపత్రాల లీకేజీ సమస్యతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల్లో ఎలాంటి తప్పుల్లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయకపోవడంతో ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30వ తేదీన నిర్వహించతలపెట్టిన పరీక్షలు ఒకేరోజు కాకుండా వేర్వేరు తేదీల్లో నిర్వహించాలని కోరారు.



87.3 ఎకరాల భూముల్లో
రూ.95 వేల కోట్లతో బీసీ ఆత్మగౌరవ భవనాలు

ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ పరమేశ్వరీలకు నిర్మాణ పత్రాలు అందజేసిన మంత్రి గంగుల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవన నిర్మాణాలు ఊపందుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మూడు సంఘాలుగా ఉన్న లోధా సామాజిక వర్గం 'లోద్ క్షత్రియ సర్దార్ పంచాయత్' పేరుతో ఏక సంఘంగా ఏర్పడింది. హైదరాబాద్‌లోని తన నివాసంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ బుధవారం లోధా ఏక సంఘ ప్రతినిధులైన ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ పరమేశ్వరిలకు లోధా/లోధి ఆత్మగౌరవ భవనానికి సంబంధించిన అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంఘాలు ఏకతాటిపైకి వస్తున్నాయని తెలిపారు. 27 కుల సంఘాలు ఏక సంఘంగా ఏర్పడి వేల కోట్ల విలువైన కోకాపేట్, ఉప్పల్ భగాయత్ భూముల్లో ఆత్మగౌరవభవనాలను నిర్మించుకుంటున్నాయని అన్నారు.



ప్రభుత్వ కృషితో లోధి సామాజిక వర్గంలోని అన్ని సంఘాలు ఏకతాటి పైకి వచ్చాయని, ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ పరమేశ్వరి ఇతర లోధి సామాజిక వర్గ నేతలంతా ఏకసంఘంగా ముందుకొచ్చి ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. 41 కుల సంఘాలకు కోకాపేట్, ఉప్పల్ భగాయత్‌లోని 87.3ఎకరాలు, రూ.95.25 కోట్లు కేటాయించి నిర్మాణాలు సైతం జరుపుకునేలా వెసులుబాటును కల్పించామని అన్నారు. ఉప్పల్ బాగాయత్లో లోదా/లోధి సామాజిక వర్గ ఆత్మగౌరవ భవనానికి 20 గుంటలతో పాటు రూ.50లక్షలు కేటాయించామని వివరించారు. లోధా సంఘం ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రాజాసింగ్ లోదా సామాజిక వర్గానికి ఆత్మగౌరవ భవనం కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలోనే భవన నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేస్తామని ఆయన వివరించారు.

చెక్కులు అందజేత

వడ్డెర ఫెడరేషన్ నుంచి మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓర్సు కొమురయ్యకు పై చదువుల నిమిత్తం రూ.75వేల చెక్కును బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం అందజేశారు. ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన దేరంగుల మల్లయ్య రాళ్లపనులు చేసేవారు. ప్రమాదవశాత్తు కాలుపై రాయిపడి కాలు విరిగింది. ఈ సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకుపోగా దేరంగుల మల్లయ్యకు రూ.50 వేల చెక్కును హైదరాబాద్‌లోని బీఆర్‌కేభవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, వడ్డెర ఫెడరేషన్ ఎండీ మల్లయ్య భ0ట్టు, వెంకన్నకు చేతివత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య, వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేరంగుల లక్ష్మీపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

29న హైదరాబాద్‌లో
రాష్ట్రస్థాయి ఫూలే, అంబేద్కర్ జనజాతర

కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ

- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-అంబర్‌పేట

దేశ సామాజిక విప్లవానికి సారథులుగా నిలిచిన మహాత్మ జ్యోతిబాఫూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఫూలే అంబేద్కర్ జనజాతర నిర్వహిస్తున్నట్టు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని 125అంబేద్కర్ విగ్రహం వద్ద జనజాతర కరపత్రాలను టీపీఎస్‌కే రాష్ట్ర కార్యదర్శి జి.రాములు ఆవిష్కరించారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే విధంగా ఉన్నాయన్నారు. మనువాద ఎజెండాతో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన చేస్తున్న బీజేపీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలపై పెనుభారాలు మోపుతున్నదన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమం చేపడుతామన్నారు. రాములు మాట్లాడుతూ.. జన జాతరలో ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్, కేవీపీఎస్ హైదరాబాద్ మేడ్చల్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.దశరథ్, బి.సుబ్బారావు, ఎం.కృపాసాగర్, ఎస్.బాలపీరు, టీఆర్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాటరింగ్ జీఓను రద్దు చేయాలి

పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి

- కమిషనర్ ఆఫీస్ ఎదుట గిరిజన హాస్టల్ వర్కర్స్ ధర్నా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో క్యాటరింగ్ విధానం రద్దు చేయాలనీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాను ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ..క్యాటరింగ్ కోసం జీఓ నెంబర్ 527ను తీసుకొచ్చి ఇప్పుడొస్తున్న రూ.12 వేల వేతనాన్ని కూడా తగ్గించే కుట్రకు రాష్ట్ర సర్కారు పూనుకోవడం దారుణమన్నారు. ప్రతినెలా మొదటి వారంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డైలీవేజ్ వర్కర్స్‌ను క్రమబద్ధీకరించాలనీ, ఉద్యోగ భద్రత, వేతన భద్రత కల్పించాలని కోరారు. ఐదేండ్ల సర్వీస్ పూర్తయిన డైలీవేజ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ పాలసీని అమలు చేయాలని విన్నవించారు. యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇస్తామన్న హామీలను అధికారులు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ ఏడీ సర్వేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

వేతనాలు తగ్గకుండా చర్యలు తీసుకుంటాం. - ఏడీ సర్వేశ్వర్‌రెడ్డి

పీఎంహెచ్ వర్కర్స్‌కు వేతనాలు తగ్గకుండా చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ శాఖ ఏడీ. సర్వేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. "యాక్టివిటీస్" నిర్వహణ పేరిట అవసరమైన మేరకు కార్మికులకు వేతనాలు పెంచేలా చర్యలు తీసుకుంటామనీ, డైలీవేజ్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మాచారి, నాయకులు సంగ్యానాయక్, ముత్తయ్య, హీరాలాల్, లక్ష్మణ్, కౌసల్య అనురాధ, జంపయ్య, శేషు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

సరైన పాలన లేనందునే రాజకీయాల్లోకి వచ్చా..

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

- ఇందిరాపార్క్ వద్ద 'టీ-సేవ్' నిరుద్యోగ దీక్ష



నవతెలంగాణ - అడిక్‌మెట్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సరైన పాలన ప్రజలకు అందించడం లేదు కాబట్టి రాజకీయాల్లోకి వచ్చానని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ వద్ద 'టీ-సేవ్' నిరుద్యోగ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు ప్రొఫెసర్ కాశీం, ప్రజా గాయకుడు గద్దర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. నిరుద్యోగ దీక్షకు అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తన దీక్షను ఆపాలని విశ్వప్రయత్నాలు చేశారని.. అందులో భాగంగానే అరెస్టు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి మహిళలు అంటే లెక్కలేదని, మాజీ ముఖ్యమంత్రి భార్య విజయమ్మకు గౌరవం ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. పోలీసులను కేసీఆర్ పని మనుషుల్లాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. పోలీసులను అవమానపరచడం తన ఉద్దేశం కాదని.. వారు తన మీద పడుతుంటే సెల్ఫ్ డిఫెన్స్ కోసం తోయాల్సి వచ్చిందని తెలిపారు. అంతేకానీ కొట్టాలనే ఉద్దేశం తనకు లేదని వివరించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మొత్తం స్కాముల్లో కూరుకుపోయిందన్నారు. తండ్రి ప్రాజెక్టుల స్కాం.. కూతురు లిక్కర్ స్కాం.. సన్ పేపర్ స్కాంలకు పాల్పడ్డారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ కేసులో 19 మందిని మాత్రమే దోషులుగా చిత్రీకరించారన్నారు. పాత్రధారులను మాత్రమే పట్టుకుని సూత్రధారులను వదిలేశారని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ఐటీ శాఖ లోపాలు ఉన్నాయన్నారు. సీబీఐ విచారణ చేస్తే అవి బయటపడతాయని భయం పట్టుకుందన్నారు. కేటీఆర్‌ను కాపాడటంలో భాగంగానే సిట్ విచారణ సాగుతుందన్నారు. అసలు ప్రభుత్వ పరిధిలో వాడుతున్న కంప్యూటర్లకు అన్నిటికీ భద్రత సర్టిఫికెట్లు ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇక టీసేవ్ తరఫున సీఎం కేసీఆర్‌కు పది ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని పంపుతున్నామని.. దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ రాలేదని, విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలని చెప్పారు. 900కు పైగా ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉంటే పేదలకు ఏ విధంగా విద్య అందించగలమని ప్రశ్నించారు. వెంటనే టీఎస్‌పీఎస్సీ దోషులను కఠినంగా శిక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, వివిధ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం వైఎస్ వివేక హత్య జరగలేదు : వైఎస్ షర్మిల

ఆస్తి కోసం వైఎస్ వివేక హత్య జరగలేదని వైఎస్ షర్మిల అన్నారు. నిరుద్యోగ దీక్ష అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ.. తన చిన్నాన్న వివేకానందరెడ్డి పేరుపై గాని చిన్నమ్మ పేరుపై గాని ఎలాంటి ఆస్తులు లేవని తెలిపారు.

ఆస్తులన్నీ కూతురు వైఎస్ సునీత పేరు మీద వీలునామా రాశారని స్పష్టం చేశారు. ఉన్న చిన్నపాటి ఆస్తులను సునీత పిల్లలపై రాశారని చెప్పారు. వైఎస్ వివేకానంద రెడ్డి ప్రజల మనిషిని .. ఆయన గురించి కడప, పులివెందుల ప్రజానీకానికి బాగా తెలుసన్నారు.

వచ్చే ఐదు రోజులూ
తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- కొన్ని ప్రాంతాల్లో వడగండ్లు పడే అవకాశం
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో గురువారం కూడా గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయడంతో పాటు వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కూడా అక్కడక్కడా పడొచ్చని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ చేశారు. ఆరెంజ్ హెచ్చరికల జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నల్లగొండ, వికారాబాద్, మెదక్ జిల్లాలున్నాయి. ఆయా జిల్లాల్లో ఒకటెండ్రు ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా పడొచ్చని హెచ్చరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఈదురుగాలులు వీచాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా వడగండ్లు పడ్డాయి. ఐదు రోజుల కిందటితో పోలిస్తే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు నాలుగైదు డిగ్రీల మేర తగ్గాయి. రాష్ట్రమంతటా బుధవారం 40 డిగ్రీల లోపే నమోదయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 39.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. అదే జిల్లాలోని డిచ్‌పల్లిలో అత్యధిక వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల తేలికపాటివర్షం కురిసింది. రాబోయే 48 గంటల పాటు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముంది.

ప్రపంచ బెస్ట్ పర్యాటక గ్రామంగా భూదాన్ పోచంపల్లి

- లీజు నిబంధనలు పాటించని, బకాయిలు చెల్లించని
- సంస్థలపై చర్యలు తీసుకుంటాం
- రూ.100కోట్ల టర్నోవర్ అభినందనీయం
- సమీక్షాసమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రపంచ బెస్ట్ పర్యాటక గ్రామంగా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి గ్రామం ఎంపికైందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో బుధవారం ఉద్యోగులతో టూరిజం కార్పోరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎండీ మనోహర్‌తో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక రంగం రూ.100 కోట్ల టర్నోవర్‌ను సాధించిన సందర్భంగా కార్పొరేషన్ ఎండీ మనోహర్, ఉద్యోగులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అభివద్ధి పేరుతో లీజులు తీసుకుని నిబంధనలు పాటించని, బకాయిలు చెల్లించని సంస్థలపై తెలంగాణ వచ్చిన తర్వాత చర్యలు తీసుకున్నామని తెలిపారు. టూరిజం శాఖకు రావాల్సిన రూ.60కోట్లకుపైగా బకాయిలను వసూలు చేశామని అన్నారు. వేల కోట్ల విలువైన భూములను స్వాధీనం చేసుకుని పర్యాటకంగా అభివద్ధి చేయడానికి కషి చేస్తున్నామని చెప్పారు. సంస్థ అభివద్ధికి ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సూచనల మేరకు పర్యాటక రంగ అభివద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదని చెప్పారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు లభించిందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న పర్యాటక కేంద్రాలను వినియోగంలోకి తేవడానికి అధికారులు కషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో యునెస్కో గుర్తింపు పొందే అవకాశం ఉన్న ప్రదేశాలు చాలా ఉన్నాయని, వాటికి గుర్తింపు కోసం కషి చేస్తున్నామన్నారని వివరించారు. 20ఏండ్లుగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రదేశాలకు యునెస్కో గుర్తింపు లభించి ఉంటే ఎంతో అభివద్ధి జరిగేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు టూరిజం ప్రమోషన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యాటక ప్రదేశాలను పరిరక్షణకు కషి చేస్తున్నామని, పర్యాటక కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నామని చెప్పారు. దేశంలోనే బెస్ట్ టూరిజం ప్రాంతంగా తెలంగాణను అభివద్ధి చేస్తున్నామని చెప్పారు.

ప్రజలు ఓట్లేస్తే హీరోలు..లేకుంటే జీరోలు : బూర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలు ఓట్లేస్తే రాజకీయ నాయకులు పదవులతో హీరోలవుతారు..లేకుంటే జీరోలే అనే విషయాన్ని మంత్రి కేటీఆర్ గుర్తించుకోవాలని బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రోజులూ తమ చేతుల్లోనే అధికారం ఉంటుందనేది భ్రమేనని కేటీఆర్ గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే అభద్రతా భావంలోకి వెళ్లిపోయారన్నారు. అత్తసొమ్ము అల్లుడి దానం అన్నట్టుగా ఔరంగాబాద్ సభకు పెద్ద ఎత్తున యాడ్‌లు ఇచ్చారని విమర్శించారు. రాత్రికి రాత్రే జీవోలు తీసుకొచ్చి భూములు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్నది ఆత్మీయ సమ్మేళనాలు కాదనీ, అవి ఆత్మ వంచన సభలని విమర్శించారు. ఐటీ రంగంలో తెలంగాణనే నెంబర్ వన్ అని కేటీఆర్ చెప్పింది పచ్చి అబద్ధమన్నారు. నాలుగు లక్షల కోట్ల రూపాయల సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టుతో కర్నాటక ముందు వరుసలో ఉందనీ, కేవలం లక్ష కోట్ల రూపాయల ఎక్స్‌పోర్టుతో తెలంగాణ మూడో స్థానంలో ఉందని వివరించారు.





ఇటుకలు పడటంతో పసికందు మృతి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహెమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్‌లోని ఓం నగర్‌లో చిన్నారి మృతిచెందింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ భవనం పై నుంచి ఇటుకలు రేకుల ఇంటి మీద పడటంతో జేవన్విక అనే ఆరు నెలల పసికందుకు తగిలి చనిపోయింది. పాప మృతికి అక్రమ నిర్మాణమే కారణమని తండ్రి శ్రీకాంత్, తల్లి జగదేవి ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు కష్టం నేలపాలు

వడగండ్ల వర్షంతో పంట నష్టం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

అకాల.. వడగండ్ల వర్షం రైతులకు తీవ్ర వేదనను మిగిల్చాయి.. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వడ్లు, మామిడి రాలిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం కూడా వరదలో కొట్టుకుపోయింది. ఈదురు గాలులకు పట్టాలు లేచిపోయాయి. ఆరుగాలం కష్టం చేసి పంట పండిస్తే నోటి కాడికి వచ్చే సమయంలో నేలపాలైంది. దెబ్బతిన్న పంటలను బుధవారం అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. రైతులకు ధైర్యం చెప్పారు. కాగా, హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి ఇటుకలు పడి చిన్నారి మృతిచెందింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పంటలకు నష్టం వాటిల్లింది. మంగళవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పంటలు నేలవాలాయి. ఆదిలాబాద్ జిల్లాలో తొమ్మిది మండలాల్లో మొక్కజొన్న, జొన్న పంటలకు నష్టం వాటిల్లగా.. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలోనూ సిర్పూర్, కాగజ్‌నగర్ తదితర అన్ని మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. వరి పైరు వంగిపోయి వడ్లు రాలిపోయాయి. నిర్మల్ జిల్లాలోనూ మొక్కజొన్న, జొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లింది. కడెం మండలంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి పంటలను పరిశీలించారు. మంచిర్యాల జిల్లాలోనూ ఇదే స్థాయిలో పంట నష్టం జరిగింది. ఆయా జిల్లాల అధికార యంత్రాంగం నష్టపోయిన పంటలను పరిశీలించి అంచనా వేస్తోంది. నివేదికను ప్రభుత్వానికి పంపించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం రైతన్నకు తీవ్ర నష్టం చేసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 41,711 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఇటీవల కాలంలో ఇంత భారీ మొత్తంలో పంట నష్టం జరగడం ఇదే మొదటిసారి. ఒక్క కామారెడ్డి జిల్లాలోనే 31 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. ఇందులో 31,128 ఎకరాల్లో వరి పంట ఉంది. చేతికొచ్చిన పంట నీట మునగడంతో రైతన్న కన్నీరుమున్నీరవుతున్నాడు. నిజామాబాద్ జిల్లాలో 8 వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. ధాన్యం గింజలన్నీ నేలరాలాయి. తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తేనే రైతన్నకు కొంత ఊరట లభించనుంది. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కలెక్టర్ జితేశ్ వి పాటిల్, వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించారు. బాన్సువాడలో స్పీకర్ పోచారం, ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నరసన్నపల్లి, పొందుర్తిలో పరిశీలించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. సిద్దిపేట జిల్లాలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. మంత్రి రైతులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులను కాపాడుకుంటామని భరోసి కల్పించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తెలిపారు. మద్దూరు దూళ్మిట్ట మండలంలోని లద్నూరు రేబర్తి వల్లంపట్ల బైరాన్ పల్లి బెక్కల్ తోర్నాల దూళ్మిట్ట లింగాపూర్ గ్రామాలలో ఎంపీపీ బద్దిపడగ కష్టారెడ్డి తో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు. మద్దూరు మండలంలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోవడంతో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం పొలాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని కోరారు.

సంగారెడ్డి జిల్లాలో 15 మండలాల్లో వరి, జొన్న, మొక్కజొన్న, టమాటా, ఉల్లి, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 258 గ్రామాల్లో 4047.28 ఎకరాల్లో 33 శాతం పంట నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు గుర్తించారు. 3093 మంది రైతులకు రూ.4.04 కోట్ల పంట నష్టం మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపారు. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు జరి గిన పంట నష్టాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఐదు రోజులుగా సిద్దిపేట జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. వరి, జొన్న, మొక్కజొన్న పైర్లు నేలవాలాయి. పెద్దపెద్ద వడగండ్లు పడటంతో ధాన్యం నేలరాలింది. మెదక్‌లో భారీ వర్షం కురి సింది. సంగారెడ్డి జిల్లాలో మాత్రం ఈనెల మొదటి వారం నుంచే వర్షాలు పడుతున్నాయి. వరి, జొన్న, మొక్క జొన్న, టమాటా, ఉల్లి పంటలు దెబ్బతిన్నాయని అధికారులు గుర్తిం చారు. ముందుస్తుగా నష్టాన్ని అధికారులు అంచనా వేసి నష్టపరిహారం కోసం పంపారు. రోజూ వర్షాలు కురుస్తుం డటంతో ధాన్యం రాసులు తడుస్తున్నాయి. వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోతుందని రైతులు ఆందోళన చెందుతు న్నారు. సరిపడా తార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం రాసులు తడుస్తున్నాయి. గతంలో సీఎం ప్రకటిం చిన ఎకరా నికి రూ.10 వేల నష్టపరిహారం సంగారెడ్డి జిల్లాలోని 15 మండలాల రైతులకు మంజూరైందని కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు.

పువ్వాడ నాగేశ్వరరావును పరామర్శించిన తమ్మినేని, పోతినేని



నవతెలంగాణ-ఖమ్మం

ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావును సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శాసన సభ్యులుగా, సీపీఐ జాతీయ నాయకులుగా ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తుచేశారు. రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిస్థితులపై తమ్మినేనిని పువ్వాడ అడిగి తెలుసుకున్నారు. తిరిగి పూర్తి ఆరోగ్యంతో రాజకీయాలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. పువ్వాడ ఆరోగ్యం కుదుటపడడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిణామాలు, వామపక్షాల ఐక్యత, రాజకీయ అంశాలపై ఆయనతో చర్చించారు. ప్రస్తుత సమయంలో వామపక్షాల ఐక్యత ఎంతో అవసరం అని పువ్వాడ ఆకాంక్షించారు. వారి వెంట పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.



త్వరలోనే ఉప్పల్ స్కైవాక్

వంతెనకు శ్రీకారం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన స్కైవాక్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. త్వరలోనే ఈ స్కైవాక్ వంతెనను ప్రారంభిస్తున్నట్టు హెచ్ఎండీఏ ప్రకటించింది. ఈ స్కైవాక్‌ను రూ. 25 కోట్ల వ్యయంతో నిర్మించారు. దాదాపు 1,000 టన్నులకు పైగా స్టీల్‌ను వినియోగించి, అధునాతనంగా వంతెనను తీర్చిదిద్దారు. స్కైవాక్‌కు ఆరు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేశారు. నాగోల్ రోడ్డు, రామంతాపూర్ రోడ్డు, జీహెచ్ఎంసీ థీమ్ పార్క్, జీహెచ్ఎంసీ ఆఫీసు సమీపంలోని వరంగల్ బస్టాప్, ఉప్పల్ పోలీసు స్టేషన్, ఉప్పల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ప్రయాణీకుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్ తరాలను దష్టిలో ఉంచుకుని ఈ స్కైవాక్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్, పట్టణాభివద్ధి శాఖ మంత్రి కె. తారకరామారావు సూచనల మేరకు ఉప్పల్ స్కైవాక్ వంతెనను ఏర్పాటు చేసినట్టు తెలిపింది.

రైతులకు ఎకరానికి రూ.20వేలు చెల్లించాలి

- రైతు ఓట్లతో గద్దెనెక్కి.. గుండెల మీద తన్నారు
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి/రాజంపేట్

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా నరసన్నపల్లిలో, రాజంపేట్ మండలం పొందుర్తిలో నష్టపోయిన పంటలను బుధవారం పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట బీమా చేయకపోవడం చాలా దురదృష్టకరమని, ఏ రైతు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని సూచించారు. రైతుల పక్షాన పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని, అదేవిధంగా జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పంటలను పరిశీలించి పంట నష్టపోయిన ప్రతి రైతును కలిసి నివేదిక ఇవ్వాలని చెప్పారు.

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో శాసనసభలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నాయకుడు భట్టి విక్రమార్క, మండలి నాయకుడు జీవన్‌రెడ్డి పంట కొనుగోలుపై నిలదీస్తే చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని చెప్పారని, ఇప్పుడు కొనుగోలు చేయకపోవడం వల్ల రైతుల ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రం రైతుల ఆత్మహత్యలలో దేశంలో రెండో స్థానంలో ఉందని, తొమ్మిదేండ్లలో రైతులు ఏ ఒక్క రోజు కూడా సంతోషంగా లేరని అన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందే వరకు కాంగ్రెస్ నాయకులమంతా కలిసికట్టుగా చేస్తామని చెప్పారు. ఈ పర్యటనలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, కుంట లింగారెడ్డి, యాదవ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి,గణేష్ నాయక్,భీమ్ రెడ్డి, పండ్ల రాజు, గూడుగుల శ్రీను, కృష్ణారావు, చందు, సందీప్, ప్రవీణ్, నిఖిల్, శ్రీదర్ గుప్త తదితరులు ఉన్నారు.

మే 3 నుంచి సమ్మె : టీజూడా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపకారవేతనాలను 15 శాతం పెంపు ఈ ఏడాది జనవరి నుంచి వర్తింపజేయాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం టీజూడా అధ్యక్షులు డాక్టర్ కౌశిక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్నీలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్లు, సూపర్ స్పెషాలిటీ రెసిడెంట్లకు ఉపకారవేతనం పెండింగ్ ఉందని తెలిపారు. ఈ సమస్యను 15 నుంచి 20 రోజుల్లో పరిష్కరిస్తామని డీఎంఈ ఇచ్చిన హామీ మేరకు గతంలో సమ్మెను వాయిదా వేసిన విషయాన్ని గుర్తుచేశారు. మే 2 వరకు వేచి చూస్తామనీ, అప్పటికీ సమస్య పరిష్కరించకుంటే మే 3 నుంచి అత్యవసర సేవలు మినహా అన్ని సేవలను జూనియర్ డాక్టర్లు బహిష్కరించి సమ్మెకు వెళతామని హెచ్చరించారు.

పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకోండి

సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. యాసంగి సీజన్‌లోనే రైతులు రెండు సార్లు నష్టపోయారని తెలిపారు.

డార్విన్ సిద్ధాంతం తొలగింపును ఉపసంహరించుకోవాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాస్త్రీయ ఆలోచనలను అణచివేసే కుట్రలో భాగంగానే పాఠ్యాంశాల హేతుబద్ధీకరణలో భాగంగా పదో తరగతి సైన్స్ పుస్తకంలోని వారసత్వ పరిణామం అన్న పాఠం నుంచి జీవ పరిణామం అన్న భాగాన్ని ఎన్‌సీఈఆర్టీ తొలగించిందని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ విమర్శించింది. డార్విన్ సిద్ధాంతం తొలగింపును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి రామకృష్ణ, కార్యదర్శి నామాల ఆజాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని నింపడం కోసమే 12వ తరగతి చరిత్ర పుస్తకం నుంచి మొఘలాయిల పాలనకు సంబంధించిన పాఠాలను ఎన్‌సీఈఆర్టీ తొలగించిందని తెలిపారు. తాజాగా పదో తరగతి పుస్తకం నుంచి డార్విన్ ప్రతిపాదించిన శారీరక పరిణామ సిద్ధాంతాన్ని తీసివేసిందని పేర్కొన్నారు. వాస్తవాలను విద్యార్థులకు అందించే శారీరక పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ 1,800 మందికిపైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారని గుర్తు చేశారు. విజ్ఞానాన్ని దూరం చేసి అజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించే విధంగా పాఠ్యాంశాలను తొలగించడం సరైంది కాదని తెలిపారు. వాస్తవలను చెప్పే సైన్స్ పాఠ్యాంశాలను తొలగించి మూఢవిశ్వాసాలు, లేదా ఆర్‌ఎస్‌ఎస్ భావాలను పాఠ్యాంశాల్లో పెట్టడమంటే దేశాన్ని అబద్ధపు, అంధ దేశంగా మార్చడమేనని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మేడే పోస్టర్ ఆవిష్కరించిన ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో మేడే పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి ప్రవీణ్‌లు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత, పని గంటల తగ్గింపు కోసం మేడే స్ఫూర్తితో కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికవర్గం కనీస వేతనాల్లేక, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను కార్మికవర్గం ప్రతిఘటించాలని కోరారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలపై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పనివిధానం కోసం పోరాటం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు లింగంగౌడ్, రవీందర్, నల్లన్న, జయ, భారతి, లత, సావిత్రి, పుష్ప వెంకటేశ్‌గౌడ్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్లకు న్యాయం చేయాలి

- నేడు దేశవ్యాప్త నిరసనలకు ప్రజాసంఘాల పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షులు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ ఢిల్లీలో పోరాటం చేస్తున్న రెజ్లర్లకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా గురువారం నిరసనలు తెలుపనున్నట్టు ప్రకటించాయి. ఈ మేరకు ఆయా ప్రజా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాలడుగు భాస్కర్(సీఐటీయూ), టి.సాగర్(తెలంగాణ రైతుసంఘం), ఆర్.వెంకట్రాములు (వ్యవసాయ కార్మిక సంఘం), మల్లు లక్ష్మి(ఐద్వా), అనగంటి వెంకటేశ్(డీవైఎఫ్ఐ), టి.నాగరాజు(ఎస్ఎఫ్ఐ) బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షులతో పాటు కొందరు కోచ్‌లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ప్రముఖ మహిళా రెజ్లర్లు ఫిర్యాదు చేసినా కేంద్రం స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని వాపోయారు. 'బేటీ బచావో బేటీ పడావో' అంటూ సంబరాలు చేసుకుంటూనే, మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితుడైన బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. న్యాయవిచారణ కోరుతున్నామని రెజ్లర్లు చెబుతున్నా కేంద్ర పట్టించుకోకపోవడం సరిగాదని తెలిపారు. మల్లయోధుల ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ ఫలితాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దోషులను శిక్షించే వరకు తాము వెనక్కి తగ్గబోమని రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. నిందితులపై ఫోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెజ్లర్లకు సంఘీభావంగా గురువారం అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మేడే సందర్భంగా అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో మే ఒకటో తేదీన మేడే వేడుకలు జరుగుతాయని కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ల నేతలకు, ఉత్తమ యాజమాన్యాలకు మేడే అవార్డులు అందిస్తామని తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, ట్రేడ్ యూనియన్ల నాయకులు, పాల్గొంటారని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నమ్మరు

- ఎంపీ లింగయ్య యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్ని రైతు యాత్రలు చేసినా,, పాదయాత్రలు చేసినా కాంగ్రెస్, బీజేపీ నాయకులు నమ్మరని బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సజావుగా సాగుతున్న బీఆర్ఎస్ పాలనను అప్రదిష్టపాలు చేసేలా బండి సంజయ్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. జైలులో చిప్పకూడు తిన్న రేవంత్ రెడ్డి కూడా సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ లేదని కొట్టిపారే శారు. ప్రధాని కూర్చి ఖాళీ లేదని అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అయ్య కుర్చీ కాదని స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ ఒక పిరికి ప్రధాని అనీ, మోడీ, అమిత్‌షాలు అదానీ ఏజెంట్లు అని విమర్శించారు. మునుగోడు ఫలితమే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి రానుందని జోస్యం చెప్పారు.

విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె విరమణ

ఎంఐఎం ఎమ్మెల్యే బలాలా మధ్యవర్తిత్వం

- టెర్మినేట్ అయిన 200 మందిని పదిరోజుల్లో తిరిగి తీసుకుంటామని యాజమాన్యం హామీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు సమ్మెను విరమించారు. ఎంఐఎం ఎమ్మెల్యే (మలక్‌పేట) మహ్మద్ బలాలా మధ్యవర్తిత్వంలో సమ్మెలో పాల్గొన్న హెచ్-82 యూనియన్, ఇత్తేహద్ యూనియన్ నాయకులు టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డితో చర్చలు జరిపారు. ఎలాంటి షరతులు లేకుండా సమ్మెను విరమిస్తున్నట్టు ఎమ్మెల్యే బలాలా, హెచ్-82 యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిలు, ఇత్తెహాద్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నందీశ్వర్ ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ, ఆపార్టీ శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ హామీ ఇచ్చారనీ, అందువల్ల సమ్మెను విరమిస్తున్నట్టు తెలిపారు. సమ్మెలో పాల్గొన్న 200 మంది ఆర్టిజన్ల టెర్మినేట్ ఉత్తర్వులను పదిరోజుల్లో వెనక్కి తీసుకుంటామని సీఎమ్‌డీలు హామీ ఇచ్చారని తెలిపారు. హెచ్-82 యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టిజెన్లు కేవలం ఒక్కరోజు మాత్రమే సమ్మె చేశారు. ఏప్రిల్ 15వ తేదీనే టీఎస్‌పీఈజేఏసీ నేతృత్వంలో ఏడుశాతం ఫిట్‌మెంట్, ఇతర డిమాండ్లను పరిష్కరించుకుంటూ కార్మికశాఖ కమిషనర్ సమక్షంలో విద్యుత్ సంస్థల యాజమాన్యాలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందంలో ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ హెచ్-82, ఇత్తెహాద్ యూనియన్లు ఈనెల 25 నుంచి సమ్మెకు పిలుపునిచ్చాయి. దీన్ని తీవ్రంగా పరిగణించిన యాజమాన్యం, ప్రభుత్వం సమ్మెలో పాల్గొన్న 200 మంది ఆర్టిజన్లతో పాటు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల్ని కూడా ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో సమ్మెపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఎట్టకేలకు సమ్మెలో మరో భాగస్వామిగా ఉన్న ఇత్తెహాద్ యూనియన్ ఎంఐఎం నేతల జోక్యంతో సమ్మెను విరమించుకుంటున్నట్టు ప్రకటన చేసింది. అయితే ఈ సమ్మె సందర్భంగా ఆర్టిజన్ల డిమాండ్లు ఏవీ పరిష్కారం కాలేదు. కేవలం ఉద్యోగాల నుంచి తొలగింపునకు గురైన ఆర్టిజన్లను పది రోజుల్లో తిరిగి విధుల్లోకి తీసుకుంటామనే ఏకైక హామీని మాత్రమే యాజమాన్యం ఇచ్చింది. బుధవారం విద్యుత్ సంస్థల్లోని ఆర్టిజన్ కార్మికులు వందశాతం విధులకు హాజరైనట్టు సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు తెలిపారు.

సీఎంఆర్ ఇవ్వడంలో సమస్యలేంటీ?

- 15 రోజుల్లోగా ఇవ్వవల్సిందే
- పౌర సరఫరాల సంస్థ చైర్మెన్ సర్దార్ రవీందర్‌సింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైస్ మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సేకరణలో మరింత కఠినంగా వ్యవహరించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మెన్ సర్దార్ రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో అదే స్థాయిలో సీఎంఆర్ సేకరణలో కూడా ప్రదర్శించాలని సూచించారు. బుధవారం పౌర సరఫరాల భవన్‌లో సంస్థ ఎండీ అనిల్‌కుమార్‌తో కలసి 2019-20లో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంఆర్ అధికంగా పెండింగ్‌లో ఉన్న వనపర్తి, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, ములుగు, నాగర్‌కర్నూల్ జిల్లాల డీఎస్ఓలు, డీఎంలు డిఫాల్ట్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ సీఎంఆర్‌లో జాప్యంతో వడ్డీ భారం పెరుగుతున్నదని తెలిపారు. సీఎంఆర్ అప్పగించడంలో మీకున్న సమస్యలేంటి, 90 మిల్లర్లకు లేని ఇబ్బంది మీకే ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్‌తో పాటు కొత్తగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో గణనీయంగా ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు పెరిగాయని చెప్పారు. ఒక తెలంగాణ మినహా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా రాష్ట్రంలో పండిన పంటలో పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదన్నారు. గతంలో మిల్లర్లు రైస్ మిల్లును నడపలేక రేకులు అమ్ముకునే స్థితి నుంచి సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో కొత్తగా రైస్ మిల్లును ఏర్పాటుచేసే స్థాయికి చేరుకున్నారని గుర్తుచేశారు.

2019-20లో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు 15 రోజుల్లోగా బకాయి పడిన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఆయా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. మిల్లర్ల నుంచి సీఎంఆర్ తీసుకునే సమయంలో నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ రాజారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని

- తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా షకీలారెడ్డి
- పార్టీ కమిటీలోకి మరో నలుగురు



నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖ రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో ముగ్గురికి నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. అలాగే తెలుగు మహిళా విభాగానికి కొత్త అధ్యక్షురాలిని నియమించారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని(కూకట్‌పల్లి నియోజకవర్గం), రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుధాకర్ నాయుడు (కొల్లాపూర్ నియోజకవర్గం), రాష్ట్ర కార్యదర్శిగా బి.విఠల్ (బాన్సువాడ నియోజకవర్గం)కు అవకాశం కల్పించారు. తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా షకీలారెడ్డి (ఖైరతాబాద్ నియోజకవర్గం), జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా కరాటే రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ రాష్ట్ర రాష్ట్ర కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది.

పంట నష్టంపై సీఎం స్పందించాలి

- టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టం లెక్కలను సక్రమంగా తీసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మార్చి నెలలో అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 2,28,250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు ప్రభుత్వం చెప్పిందని అన్నారు. వీటిలో 1,29,446 ఎకరాల్లో మొక్కజొన్న, 72,709 ఎకరాల్లో వరి, 8865 ఎకరాల్లో మామిడి పంటలు దెబ్బతిన్నాయని పేర్కొందని చెప్పారు. పంట నష్టం జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటించిన సందర్భంలో ప్రతీ ఎకరానికి పరిహారం- నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలతోపాటు, కౌలు రైతులకు పరిహారం వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు మేలు చేకూర్చేందుకు 2015 నాటి ప్రకతి వైపరీత్యాలకు సంబంధించిన జీవోను సవరించి మేలు చేస్తామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. వెంటనే సీఎం హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కాగా ప్రభుత్వం 33శాతం మించి పంట నష్టపోయిన రైతులకే పరిహారం ఇస్తామని ప్రకటించడం సరికాదన్నారు. నష్టం 1.51లక్షల ఎకరాల్లో జరిగితే, 1,30,890 మంది రైతులే నష్టపోయారని తేల్చడం అన్యాయమని వ్యాఖ్యానించారు. 33శాతం పంట నష్టం నిబంధన పెట్టడంతో రూ.150కోట్ల పరిహారాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా : కౌన్సిలర్ సునీల్



నవతెలంగాణ-తుర్కయాంజల్

తనపై నమ్మకముంచి తనను గెలిపించిన ప్రజలకు జవాబుదారీ తనంగా వార్డు అభివృద్ధికి కషి చేస్తానని తుర్కయాంజల్ మున్సిపాల్టీ 18 వ వార్డు కౌన్సిలర్ టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. బుధవారం భావానిపురం కాలనీలో రూ. 10 లక్షల వ్యయంతో నూతన అంతర్గత మురుగు కాలువ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహకారంతో వార్డ్‌ను దశలవారీగా అభివద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు రామయ్య , సుధాకర్, రమేష్, రాజు, రవి, ప్రభాకర్ , భరత్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జలమయమైన కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీ భరత్ బెంజ్ సమీపంలో ఇదివరకు ఉన్న ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు జరగడంతో వర్షపు నీరు నిలవడంతో సమాచారం అందుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ సందర్శించారు. వెంటనే జీహెచ్ఎంసీ సిబ్బందితో వర్షపు నీరు వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్నది వర్షాకాలం అని.. దష్టిలో పెట్టుకుని.. మళ్ళీ ఇలాంటి సమస్యలు పునరావతం అవ్వకుండా.. వర్షపు నీరు వెళ్ళే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ యుగంలో ఉరుకులు పరుగులు

- ఆరోగ్యంపై నిర్లక్ష్యం
- జలమండలిలో ఆరోగ్య శిబిరాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైటెక్‌యుగంలో ఉరుకులు పరుగుల జీవితా లతో నగరవాసులు నిత్యం బిజీబిజీగా గడుపు తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతీ రోజు టెన్షన్ టెన్షన్‌తో జీవిస్తున్నారు. ప్రతీరోజు బిజీగా గడిపే ఉద్యోగులు సైతం ఆరోగ్యంపై సరైన శ్రద్ధపెట్టక పోవడంతో దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలకు గురవుతున్నారు. సమస్యను గుర్తించిన జలమండలి ఎండీ దానకిషోర్ ఉద్యోగుల కోసం సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.జలమండలిలో పనిచేసే ఉద్యోగుల కోసం గతేడాది ఏర్పాటు చేసిన వైద్యశిబిరానికి విశేషస్పందన లభిం చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాదికిగాను వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించగా శనివారం వరకు కొనసాగనున్నాయి. ప్రధాన కార్యాలయంతోపాటు ఎస్.ఆర్.నగర్, గోషామహల్, మారేడ్‌పల్లి, పటాన్‌చెరు కార్యాలయాల్లో ఆయా తేదీల్లో మొత్తం 24 రోజులపాటు వైద్య శిబిరాలు కొనసాగనున్నాయి.

21 రకాల పరీక్షలు

ఈ వైద్యశిబిరాలల్లో సీబీపీ, ఈసీజీ, 2డీ ఈకో, టీఎంటీ, చెస్ట్ ఎక్స్ రే వంటి వాటితో కలిపి మొత్తం 21 రకాల పరీక్షలు చేస్తారు. ఇవన్నీ రఫునల్ ఇన్సురెన్స్ బ్రోకింగ్ అండ్ రిస్క్ మేనేజ్ మెంట్, హెల్త్ ఇం డియా టీపీటీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

వివిధ సర్కిల్ కార్యాలయాల్లో ఈ ఆరోగ్య శిబిరాలు జలమండలి కార్యాలయాల్లో వివిధ దశల్లో నిర్వహిస్తారు. నేటి నుంచి శనివారం వరకు బోర్డు ప్రధాన కార్యాలయంలో, వచ్చే నెల 3 నుంచి 6 వరకు ఎస్.ఆర్.నగర్ లోని సర్కిల్ కార్యాలయంలో, 10 నుంచి 13 వరకు గోషామహల్ డిస్పెన్సరీలో, 17 నుంచి 20 వరకు మారేడు పల్లి డివిజన్ ఆఫీసు లో, 24 - 27 వ తేదీ వరకు పటాన్‌చెరు జలమం డలి కార్యాలయంలో శిబిరాలు నిర్వహించి ఉద్యోగుల కోసం పరీక్షలు చేస్తారు. ఈ సమయంలో అందుబాటులో లేని వారి కోసం తిరిగి మే 31 నుంచి జూన్ 3 వ తేదీ వరకు బోర్డు ఆఫీసులో నిర్వహిస్తారు.

ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలి: ఎండీ దానకిషోర్

విధులతోపాటు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుం డా శ్రద్ధపెట్టాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని ఎండీ దానకిశోర్ అన్నారు. ఉద్యోగుల క్షేమం కోసం ఏటా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, రాంచంద్రారెడ్డి, నర్సింగ్ రావు, జనరల్ సెక్రటరీ జయరాజు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సమస్యను కలెక్టర్‌కు నివేదించేందుకు కౌన్సిల్ ఆమోదం

- మేయర్ బుచ్చి రెడ్డి అధ్యక్షతన బోడుప్పల్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు బోడుప్పల్ కార్పొరేషన్ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. బుధవారం మేయర్ సామల బుచ్చి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో కార్పొరేషన్ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.సుమారు 47 అంశాలకు సమావేశం ఆమోదం తెలపడంతో పాటు, 03 టేబుల్ ఏజెండా అంశాలకు ఆమోద ముద్రవేశారు. ఇందులో సిబ్బంది జీత భత్యాలు, పారిశుధ్య వాహనాల నిర్వహణ, కుక్కలకు ఆపరేషన్లు. ఎయిర్ టెక్, బకెట్ మెషిన్ ఎంగేజ్ చేయడం, నూతనంగా ట్రాక్టర్లు (5), ఆటో(1) జేసీబీ (1) లు కొనుగోలు డంపింగ్ యార్డ్ నుంచి చెత్త తరలింపు కోసం చెల్లించాల్సిన బిల్లులు, రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయుట వంటి అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశానికి ముందు వక్ఫ్ బోర్డు బాధితుల జాక్ ప్రతినిధులు బోడుప్పల్లో తాము ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డు సమస్యపై సమావేశంలో తీర్మానం చేయాలని మేయర్ బుచ్చిరెడ్డికి, కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్. కమిషనర్ అల్లూరి వాణిరెడ్డితో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మేయర్ తనపై దురుసుగా ప్రవర్తించాడన్న మహిళా కార్పొరేటర్

తన డివిజన్లో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని అడిగినందుకు తనను మేయర్ బుచ్చిరెడ్డి బెదిరించడంతో పాటు దురుసుగా ప్రవర్తించారని 15 వ డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపిన అభివృద్ధి పనుల నిధులను ఎజెండాలో లేకుండా మేయర్ అడ్డుకుని పక్కన పెట్టే అధికారం ఆయనకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కావాలనే తన డివిజన్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దీనిపై త్వరలోనే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని వారు తెలిపారు.

సమస్యను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదు

- ఆర్టిజన్ కీసర డివిజన్ సెక్రెటరీ విజయ్ కుమార్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఆర్టిజన్ కార్మికుల సమస్యను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని ఆర్టిజన్ కీసర డివిజన్ సెక్రెటరీ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మైసమ్మ గుట్ట ఆలయంలో బుధవారం ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెను జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా నిరావధిక సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆర్టిజన్ కార్మికులు సమ్మెలో ఉంటే ఉద్యోగాల నుండి తొలగించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే ఇప్పటి వరకు 200 మంది కార్మికులను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆర్టిజన్ కార్మికుల స్టాండింగ్ ఆర్డర్స్‌ను రద్దు చేసి ఏపీ ఎస్‌సీబీ సర్వీసు రూల్స్ అమలు చేయాలని, కార్మికుల విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ ఇవ్వాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల రూరల్ పర్సనల్ పే బేసిక్‌లు కలుపుతూ 50 శాతం పీఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కీసర డివిజన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మరో 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో టీఏవైఎల్ ధర తగ్గింపు



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రయాణికుల ఆదరణ కోసం మరో అడుగు ముందుకు వేసింది ఆర్టీసీ. గురువారం(నేటి) నుంచి టీఏవైఎల్ 24 గంటలు నడిచే ఒక్క రోజు పాస్ ధరను తగ్గించినట్టు డిపో మేనేజర్ రఘు తెలిపారు. ఇప్పటివరకు 100 రూపాయలు ఉన్న దాని ధరను రూ. 90కు తగ్గించినట్టు చెప్పారు. అలాగే 60 సంవత్సరం లు పైబడిన వారికి 80 రూపాయలకే అందించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశం 15-06-2023 వరకు ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే బలాల సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-సంతోష్‌నగర్

అభివృద్ధికి బాటలు వేస్తూ కోట్లాది రూపాయలను వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. సైదాబాద్ డివిజన్ గ్రీన్ ల్యాండ్ కాలనీ పరిధిలోని రహదారిపై సీసీ రోడ్డు శంకుస్థాపన పనులను వారు బుధవారం ప్రారంభించారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేయగా అధికారుల, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కషి చేస్తానని, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కాలనీ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, స్థానిక ప్రజలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ హాల్‌లోకి దూసుకెళ్లిన ప్రతిపక్ష పార్టీల నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్

వక్ఫ్ బోర్డు భూమి బాధితులకు న్యాయం చేయాలంటూ బుధవారం బోడుప్పల్ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు కౌన్సిల్ హాల్ లోకి దూసుకువెళ్లారు. దీంతో అవాక్కైన కార్పొరేషన్ అధికారులు నాయకులకు సర్ది చేప్పే ప్రయత్నాలు చేసినా వినక పోవడంతో కౌన్సిల్ హాల్‌లో ఉన్న కార్పొరేటర్లు కలుగజేసుకుని ఆందోళన చేస్తున్న నాయకులకు సర్ది చెప్పి బయటకు పంపించారు. అనంతరం అధికారులు స్థానిక మేడిపల్లి పీఎస్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న నేతలను బయటకు పంపించారు. కార్పొరేషన్ మేయర్, కమిషనర్ కు వినతిపత్రం అందించిన ఆందోళన కారులు వక్ఫ్ భూములలో రిజర్వేషన్లు, నిర్మాణాలను ఆపకుండా కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరారు.

కౌన్సిల్ హాల్ లోకి నేతల ఎంట్రీ ఏలా సాధ్యం?

సాధారణంగా కౌన్సిల్ సమావేశం జరిగే సమయంలో పాలక మండలి సభ్యులు, సంబంధిత అధికారులు తప్ప ఇతరులకు ప్రవేశం లేదు.....2019 పురపాలక చట్టం ప్రకారం కౌన్సిల్ హాల్ లోకి మీడియాకు కూడా అనుమతి లేకుండా చట్టంలో పొందుపరిచారు. అలాంటిది ఆందోళన కారులు తమ డిమాండ్ల సాధన కోసం ఏకంగా కౌన్సిల్ సమావేశం జరుగుతున్న హాల్ లోకి ప్రవేశించి ఆందోళన చేసే వరకు వచ్చారంటే కార్పొరేషన్ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

కార్మికురాలి మృతికి సీఐటీయూ నాయకుల సంతాపం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్ కేసర్ మండలం చౌదరిగుడ గ్రామపంచాయతీ కార్మికురాలు ఎనుతుల శోభ అకాల మరణం పట్ల సీఐటీయూ జిల్లా నేతలు చింతల యాదయ్య ఎన్ సబిత లు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. బుధవారం మండలంలోని చౌదరిగూడలో శోభ మతదేహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీలో ఆమె అనేక సేవలు చేశారని చెప్పారు పంచాయతీ కార్మికులు చనిపోతే కనీసం వారికి ప్రమాద బీమా లేదన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. శోభ కుటుంబం రోడ్డున పడిందని.. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు ఎండలు విపరితంగా కొడుతున్నాయి కాబట్టి గ్రామపంచాయతీ కార్మికులకు ఒక పూట పని ఉదయం 11గంటల వరకేఉండే విధంగా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సీఐటీయూ నాయకులు చంద్రమౌళి, ఆర్ నరసింహ, యాదమ్మ, కనకరాజు, లక్ష్మణ్, లక్ష్మీ చంద్రకళ మైసమ్మ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు చేయూత అందరి బాధ్యత



నవతెలంగాణ-సంతోష్‌నగర్

దివ్యాంగులకు చేయూత నివ్వడం ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా భావించాలని కార్పొరేటర్ ఎండి సైపుద్దీన్ షఫీ అన్నారు. ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు బుధవారం డివి జన్ పరిధిలోని పీస్ కాలనీ కార్యాలయం వద్ద దివ్యాంగుల ఉచిత బస్ పాస్‌లను లబ్దదారులకు కార్పొరేటర్ నాయకులతో కలిసి అందించారు. దివ్యాంగులు సిటీ బస్‌పాస్‌తో జీహెచ్ఎంసీ పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా, తెలంగాణ నుంచి నడిచే అన్ని ఆర్టీసీ సర్వీసుల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని, అంధులు, మానసిక దివ్యాంగులతో పాటు మరో సంరక్షకుడికి కూడా రాయితీ వర్తిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం యాక్టివ్ సభ్యులు, నాయకులు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి చేసిన ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ, కె.నాగలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని బోరబండ బంజారానగర్‌లో మహిళపై కత్తితో దాడి చేసిన సురేష్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ, కె.నాగలక్ష్మిలు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో గత కొంతకాలంగా సురేష్ ఆ యువతిని వేధిస్తున్నాడని, ఆమె పట్టించుకోకపోవడంతో దాడి చేసి హత్యాప్రయత్నం చేసినట్టు వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారని తెలిపారు. ప్రేమ పేరుతో యువతులను వేధించడం వారిపై దాడులు చేయడం నిత్యకృత్యమయ్యాయని ఇటువంటి దాడులకు పాల్పడుతున్న నేరస్తులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మహిళల రక్షణకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, షీ టీంలను మరింత పెంచాలని,పోలీసులు వారిపై వద్దకు వచ్చిన కేసులపై తక్షణం స్పందించి మహిళలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని అన్నారు. బాధిత మహిళకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ఆమెకు తగిన వైద్య సౌకర్యాలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పూలే అంబేద్కర్ జన జాతర జయప్రదం చేయాలి

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

పూలే, అంబేద్కర్ జన జాతర విజయవంతం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. పూలే అంబేద్కర్ జన జాతర మహాసభ ఈ నెల 29న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా జన జాతర జయప్రదానికై రౌండ్ టేబుల్ సమావేశం సౌత్ జిల్లా ఆలంఖుస్ మీరి భవన్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి యం. బాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం. ధర్మానాయక్ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. పూలే, అంబేద్కర్ గురించి సామాజిక న్యాయ సాధనకు వీరు చేసిన కృషి అమోఘమన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి శశికళ, డివైఎఫ్ఐ నాయకులు వి.రమ్ కుమార్, శ్రీను నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం బి.రఘు, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, వెంకటేష్ నాయకులు, టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం మీనా, శ్రావణ్ కుమార్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

- కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్‌లో మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా వర్షపు నీళ్లు రోడ్లపై చేరి ఇబ్బందికరంగా మారిందని కాలనీవాసులు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి సమాచారం ఇవ్వగా.. ఈ మేరకు కార్పొరేటర్ జీహెచ్ఎంసీ డీఈ దామోదర్ రావుతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. కాలనీలోని రోడ్లు, డ్రయినేజీ పైప్ లైన్, ఓపెన్ నాలాలో నుంచి వర్షపు నీరు పోయే విధంగా సంబంధిత సిబ్బందితో చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంను దష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వారి విధి నిర్వహణలో భాగంగా ప్రజల ఆవేదనను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, రాంగోపాల్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తా

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

హయాత్ నగర్ శివం హిల్స్ కాలనీ రోడ్ నెం.14 మన్సూరాబాద్ డివిజన్‌లో నూతన భూగర్భ డ్రయినేజీ పనుల కోసం రూ. 13 లక్షలు మంజూరు కాగా డ్రయినేజీ పైపులు కాలనీకి వచ్చిన నేపథ్యంలో కాలనీ వాసులతో కలిసి ఆ ప్రాంతాన్ని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా పనులు ఆలస్యం అయ్యాయని, మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభించి నూతన భూ గర్భ డ్రయినేజీ వ్యవస్థను అందుబాటులోకి తెస్తానని తెలిపారు. తొందరగా పనులు పూర్తి చేయాలని గుత్తేదా రులకు, సంబంధిత అధికారులకు తెలియజేస్తానని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారంగానే సమస్యలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కాలనీ సంక్షేమ సభ్యులు సత్యనారాయణ, రఘు నాథ్,రాధ కష్ణ రెడ్డి, మోహన్ రెడ్డి, నాయకులు యాదగిరి యాదవ్, నవీన్ షా, పారంద సాయి పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యలను పరిష్కరించండి

- నందిహిల్స్ కాలనీవాసులు



నవతెలంగాణ-మీర్ పేట్

మీర్ పేట్ కార్పొరేషన్ 9వ డివిజన్ పరిధిలోని నందీ హిల్స్ కాలనీలోని మంచినీరు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలని నందిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాల్వ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నందీహిల్స్ కాలనీలో రోడ్డు నెంబర్ 2 నుంచి 8వరకు మంచినీటి పైపులైన్ గ్రామ పంచాయతీ సమయంలో ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రస్తుతం జనాభా పెరిగి సరిపడా మంచినీళ్లు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లు సైతం సరిగ్గ లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణానికి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మంచినీటి సరఫరా పెంచి కొత్తగా పైపులైన్లు, రోడ్ల నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. స్పందించిన మంత్రి నిధుల కేటాయింపు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యదర్శి ఎరువా జైపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సూదిని రాంరెడ్డి, కార్య నిర్వాక కార్యదర్శి ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్ గుప్తా, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈద్ మిలాప్ సంతోషంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ప్రజలందరూ ఈద్ మిలాప్ సంతోషంగా జరుపుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషరత్ అల్లాహ్ పేర్కొన్నారు. యాకూత్ పురా నియోజకవర్గం డివిజన్ పరిధిలోని మొఘల్ పురా కార్యాలయంలో ఈద్ మిలాప్ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీజ్, ఉపాధ్యక్షులు ఖాజా షోయబ్ అలీ, వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రహీమ్, జార్జ్ జోసెఫ్, నేహా, డెబ్రా, మజీద్, సర్వర్, అన్వర్, మక్దూమ్ పటేల్, హబీబ్, నాయకులు అభిమానులు పండుగలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఫౌండర్ నీరజ్ సింగ్ నాయకులతో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

పాలు, పూలు అమ్మే.. మంత్రి మల్లారెడ్డి ఇంతెదిగాడా..

- తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-ఘట్కేసర్

'పాలమ్మిన, పూలమ్మిన, కష్టపడ్డ, సక్సెస్ అయినా' అని మైకుల ముందు ఊదరగొట్టే మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలోని కార్పొరేషన్ల అభివృద్ధి, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్, వక్ఫ్ బోర్డ్ భూముల సమస్యలు వంటి కష్టాలను తీర్చడంలో ఎంత వరకు సక్సెస్ అయ్యారో తెలియజేయాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ఘట్కేసర్ మండలం చౌదరిగుడా ప్రతాప్ సింగారం గ్రామాలలో బుధవారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏమి చేశాడో, ఏమి చేస్తాడో మాట్లాడకుండా తన సొంత డబ్బా కొట్టుకుంటుంటే నియోజకవర్గ ప్రజలు మంత్రి మల్లారెడ్డి తీరును చూస్తూ నవ్వుకుంటున్నారే తప్పా ఆయన నియోజకవర్గానికి ఏదో చేస్తారనే నమ్మకం ప్రజలెవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పొన్నం తరుణ్ గౌడ్,ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్,ఘట్కేసర్ మండల్ వర్కింగ్ అధ్యక్షులు బాబు రావ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రే మహేష్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,ఘట్కేసర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్,ప్రతాప్ సింగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి కష్ణ,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ కాప్రాలోని సాకేత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లోని కంటివెలుగు శిబిరాన్ని బుధవారం సందర్శించి తనిఖీ చేశారు. లబ్దిదారులను చైతన్యవంతం చేయడం, సమీకరించడంతోపాటు స్క్రీనింగ్ నాణ్యతను కూడా మెరుగుపరచాలని వైద్యాధికారి ,సిబ్బందిని వారు ఆదేశించారు.

నవతెలంగాణ-కాప్రా

ఎల్బీనగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా

- కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రామ్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎల్బీనగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎల్బీనగర్‌లో గెలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ధీమా వ్యక్తం చేశారు. బి.యన్ రెడ్డి డివిజన్ ఎస్‌కేడీ నగర్, హరిహరాపురం కాలనీలో బి.యన్.రెడ్డి డివిజన్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడోయాత్రలో ముఖ్య అతిథిగా మల్ రెడ్డి రామ్ రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ రఘువీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఏ కాలనీలో చూసినా గతంలో మల్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇంకేమి కనబడటం లేదన్నారు. మాటలు చెప్పే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తూ మభ్యపె డుతున్నాడన్నారు. 118 జీవో ద్వారా ఎంతమందికి ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీ స్థలాలు ఉన్నవారికి రిజిస్ట్రేషన్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిలిచాడని ఆరోపించారు. కార్యక్రమంలో గణేష్ రెడ్డి, వినయ్ పటేల్, శివ కుమార్, బోడ రాజశేఖర్, రమేష్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కిషోర్ గౌడ్, సురేందర్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, శ్యామ్ చరణ్ పాల్గొన్నారు.

కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ

- కార్పొరేటర్ చిత్రసుబ్రమణ్యం



నవతెలంగాణ-జవహర్ నగర్

కంటి వెలుగు తోనే అంధత్వ నివారణ అని, అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కార్పొరేటర్ చిత్రసుబ్రమణ్యం అన్నారు. బుధవారం కార్పొరేషన్ లోని 17వ డివిజన్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తున్నదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ మనసున్న మహరాజు అని చెప్పారు. డాక్టర్లు, ఆశాకార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలి'



నవతెలంగాణ-సంతోష్‌నగర్

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ సర్వర్లకు గ్రాట్యుటీపైన సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షురాలు ఎం మీనా, ఎస్ కిషన్, ఎం బాలు నాయక్ అన్నారు. ఈ మేరకు సీడీపీఓకు వారు వినతి పత్రం అందజేశారు. దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ సమస్యపైన ఏప్రిల్ 2022న సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా చారిత్రాత్మక తీర్పులు ప్రకటించి ఒక సంవత్సరం పూర్తి అవుతుందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాన్ని అమత కాలంగా జరుపుకుంటున్న వేళ, మన పిల్లల్లో సగం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. గ్రాట్యూటీ పైన సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, ఐసీడీఎస్ పటిష్టత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుడి కుటుంబానికి కార్పొరేటర్ పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడకు చెందిన సుదగాని వేణు గౌడ్,శ్రీకాంత్ గౌడ్ తల్లి సుదగాని యశోద దశదిన కర్మకు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాయకులు శివ కుమార్ గౌడ్ ,బాల్ రెడ్డి ,కనక రాజ్ గౌడ్ ,శ్రీకాంత్ యాదవ్ ,మహేష్ గౌడ్ , సజన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక కాప్రా కీసర మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో వేసవి ఉచిత శిక్షణ శిబిరం స్థానిక ఆక్స్‌ఫర్డ్ మోడల్ హై స్కూల్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్‌చే ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉండవలసిన ముఖ్యమైన లక్షణాలైనా వినడం, చదవడం, రాయటం తద్వార సరైన విధానాన్ని నిర్ణయించుకునే అంశాలపై ప్రయోగాత్మకంగా క్లాస్సు బోధించారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, కాప్రా మండల ఉపాధ్యక్షులు జెన్నీ, శివ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమాచారి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తరితగతిన పరిష్కరిస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. బుధవారం బేగంపేట డివిజన్‌లోని దేవిడిలో 27 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే బస్తీలో ఉన్న సీవరేజ్, వాటర్ సమస్యలను పరిష్కరించినట్టు మంత్రి చెప్పారు. బస్తీలో అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం ప్రభు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రావు, శ్రీహరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన షాప్‌లను వచ్చే నెల 4 వ తేదీన ప్రారంభించనున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మంత్రి వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఆలయ ఈఓ అన్నపూర్ణ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నూతనంగా ఎంపికైన ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ఆలయం వద్ద చిరు వ్యాపారాలు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారని, వారికే ఆ షాప్‌లను ఎలాంటి అద్దె లేకుండా ఉచితంగానే కేటాయించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా నూతనంగా నియమించిన ఆలయ నూతన పాలకవర్గం మే 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అనేక దేవాలయాలను ఎంతో అభివద్ధి చేయడం జరిగిందని చెప్పారు. బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని కూడా ఎంతో అభివద్ధి చేశామన్నారు. ప్రతీ ఆదివారం, మంగళవారం, శుక్రవారం వంటి ప్రత్యేక దినాలలో 50 వేల మంది వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారని వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. పర్యవేక్షణ నిమిత్తం ఆలయం లోపల, ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆలయానికి వచ్చే అన్ని రహదారులను ఎంతో అద్భుతంగా అభివద్ధి చేసినట్టు పేర్కొన్నారు. భక్తులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఎవరు వ్యవహరించినా సహించేది లేదని స్పష్టం చేశారు. అమ్మవారి మొక్కులు తీర్చుకొనే క్రమంలో అనేకమంది అమ్మవారికి కోళ్లు, గొర్రెలు, మేకలను బలి ఇస్తారని అన్నారు. ఆలయ కమిటీ సూచించిన ధరల ప్రకారమే భక్తుల నుండి చార్జీలను వసూలు చేయాలని, అదనంగా వసూలు చేస్తే తక్షణమే వారి కాంట్రాక్టు ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నూతన కమిటీ సభ్యులు కూడా ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షణ జరపాలని, ఆలయ అభివద్ధికి కషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నూతన కమిటీ సభ్యులు కూతురు నరసింహా, ఉప్పల యాదగిరి, సుబ్బారావు, సుబ్బరాజు, సరాఫ్ సంతోష్, రాజారెడ్డి, గౌతమ్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, ప్రభు గౌడ్, అనీల్ కుమార్, సురేష్ గౌడ్, యాదగిరి ఉన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందడానికి బీజేపీ చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం సీపీఐ ఆధ్యర్యంలో కీసరలో జరిగిన ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనుషులు మధ్య మత విద్వేషాలు సృష్టించి దేశంలో అశాంతిని కొనసాగిస్తున్నారని విమర్శించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముస్లింల రిజర్వేషన్‌లను ఎత్తివేస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు అవుతున్నా ఉద్యోగాలు కల్పించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. దళితులు, బీసీలు, మైనార్టీలు, అట్టడుగు పేదల పైన దాడులు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బంధు రైతు రుణ మాఫీ బాగుందని కానీ రుణ మాఫీ లక్ష వరకు దశల వారిగా కాకుండా ఒకే దఫా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సి.పి.ఐ రాష్ట్ర కారదర్శివర్గ సభులు ఎన్ బాలమల్లేష్ ప్రసంగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, పార్టీ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి శంకర్ గౌడ్ , సీపీఐ కీసర మండల కార్యదర్శి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

త్వరలో కుట్టు శిక్షణా కేంద్రాలు



బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు ఒకటో వార్డులోని పెద్ద తోకట్ట బస్తీలో కుట్టు శిక్షణ కేంద్రం త్వరలో ప్రారంభమవుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. కుట్టు శిక్షణ కేంద్రానికి సంబంధించి అవసరమైన నాలుగు కుట్టు మిషన్లను బుధవారం ఆయన బస్తీ వాసులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రోజున బస్తీని సందర్శించగా బస్తీ వాసులు కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారన్నారు. వారి కోరిక మేరకు కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కుట్టులో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా ట్రైనర్‌ను నియమిస్తామన్నారు. తన మనవడు రిషిత్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసంతి, భాగ్య, స్వరూప, వందన, ఆండాలమ్మ ఉమలతో పాటు బస్తీ అధ్యక్షుడు బాబురావు, శ్రీనివాస్, సతీష్, నవీన్ ,ముఖేశ్ యాదవ్,శశిధర్,విఠల్, వర,లడ్డు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థిని చదువుకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమ కారురాలు వేముల లత – ప్రభాకర్‌గౌడ్ కుమార్తె వేముల సహన భాష్యం స్కూల్ లో ఐదో తరగతి చదువుతోంది. ఆమె చదువుకు బీఎల్ బుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్, నేమురి మహేష్ గౌడ్, బొడిగే రాజు, బాలరాజు,గోలి శ్రీనివాస్, బీ స్వామి, లక్ష్మణ్, లక్ష్మి నారాయణ,చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ కాలనీ జమ్మిగడ్డకు చెందిన జే శ్రీహరి (45) అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు గోలి శ్రీనివాస్, బీ స్వామి, లక్ష్మణ్, కందుల లక్ష్మి నారాయణ, శోభారాణి, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి

- మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-నాచారం

మేడే ఉత్సవాల సందర్భంగా టీఎస్‌బీటీయూ, బీఆర్‌టీయూ కార్మిక సంఘాల రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతి రావు ఆధ్వర్యంలో రూపొందించిన మేడే ఉత్సవాల వాల్ స్టర్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కుల దినోత్సవం మేడే అని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులకు కట్టుబడి పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి పి నారాయణ, ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, బీఆర్ఎస్ నాయకుడు కుంటి కష్ణ, తెలంగాణ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర నాయకుడు మారుతి ప్రసాద్, సాయికుమార్, అశోక్, రమేష్ పాల్గొన్నారు

ఇంటింటికి సీపీఐ కార్యాక్రమం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

బీజేపీ పరిపాలనలో ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేసి సంపన్నులకు రాయితీలు ఇచ్చి పేదలపై అనేక భారాలు మోపారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ విమర్శించారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమం హెచ్‌బీ కాలనీలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. ఎస్. బోస్ మాట్లాడుతూ బీజేపీ హటావ్-దేశ్ కో బచావ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరం చేస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని తద్వారా ఉద్యోగ ఉపాధి రంగాలను ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల మల్లేష్, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ నియోజకవర్గ స్టీరింగ్ కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, సత్య ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించే వరకు సమ్మె కొనసాగిస్తాం'



నవతెలంగాణ-కాప్రా

విద్యుత్ సంస్థల్లో పనిచేసే ఆర్టిజన్ కార్మికుల ధర్నా రెండవ రోజు కొనసాగుతుంది, సైనిక్‌పురి డివిజన్ పరిధిలో ఆర్టిజన్ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పర్మనెంట్ ఉద్యోగులుగా చేస్తామని చెప్పినప్పటికి యాజమాన్యం ఇప్పటికీ పర్మనెంట్ ఉద్యోగులు గా గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని అన్నారు. అర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేస్తూ ఏ.పి.ఎస్.ఇ.బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. విద్యార్హతలు బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, రూరల్ పర్సనల్ పే బేసిక్ లో కలుపుతూ 50 శాతం పీఆర్సి అమలు చెయ్యాలని, ఐడి నంబర్ కలిగిన కార్మికులందరినీ ఆర్టిజన్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాగా గత రాత్రి ఈదురు గాలులతో వర్షం కురిసి కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయగా తమ వద్ద కార్మికులు ధర్నా లో ఉన్నారని కావున సరఫరా పునరుద్ధరించడానికి సమయం పడుతుందని తెలిపడంతో కరెంట్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

పట్టావచ్చే...ఆనందం తెచ్చే

- 6వ డివిజన్ లో పట్టాలను పంపిణి చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్ నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీవో 58 పేదల్లో జీవితాంతం ఆనందం నింపిందని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. బుధవారం కార్పొరేషన్ లోని కార్పొరేటర్ ఆఫీస్ వద్ద 6వ డివజన్ లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆక్రమిత భూముల్లో గుడిసెలు,ఇండ్లు నిర్మించుకుని ఎలాంటి ఆధారం లేకుండా దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు అందజేసి భరోసా కల్పించిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేతల పభుత్వమ న్నారు. మాజీ వార్డ్ సభ్యురాలు పల్లపు ఉపేంద్ర, కళావతి, మహిళా అధ్యక్షురాలు జన లక్ష్మి, మురళి మైనారిటీ సెల్ అధ్యక్షులు సాహెబ్, రవీందర్ గౌడ్, చంద్ర మౌళి, కొండయ్య, రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-నాచారం

ఆటో డ్రైవర్లకు అండగా ఉంటానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ ఆటో మోటార్ రవాణా రంగం రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య సహకారంతో పీర్జాదిగూడ ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ భార్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో సమస్యతో హాస్పిటల్‌లో వైద్య సేవలు పొందింది. ఆటో డ్రైవర్ వెంకటేష్‌కు బీఆర్‌టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారయ్య సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 60 వేల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందించి ఆర్థిక మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడెం బస్తీ ధవాఖానను కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ ధవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకొచ్చారని అన్నారు. బస్తీ ధవాఖానాలలో వసతులు, వైద్య సిబ్బంది వివరాలను, ప్రజలకు అందిస్తున్న వైద్య వివరాలను అడిగి తెలుసు కున్నారు. బస్తీ దవాఖానాలలో పేదప్రజలకు 57 రకాల వైద్య 150 రకాల మందులు స్వల్ప ఆరోగ్య చికిత్సలు, టీకాలు, వైద్య పరమైన కౌన్సిలింగ్ పేద ప్రజలకు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. బస్తి దవాఖానలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భావన, శైలజ, అశ్విని, స్థానిక నాయకులు భూసాని రఘు, శ్రావణ్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'అర్హులైన పేదలందరికీ పట్టాలిపిస్తాం'



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇప్పిస్తామని చీర్యాల సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు.బుధవారం చీర్యాల గ్రామ పంచాయతీ ఆవరణ లో గ్రామసభ నిర్వహించారు.సర్పంచ్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో పలు అంశాలను చర్చిం చారు. గ్రామంలో గతంలో పేదలకు పట్టాలు ఇచ్చారని ,వారికి పొజిషన్ ఇవ్వలేదని పలువురు మహిళలు గ్రామసభ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామంలో ఇండ్లు లేని పేదలను గుర్తించి వారికి ఇండ్ల పట్టాలు వచ్చేలా మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకుపోయి త్వరలో సమస్య పరిష్కరిస్తానని గ్రామస్తులకు సర్పంచ్ హామీ ఇచ్చారు.గ్రామంలో లో వోల్టేజ్ ,ఆర్టీసీ ,మంచి నీటి సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఉప సర్పంచ్ తిరుమల్ రెడ్డి ,వార్డు సభ్యులు ,గ్రామస్తులు బొడ శ్రీనివాస్ ,బక్కని కుమార్ , కోలా బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య కేసులో నిందితులకు రిమాండ్

నవతెలంగాణ-జవహర్ నగర్

గృహిణి ఆత్మహత్య కేసులో నిందితులను జవహర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండకు తరలించారు. జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ సాయిచంద్రకాలనీలో నివాసముంటున్న దున్న జ్యోతిని భర్త, అత్తమామలు వేధించడంతో ఈ నెల 24న ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విదితమే. నిందితులైన ఏ1 దున్న శ్రీనుబాబు, ఏ2 దున్న ఈశ్వరమ్మ, ఏ3 దున్న రాంచంద్రరావులను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని జవహర్ నగర్ సీఐ సీతారాం తెలిపారు.

రూ.90కే రోజంతా సిటీ బస్సుల్లో ప్రయాణం

- మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం టీ-6 టిక్కెట్
- దోస్తుల కోసం ఎఫ్-24

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


గ్రేటర్ హైదరాబాద్‌లో ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో రూ.90 కే రోజంతా ప్రయాణించే టీ-24 టిక్కెట్‌ను టీఎస్‌ఆర్టీసీ ప్రవేశపెట్టింది. గతంలో ఈ టిక్కెట్ ధర రూ.120 ఉండేది. దాన్ని రూ.100కు తగ్గించారు. ఇప్పుడు అదే టిక్కెట్‌ను రూ.90కి మరింత తగ్గించారు. ఈ టిక్కెట్ తీసుకునే ప్రయాణీకులు 24 గంటలపాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు. ఇదే టిక్కెట్‌ను సీనియర్ సిటిజన్లకు రూ.80కే అందిస్తారు. 60 ఏండ్లు పైబడిన వారు టికెట్ తీసుకునే సమయంలో వయసు ధ్రువీకరణ కోసం తమ ఆధార్ కార్డ్‌ను బస్ కండక్టర్లకు విధిగా చూపించాలి. ఈ ధరలు గురువారం నుంచి అమల్లోకి వస్తాయి. ఇప్పటికే ప్రతిరోజు దాదాపు 25వేల టీ-24 టికెట్లు అమ్ముడుపోతున్నాయని టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. అన్ని బస్సుల్లో కండక్టర్ల వద్ద ఈ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

రూ.50కే టీ-6

మహిళలు, సీనియర్ సిటీజన్ల కోసం టీ-6 టికెట్‌ను ఇటీవల టీఎస్‌ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. కండక్టర్ వద్ద ఈ టిక్కెట్‌ను కొనుగోలు చేస్తే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణించవచ్చు.

దోస్తుల కోసం ఎఫ్-24

కుటుంబ సభ్యులు, స్నేహితుల సౌకర్యార్థం ఎఫ్-24 టికెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.300 కండక్టర్‌కు చెల్లించి ఈ టిక్కెట్ తీసుకోవాలి. దీనిపై నలుగురు వ్యక్తులు 24 గంటల పాటు ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో ప్రయాణించవచ్చు. ప్రయాణీకులు తమకు అనుకూలంగా టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను కొనుగోలు చేసి ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని చైర్మెన్, ఎండీ కాంక్షించారు.



అంతర్జాతీయ శబ్ద దినోత్సవ వేడుకలను బుధవారం పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, టీఏఎస్ఎల్‌పీఏ, యూఏసీఏ కింద ట్రాఫిక్ శబ్దం నుంచి వారి వినికిడిని రక్షించడానికి ట్రాఫిక్ పోలీసులకు ఇయర్ ప్లగ్‌లను పంపిణీ చేస్తూ యువతతో కలిసి పంజాగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు, కానిస్టేబుల్స్ టీఏఎస్ఎల్‌పీఏ అధ్యక్షుడు డాక్టర్ నాగేందర్,డాక్టర్ ప్రేమనాథ్, డాక్టర్ రాజేంద్ర కుమార్ పోరిక,డాక్టర్ నేహా,డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ఎస్ఎంఎస్ రెడ్డి,డాక్టర్ గంగా రాజు,డాక్టర్ ప్రమోద్,డాక్టర్ యూసుఫుద్దీన్ , జూనియర్ డాక్టర్లు పాల్గొని పంజాగుట్ట ప్రధాన కూడలి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళుతూ అవగాహన కల్పించారు. -బంజారాహిల్స్

సోంప్రకాష్‌కు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం నుంచి సోంప్రకాష్ డాక్టరేట్ సాధించారు. రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మ పర్యవేక్షణలో" భారత దేశంలో పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత: జాతీయ పెన్షన్ వ్యవస్థ పై అధ్యయనం " అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సోంప్రకాష్ సమర్పించిన గ్రంధాన్ని ఐదుగురు సభ్యుల బృందం పరిశీలించి పీహెచ్డీకి ఎంపిక చేసింది. ఈ మేరకు హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. సిద్దిపేట పట్టణానికి చెందిన సోంప్రకాష్ గతంలో సెట్, యూజీసీ నెట్, ప్రతిష్టాత్మక జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అర్హత సాధించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో సైతం రీసెర్చ్ ఆర్టికల్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనను ఓయూ కామర్స్ విభాగం అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు అభినందించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని మహనీయుల చౌరస్తా దగ్గర సూర్యకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె కుమారుడు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్.సి.రోహిన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తమ తల్లి లేకున్నా ఆమె నేర్పిన సేవా గుణాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు జె.అశోక్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి డాన్ రాజు, డివిజన్ ఆర్గనైజర్ సెక్రెటరీ నాగార్జున, గుంజల ఆంజనేయులు, కురుమయ్య, పార్వతి, కవిత, రాధ, సులోచన, ప్రవీణ్, శివ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక భయం వద్దు

- కుక్కల నిరవారణకు ప్రత్యేక కార్యాచరణ
- హై లెవెల్ కమిటీ సిఫార్సుపై నిర్ణయాలు
- వాడవాడలో అవగాహనా కార్యాక్రమాలు
- నగరవాసులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

కొద్దిరోజుల క్రితం గ్రేటర్ హైదరాబాద్ పరిధిల్లో చోటుచేసుకున్న కుక్కల దాడులు సంచలనం రేపాయి. చిన్నారులపై దాడులు చేయడంతో నగరవాసులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం సైతం సీరియస్‌గా స్పందించింది. ఈ క్రమంలో కుక్కల నిరవారణ కోసం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించడం, హై లెవెల్ కమిటీ వేయడం, ఆ కమిటీ నివేదికలు సమర్పించడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో కుక్కల బెడదను నియంత్రించడం, కుక్కకాటు ఘటనలను నిరోధించడంపై అధికారులు దృష్టి సారించారు. గతంలో మేయర్ అధ్యక్షత ఏర్పాటైన హై లెవెల్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు యానిమల్ వెల్ఫేర్ బోర్డు మార్గ దర్శకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా కుక్కకాటు ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడం, వీధి కుక్కల బెడదను నియంత్రణ కోసం పటిష్ట చర్యలు జీహెచ్ఎంసీ చేపట్టింది. ఈ క్రమంలో మానవ వనరులను ఏర్పాటు, కుక్కలను పట్టుకునే వాహనాల, వీధి కుక్కల స్టెరిలైజేషన్ పెంచడంతో పాటుగా అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు.

రాత్రి షిఫ్టుల్లో సైతం..

ఉదయంతోపాటు రాత్రి పూట కూడా కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 'డాగ్ క్యాచింగ్ స్క్వాడ్" ఉన్న వాహనానికి పేరును ఇక నుంచి జీహెచ్ఎంసీ డాగ్ బర్త్ కంట్రోల్ యూనిట్"గా మార్చారు. ఈ వాహనం పై



అవగాహన కోసం స్టెరిలైజ్ చేసిన కుక్క (చెవి నోచ్డ్) ఫోటోలను ఉంచారు. ప్రస్తుతం ఉన్న జంతు సంరక్షణ కేంద్రాల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు పెంచనున్నారు. చార్మినార్, శేరిలింగంపల్లి జోన్లలో జంతు సంరక్షణ కేంద్రాల సత్వర ఏర్పాటు, ఏబీసీ సంఖ్యను పెంచనున్నారు. ఎక్కువ సంఖ్యలో స్టెరిలైజ్ చేయని కుక్కలను రాత్రి షిఫ్టులో పట్టుకునేందుకు నిర్ణయించారు. వేసవిలో వీధి కుక్కలకు నీరు అందించడం కోసం పెద్ద ఎత్తున నీటి కొలనులను ఏర్పాటు చేయనున్నారు. ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, హాస్టళ్లు, నాన్ వెజ్ ఆహార వ్యర్థాలను పారవేయకుండా ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించని 4001 షాపులకు హోటళ్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు.

మరింత పటిష్టం

స్టెరిలైజేషన్‌లను పెంచడానికి ఇప్పటికే ఉన్న 16 ప్రైవేట్ పశువైద్యులకు అదనంగా 8 మంది ప్రైవేట్ పశువైద్యులను నియమించనున్నారు. ప్రస్తుతం ఉన్న 30 కుక్కలను పట్టుకునే వాహనాల సంఖ్యను 20కి పెంచి అందుకు అనుగుణంగా సిబ్బంది నియామకం చేయనున్నారు. వాహనాలు, డ్రైవర్లు, 60 డాగ్ క్యాచర్‌లు అదనంగా ఏర్పాటు చేసి, రాత్రి షిఫ్టులలో పని చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రమాదాల భారిన పడకుండా అవగాహన

నగరవాసులు కుక్కుకాటుకు గురికాకుండా అన్ని ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎన్జీవోలు, ఏడబ్లుఓలు, వాలంటీర్లు, జంతు సంరక్షణ కార్యకర్తలు, ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులను రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, స్లమ్ లెవెల్ ఫెడరేషన్‌లతో పాటు పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించనున్నారు. దీంతోపాటు షార్ట్ ఫిల్మ్ వీడియో కాంటెస్ట్, ఫిల్మ్ యాడ్స్, టీవీలలో స్లైడ్ షోలు థియేటర్లలో సినిమా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే 1111 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్లమ్ లెవెల్ ఫెడరేషన్‌లకు, 1066 పాఠశాలలో గల 2,28,614 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రేబిస్ లక్షణాలున్న వాటికి పరీక్షలు

ప్రస్తుతం ఉన్న జోనల్ స్థాయి ఏబీసీ మానిటరింగ్ కమిటీల్లో ప్రజాప్రతినిధులను చేర్చుకుని, రేబిస్ లక్షణాలు ఉన్న అనుమానిత కుక్కలను పరీక్షించేందుకు ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. కుక్కల పెంపకం సంస్థలును, పెట్ షాపులను తనిఖీ చేయనున్నారు.

పేదలు నివసించే స్థలంలో పార్కు స్థలం బోర్డు ఏర్పాటుకు యత్నం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్, డ్రగ్స్ కంట్రోల్ ఆఫీస్ ఎదురుగా గల స్థలంలో 50 ఏండ్లుగా సర్వే నెంబర్ 45లో రెండెకరాల స్థలం ఉంది. అందులో ఎకరంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వారికి నవాబు పట్టాలు ఇచ్చాడనీ, అదే స్థలంలో రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నామని అక్కడ నివసిస్తున్న వారు తెలిపారు. అయితే మంగళవారం అందులో కొంత పార్కు స్థలం ఉందనీ, అది ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేయడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 19 టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ భార్గవి తమ సిబ్బందితో వెళ్లి అక్కడ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. వెంటనే అక్కడ నివసిస్తున్న పేదవారు ఇది తమ సొంత స్థలం అనీ, నవాబు ఇచ్చాడనీ, బోర్డు ఏర్పాటు చేయడానికి వీల్లేదని అడ్డుకున్నారు. వెంటనే అధికారులు ఎస్సార్ నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సైదులుకు విషయం తెలపగా ఆయన అక్కడకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. మీ వద్ద ఉన్న పేపర్లు తీసుకుని పోలీస్ స్టేషన్‌కు రావాలనీ, మీరు హక్కుదారులైతే ఈ స్థలంలో మీరే ఉండవచ్చనీ, అప్పటివరకు బోర్డు ఏర్పాటు చేయడానికి అడ్డుపడవద్దని వారికి నచ్చజెప్పారు. టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ మీ వద్ద ఉన్న పేపర్లు తీసుకుని ఆఫీసుకు వచ్చి కలవాలనీ, మీ నివాసానికి ఎలాంటి ఆటంకం కలిగించమనీ, 2010లో ఇక్కడ పార్కు స్థలం ఉనట్టు తమ రికార్డులలో ఉన్నందున బోర్డు ఏర్పాటు చేశామని వివరించారు.

పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని తిలక్‌నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే నల్లకుంట కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో రకాల సేవలు చేస్తున్నారనీ, అందులో వారి ఆరోగ్య సంరక్షణ కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పుడు బస్తీ ప్రజలకు ఇంటికి దగ్గరలోనే వైద్య సేవలు లభిస్తాయన్నారు. బస్తీ దవాఖానలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇక్కడ ఓపీ, ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులు, బాలింతలకు పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్త హీనత, షుగర్, బీపీ, క్యాన్సర్ పరీక్షలు, ఇతర ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరిరక్షణ-అవగాహన-చైతన్యం వంటి



57 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అవసరమైన అత్యవసర సమస్యలకు రెఫరల్ హాస్పిటల్స్‌గా ఉండే సీహెచ్‌సీలు, ఇతర ప్రభుత్వ దవాఖానాలకు ఇక్కడి సిబ్బంది రెఫర్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి పటేల్, నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్, అడ్వకేట్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి ఆటంకంగా మత రాజకీయాలు



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నరసింహ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హైదరాబాద్ అభివృద్ధికి మత రాజకీయాలు ఆటంకంగా మారాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ అన్నారు. ' బీజేపీ హటావో దేశ్ బచావో' అనే నినాదంతో బుధవారం నగరంలోని పలు ప్రాంతాలు, ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటి.నరసింహ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామనీ, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించిందనీ, కానీ కేవలం గుజరాత్‌లోని నగరాల అభివృద్ధికి మాత్రమే నిధులు కేటాయిస్తూ హైదరాబాద్‌లోని పాతబస్తీ పట్ల వివక్ష చూపుతుందన్నారు. విద్య, అభివృద్ధి పరంగా అవకాశాలు కల్పిస్తే తమ రాజకీయాలు చెల్లవని గ్రహించిన బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఉద్దేశపూర్వకంగానే దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే ఎంతో కాలంగా ప్రజలు అడుగు తున్న మెట్రో రైలు నిర్మాణ పనులు జరగకుండా మత సంబంధించిన కట్టడాలను సాకుగా చూపి ఆపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు మతపంమైన రాజకీయ ఆలోచనలకు దూరంగా ఉంటేనే ఈ ప్రాంతానికి శ్రేయస్కారమనీ, లేదంటే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 40 ఏండ్లుగా ఈ రెండు రాజకీయ పార్టీలు ప్రజలను ప్రధానంగా యువతను రెచ్చగొట్టి ప్రయోజనాలు పొందుతున్నాయన్నారు. పాత నగర అభివృద్ధి కోసం సీపీఐ ఇప్పటికే అనేక పోరాటాలను నిర్వహించిందనీ, భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, మత రాజకీయాలను దూరం కొడుతూ అభివృద్ధికి బాటలు వేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.మల్లేష్, నాయకులు మహమ్మద్ సలీం, షరీఫ్, ఇమ్రాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజినీర్, జూనియర్ లైన్‌మెన్ పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన ఒకేరోజు 4 పరీక్షలను నిర్వహించడం సరికాదనీ, పరీక్షల తేదీలను మార్చాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. ఒకే రోజు సివిల్ కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజినీరింగ్ (ఏఈ), జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) పరీక్షలను నిర్వహించడం సరికాదన్నారు. ఒకే రోజు 4 పరీక్షలు రాయడానికి అర్హత ఉన్న వారు ఒక్క పరీక్షకు మాత్రమే హాజరు కాగలుగుతాడని తెలిపారు. పరీక్షల తేదిలను మార్చి.. వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ కోసం పరీక్షలను నిర్వహించే వివిధ బోర్డులు సమన్వయం లేకుండా అధికారులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ పరీక్షలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వివిధ బోర్డులు సమన్వయ లోపంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని పరీక్షలకు నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ పరీక్షల తేదీలను మార్చాలని కోరారు.

ఆశ్రిత కమ్యూనిటీ కేర్‌లో బస్తీ ఆణిముత్యాలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశ్రిత కమ్యూనిటీ కేర్ ఆధ్వర్యంలో విద్యను ఆపేవేసిన విద్యార్థులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్య ప్రాముఖ్యతను తెలియజేసి ఈ పోటీ సమాజంలో వారు నిలదొక్కుకోవాలనీ, వారిలోని నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుందని ఆశ్రిత రెయిన్ బో కమ్యూనిటీ కేర్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ వి.పర్వతాలు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆశ్రిత కమ్యూనిటీ కేర్ ఎల్లవేళలా విద్యార్థులకు అండగా ఉంటూ వారి విద్య అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా 5 మంది చిన్నారులు విద్యను ఆఫ్ చేసి తల్లిదండ్రులకు తోడుగా చెత్త కాగితాలను ఏరుతూ ఉండేవారనీ, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఓపెన్ టెన్త్ పరీక్ష గురించి తెలియజేసి పరీక్ష ఫీజును కట్టి ఓపెన్ టెన్త్ ఎగ్జామ్స్ ఆ విద్యార్థులు జువెనైల్ హోంనందు పరీక్షలు రాస్తున్నారన్నారు. బస్తీవాసులు, తల్లిదండ్రులు మా చిన్నారులు పదవతరగతి పరీక్షలు రాయడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆశ్రిత కమ్యూనిటీ కేర్ బస్తీల్లోని చిన్నారులను గుర్తించి వారిలోని నైపుణ్యాలను వెలికితీసి నిరంతరం బస్తీ చిన్నారుల భవిష్యత్తు కోసం కృషి చేస్తామని తెలిపారు.

ఇటుకలు మీద పడి పసికందు మృతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లిహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్, కార్మికనగర్‌లోని ఓం నగర్‌లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భవనం పై నుంచి ఇటుకలు కింద ఉన్న రేకుల ఇంటి మీద పడటంతో ఉయ్యాల లో ఉన్న ఆరు నెలల పసికందు చనిపోయింది. శ్రీకాంత్, జగదేవి కూతురు జేవన్విక మృతికి అనుమతి లేని అక్రమ నిర్మాణమే కారమని తల్లిదండ్రులు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు యూసుఫ్‌గూడ మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకులు అండదండలతో జోరుగా సాగుతున్నాయని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చర్యలు తీసుకోవాలని చనిపోయిన పాప తండ్రి శ్రీకాంత్ కోరారు. భవన యజమాని అరుణ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలనీ, చిన్నారి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు, అలాగే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

కలర్ ఇంటీరియర్ డిజైనింగ్ స్టోర్ ప్రారంభం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఇండియాలోనే మొట్టమొదటి కలర్ ఇంటీరియర్ డిజైనింగ్ స్టోర్‌ను జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 80లో విశాలవంతమైన బిల్డింగ్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లతికా కోస్ల ఫౌండర్, డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందిన హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో ధనవంతులు నివసించే ప్రాంతంలో తమ ఫ్రీడమ్ ట్రీ ఇంటీరియర్ డిజైన్ ఫర్నీచర్ స్టూడియోను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 2010లో ఫ్రీడమ్ ట్రీ హోమ్ రిటైల్ ఉత్పత్తులను ప్రారంభించారు. వారి వినియోగదారులకు కావాల్సిన విధంగా, వారి ఇంటి వద్దనే నిపుణులైన తమ పని వారితో నాణ్యత గల మెటీరియల్‌ను తయారుచేసి అందిస్తామని చెప్పారు. ఫ్రీడమ్ ట్రీ డైరెక్టర్ లతిక, గతంలో (యూఎస్ఏ) అమెరికాలోని కలర్ మార్కెటింగ్ గ్రూప్ బోర్డ్ మెంబర్‌గా పని చేశారు. అనంతరం బిజినెస్ హెడ్ విసాబ్ కోసల మాట్లాడుతూ, తాను డిజైన్ అక్వైరింగ్‌లో అమెరికాలో చదివి



వివిధ దేశాల్లో మార్కెటింగ్ అనుభవం కలిగి ఉండి, హైదరాబాదులోనే ఫ్రీడమ్ ట్రీ ఇంటీరియల్ ఫర్నీచర్ స్టూడియోకు మార్కెటింగ్ హెడ్‌గా ఉన్నానని తెలిపారు. నాణ్యత గల మెటీరియల్‌లో ఇంటీరియల్ డిజైనింగ్ చేయటంలో ఎంతో అనుభవం కలిగి ఉన్నామని తెలిపారు.

సెంటినరీ ఫైలన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం సెంటినరీ నూతన ఫైలన్ నిర్మాణంకు ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మీ నారాయణతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.70 లక్షలతో నిర్మాణం చేయనున్న ఈ ఫైలన్ మూడు నెలల్లో పూర్తి కానున్నది. ఎకరం స్థలంలో గార్డెనింగ్‌తో ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో ఓయూ అధికారులు ప్రొ.గోపాల్ నాయక్, నిర్మాణ సంస్థ ఈఈ ఎండీ షఫీ, డీఈ సంజీవ్, అధ్యాపకులు ప్రొ. రాములు, శ్రీరాములు, అప్పారావు, శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు.



ఘనంగా 'తాల్ ' సంబురాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



లండన్‌లో ఉండి తెలుగు సంస్కృతి సంప్రదాయాలు పరిఢవిల్లేలా చేయడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు డబ్బింగ్ కళాకారుడు సాయి కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఎవరు ఏ హోదాలో ఉన్నప్పటికీ మూలాలు మరచిపోకుండా తెలుగు వారంతా ఒక్కటే అని చాటి చెప్పడం స్ఫూర్తినిచ్చిందని అభినందించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో సతవిస్ పట్టిదార్ సెంటర్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో సాయి కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. లండన్‌లో తెలుగు భాష సంస్కృతి పరిరక్షణకు తాల్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని అభినందించారు. తన 50 ఏండ్ల సినీ జీవన ప్రస్థానాన్ని సాయి కుమార్ చెబుతూ తనకిష్టమైన కొన్ని డైలాగ్‌లు చెప్పి కేరింతలు కొట్టించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రఘురామ్ పిల్లారిశెట్టిని తాల్ జీవన సాఫల్య పురస్కారంతో సన్మానించారు. ఈ వేడుకలో లండన్ హై కమిషన్ ఆఫ్ ఇండియా మినిస్టర్ దీపక్ చౌదరి, పర్వతారోహకుడు అన్మిష్ వర్మ, తాల్ అధ్యక్షురాలు భారతి కందుకూరి, ఉపాధ్యక్షులు రాజేష్ తోలేటి, ట్రస్టీలు గిరిధర్ పుట్లూరు, అనిత నోముల, తదితరులు పాల్గొన్నారు. ఉగాది కోసం మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన నృత్యాలను చిన్నారులు, వారి తల్లిదండ్రులు ప్రదర్శించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు హారిక నారాయణన్, అరుణ్ కౌండిన్య సినీ సంగీత విభావరి ఉర్రూతలూగించింది. యాంకర్ శ్యామల, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, ఆర్ జె శ్రీవల్లి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

రాంరెడ్డినగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బుధవారం రాంరెడ్డినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటిలో మునగకుండా ఓపెన్ నాళాలు, వరద నీటి కాలువలలో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ముంపు ప్రాంతాలు మునగకుండా అన్ని కాలువలను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలన్నీ తిరుగుతూ ప్రజలను అడిగి తెలుసుకుని కాలువలను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ నాగమణి, ఏఈ సాయి కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, రామ్ రెడ్డి నగర్ కమిటీ సభ్యులు బత్తుల నాగరాజు, సిద్దిరాజు పాల్గొన్నారు.

వరదనీటి సమస్య ఏర్పడకుండా చర్యలు



నవతెలంగాణ-అడిక్‌మెట్

గాంధీనగర్ డివిజన్‌లోని బస్తీల్లో వరద నీటి సమస్య ఏర్పడకుండా తగిన చర్యలు చేపడతామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి అశోక్ నగర్ నాలా పరివాహక ప్రాంతాలైన అరుంధతి నగర్, సబర్మతి నగర్ బస్తీలో బుధవారం కార్పొరేటర్ పర్యటించారు. అక్కడి ప్రజలను సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని వరదనీటి సమస్య ఏర్పడకుండా తగిన చర్యలు చేపడతామన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్, ఓబీసీ మోర్చా ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఉమేష్, జి.డి.రాజు, ప్రశాంత్, డేవిడ్, సతీష్, బస్తీవాసులు, స్వామి దాస్, చిప్స్ రాజు, ఎల్లయ్య, వెంకటమ్మ, బాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీపీ, షుగర్ మందులు పంపిణీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రోగులకుకు బీపీ, షుగర్, థైరాయిడ్ మందులను ఉచితంగా అందిస్తున్నామని పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ మల్లీశ్వరి అన్నారు. బుధవారం క్లస్టర్ పరిధిలోని బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మందులను అందించి అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా రోగులందరికీ ఇంటింటికీ వెళ్లి తమ ఆరోగ్య సిబ్బంది మందులను రోగులకు ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్, పీహెచ్ఎన్ నాగేశ్వరి, ఏఎన్ఎంలు వందన,



సునీత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే, అంబేద్కర్ కృషి అమోఘం : ధర్మానాయక్

నవతెలంగాణ-ధూల్‌పేట్

సామాజిక న్యాయ సాధన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ అన్నారు. పూలే అంబేద్కర్ జన జాతర జయప్రదాని కోసం పార్టీ సౌత్ జిల్లా ఆలం ఖున్ద్ మీరి భవన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మానాయక్ మాట్లాడారు. సామాజిక న్యాయ సాధన కోసం వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. వెనుకబడిన తరగతుల్లో చైతన్యం కల్పించి అండగా నిలిచి సమాజంలో పాతుకుపోయిన మనువాదం మన శృతి అంశాలని తుడిచిపెట్టడానికి తన జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. సుందంయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 29వ తేదీ జరగబోయే



ముగింపు సభకి కుటుంబ సమేతంగా పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా సంఘాల జిల్లా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి శశికళ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలు నాయక్, డీవైఎఫ్ఐ నాయకులు శ్రీను నాయక్, ఎంఆర్పీఎస్ నాయకులు రవి, వెంకటేష్ నాయకులు రఘు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మీనా, శ్రావణ్ కుమార్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చెన్న మల్లయ్య స్వామికి వైదిక పురోహిత రత్న బిరుదు ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

శ్రీ త్రినయన సాంస్కృతిక కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లో జె.చెన్న మల్లయ్య స్వామికి వైదిక పురోహితరత్న బిరుదును నంది పురస్కారంను రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్ ప్రదానం చేశారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, జె.సాంబయ్య, జగదీశ్వరమ్మ, బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రాద్ పటేల్, దేవాదాయ శాఖ ముఖ్య సలహాదారులు డాక్టర్ మహం తయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి ఆశీర్వాదం



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లోని మణికేశ్వర్‌నగర్ డ్రైవర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాణికేశ్వర నగర్ జింకల హరికృష్ణ యూనియన్ సభ్యులు నూతనంగా కమిటీ ఏర్పడిన సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతను మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ మేయర్ నూతన అధ్యక్షుడికి శాలువాతో సత్కరించింది అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడే వేడుకల్లో పాల్గొనండి

నవతెలంగాణ-ధూల్‌పేట్

మే 1వ తేదీన జరిగే మేడే దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల



శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలిసి మేడే విశిష్టత గురించి చర్చించి కిషన్ గంజ్‌లో నిర్వహించే వేడుకల్లో పాల్గొని తనవంతు ఆర్థిక సహాయ సహకారాలు అందంచాలని కోరిన సీఐటీయూ గోషామహల్ జోన్ నాయకులు.

రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



నవతెలంగాణ-మేడ్చల్

అదిలాబాద్ నిరుద్యోగ నిరసన దీక్షకు వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి మేడ్చల్ మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ క్రేన్ సాయంతో గజమాల వేసి రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు ఇంకా ఇవ్వలేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చాపరాజు, సాయిపేట శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, నాయకులు మల్లేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, రంజిత్ ముదిరాజ్, జనగాం నాగరాజు గౌడ్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ నమోదు చేయించాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చిన్నారులకు ఆధార్ గుర్తింపు కార్డు చేయించుకోవాలని ఐసిడిఎస్ రంగారెడ్డి నగర్ సెక్టార్ సూపర్వైజర్ యన్. తిరుమల తెలిపారు . స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల నేతృత్వంలో ఆరేండ్ల వయస్సు గల చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ కేంద్రాన్ని బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి.శిల్ప, ఎం.జ్యోతి, టి.సుజాత, ఆదర్శనగర్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పోస్టల్ శాఖ ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రతినిధి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యవంతం చేయడమే కమ్యూనిస్టుల లక్ష్యం

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ.యూసుఫ్
- కుత్బుల్లాపూర్‌లో పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలను చైతన్యవంతులను చేయడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ యూసుఫ్ అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బుధవారం కుత్బుల్లాపూర్ సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఐ అనే నినాదంతో పాదయాత్రలను ఆయన ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన బీజేపీ పేద ప్రజల నెత్తిపై ఆర్థిక భారం వేస్తుందన్నారు. రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోవడమే కాకుండా అన్ని వస్తువులపై కట్టే పన్నులు కూడా ఎక్కువకావడంతో సామాన్యులు ఎంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఎంత పన్నులు కాదుటున్నామో అంత సహాయం కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదన్నారు. బీజేపీ మోడీ పేద ప్రజలు కట్టే పన్నునేమో పెంచి పెట్టుబడిదారుల పన్నులను తగ్గించిందన్నారు. ప్రజలకు ఇచ్చే సబ్సిడీలను తొలగిస్తూ పారిశ్రామికవేత్తలకు మాత్రం తీసుకున్న లోన్లను మాఫీ చేస్తుందన్నారు. ఇలాంటి విషయాల్లో బీజేపీ కేవలం ఉన్న వారికే ఉపయోగపడుతూ పేద వారికి నష్టం చేకూరుస్తుందన్నారు. ఇలాంటి విషయాల పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ పాదయాత్ర ఉపయోగపడుతుందన్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర సమితి సభ్యులు కె.ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్, మండల కార్యదర్శులు వంగాల శ్రీనివాస్, పర్వీనా, సహాయ కార్యదర్శులు దుర్గయ్య, రాము, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు భాస్కర్, సీపీఐ నాయకులు కృష్ణ, సదానంద్ రాములు, సాయిలు, శేఖర్, సహదేవ్, ఆరిఫ్, యూసుఫ్, రాజు, వెంకటేష్, శ్రీకాంత్, అశోకరెడ్డి, డేనియల్, శివ, యాదగిరి, చారి తదితరులు పాల్గొన్నారు.

'మేడే' పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఎస్టీయూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో 138వ మేడే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్.పద్మ, వి.ప్రవీణ్ మాట్లాడుతూ "కార్మికులకు కనీస వేతనాల పెంపుదల కోసం సామాజిక భద్రత, పని గంటలు తగ్గింపు కోసం 138వ మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో కార్మిక వర్గం కనీస వేతనాలు లేక, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు. నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు లేక నానా కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను కార్మికవర్గం వ్యతిరేకించాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల కాలంలో కార్మికులను తొలగింపునకు పూనుకుం టూ, పని గంటలు పెంచుతూ నిర్ణయా లు తీసుకున్నాయి. షాప్స్ మాల్స్ 24 గంటలు తెరిచి ఉంచొచ్చు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో, 38 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ వేతనాల సవరణ జీవోలను విడుదల చేయడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నా రు. కార్మికులకు సామాజిక భద్రతను కల్పించడంలో, అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరి టీని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంద న్నారు. పైగా కార్మికుల సంఘటిత శక్తిని అణచడానికి కార్మిక కోడ్స్‌ని తీసుకువచ్చి నష్టకరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. వాటిని తక్షణమే నిలిపివేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మిక వర్గం 138వ మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలనీ, తమ సంఘటిత శక్తిని ప్రదర్శించాలనీ, కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను కూ ల్చాలనీ, కార్పొరేట్ అనుకూల విధానాలపై, పెట్టుబడిదా రుల అనుకూల విధానాలపై సంఘటితంగా పోరాడాలన్నా రు. ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎస్టీయూ జిల్లా నాయకు లు లింగంగాచిడ్, రవీందర్, నల్లన్న, జయ, భారతి, లత, సావిత్రి, పుష్ప వెంకటేష్ గౌడ్, భార్గవి పాల్గొన్నారు.

చెరువు కబ్జాలను నియంత్రించి కాపాడాలని వినతి



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి సర్వే నెంబర్ 288, తదితర, దూలపల్లి సర్వే నెంబర్ 1 చెరువుల స్థలాలు కబ్జాలు చేస్తూ ఎకరాల స్థలాలు కనుమరుగవుతున్నా ఇప్పటికే పై అధికారుల దృష్టికి వెళ్లడం జరిగిందని చర్యలు మాత్రం ఇప్పటివరకు తీసుకున్న దాఖలు లేవని ఇప్పటికైనా చర్యలు చేపట్టి చెరువు స్థలాలు పరిరక్షించి భవిష్యత్తు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించే చర్యలు చేపట్టాలని కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న సన్న శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం దుండిగల్ మండల రెవెన్యూ అధికారి పద్మప్రియ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 288,2,24,25,26,27,28,40,43,44, దూలపల్లి సర్వే నెంబరు 1 ఎఫ్ టి ఎల్ స్థలాలకు సంబంధించి ఇప్పటికే 40 పర్యాయాలుగా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందనీ, ఇప్పటివరకు సర్వేల పేరిట కాలయాపన చేసి చర్యలు మాత్రం ఏ ఒక్క అధికారి చర్యలు తీసుకోవడం లేదనీ, ఇప్పటికైనా ఆక్రమణలు చేపట్టే వారిపై వెంటనే చర్యలు తీసుకొని అట్టి స్థలాలను పరిరక్షించి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా చూడాలని, కానిపక్షంలో న్యాయస్థానం ను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129వ డివిజన్ పరిధిలో ఇటీవల నర్సారెడ్డి భూపతిరెడ్డి సహకారంతో నిర్వహించిన కంటి పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి 129 డివిజన్ మెంబర్షిప్ ఇన్‌చార్జి నీలి రేహ్మతుల్లా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ కార్యాలయంలో కంటి అద్దాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దికుంట నవీన్ రెడ్డి, అచ్చమ్మ, అమ్మాజీ, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

వర్షాలతో కూలిన ఇండ్లను పరిశీలించిన జాకట ప్రేమ్ దాస్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి 3వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వానకు కూలిన ఇడ్లను మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ బుధవారం వార్డులో పర్యటించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో ఇండ్లు కూలిపోయిన పేదలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అత్వెల్లిలోని దుందిగాళ్ళ బాలసాయిలు ఇల్లు కూలి పోయే పరిస్థితి నెలకొందన్నారు. వారిని త్వరలోనే ఇల్లు ఖాళీ చేసి వేరే ఇంటికి మారాలని సూచించారు. కొన్నేండ్లుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు.

నేటి విద్యార్థులే నవ సమాజ నిర్మాతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులే నవ సమాజ నిర్మాతలు అనీ, కృషి పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థీ ఉన్నత శిఖరాలదిరోహిస్తారని నవజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్, చైర్మన్ మలిరెడ్డి ఇందిరారెడ్డి అన్నారు. బుధవారం చింతల్ డివిజన్, వైఎంఎస్ కాలనీలోని (పట్వారి బ్రాంచ్) నవ జ్యోతి పాఠశాలలో యూకేజీ, ఐదో తరగతి విద్యార్థులతో క్యాంపస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ టీవీ నటులు ఏ.రామచందర్ బాబు, డైరెక్టర్ ఎం.రవీందర్ రెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణ, ప్రిన్సిపాల్ రూపాంజలితో కలిసి 550 మంది విద్యార్థులకు పట్టా సర్టిఫికెట్లలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యా బోధన కల్పిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు .అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీలు గ్లాడిస్, దుర్దాన, సుచిత్ర, సల్మా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

39వ రోజుకు యోగానంద్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ పార్ట్ -2 దీనబంధు కాలనీలో యోగానంద్ ప్రజా సమస్యల పరిశీలన కోసం 39 వరోజు పర్యటించారు. ప్రజా సమస్యలపై పాదయాత్ర లో భాగంగా ప్రజలను పలకరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, కార్మికుల కష్టాలను, చిరు వ్యాపారుల బాధలను, సాధారణ ప్రజల గోడుని, డివిజన్‌లో పలు ముఖ్య సమస్యలును, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని బీఆర్ఎస్ రావణ కాష్టంగా మార్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యం అనీ, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా రాష్ట్ర పరిస్థితి ఉందన్నారు. డబుల్ బెడ్‌రూంలు,, దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణ మాఫీ, రైతు బంధు, వృద్ధులకు పెన్షన్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ఇలా ఎన్నో అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఇంత వరుకు ఈ హామీలను నెరవేర్చలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిద్రపోతున్నారనీ, ఆయనకు కబ్జాలు చేయడానికి భూములు తప్ప, పరిష్కరించడానికి ప్రజా సమస్యలు కండ్లకు కనపడవు అన్నారు. ఈ నిర్లక్షపు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పి గద్దె దించే రోజులొచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు పర్వతాలు యాదవ్, రాష్ట్ర విశ్వకర్మ సంఘం కన్వీనర్ గోవర్ధన్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగుల రాజిరెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి నీలం సంధ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల ప్రభాకర్, డివిజన్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్, హనుమాన్ నగర్ బూత్ అధ్యక్షులు మహేందర్, సుకన్య, మాధురి, జ్యోతి, లత, అరుణ, ఉమ, పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

51వ రోజుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాదయాత్ర



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ 130వ డివిజన్ పరిధిలో " ప్రగతి యాత్ర " లో భాగంగా 51వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా జీవన్ జ్యోతి నగర్, ముత్తయ్య నగర్, సుందర్ నగర్‌లలో పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ. 20 లక్షలతో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మిగిలి ఉన్న సమస్యలను తెలుసుకుని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా ఆయా పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె రాజు, పెద్ద వెంకటస్వామి, చిన్న వెంకటస్వామి, తారా సింగ్, ప్రభాకర్, రాజ్ కుమార్, కావలి రవి, బాల్ రెడ్డి, పోచయ్య ముదిరాజ్, చారి, మురళి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విరిగిపడ్డ చెట్లు, వర్షపు నీరు తొలగింపు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, పిజెఆర్ నగర్ లో భారీ వృక్షం విరిగిపోయి విద్యుత్ తీగల మీద పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అర్ధరాత్రి డీఆర్ ఎఫ్ టీమ్‌ను పంపించి చెట్టును తొలగింపజేశారు. అనంతరం బుధవారం ఉదయం కార్పొరేటర్ ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, పాపమ్మబస్తీ, ఆల్విన్ కాలనీ ఫేస్-1, ఫేస్-2 కాలనీల్లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేసి, రోడ్ల మీద నిల్వ ఉన్న వర్షపు నీరును సిబ్బందితో తొలగించారు. పలు కాలనీల్లో విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన చోట్ల వెంటనే మరమ్మత్తులు చేసి సరఫరాను పునర్ధించాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. భారీ వర్షం, ఈదురు గాలులు కారణంగా డివిజన్‌లోని పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందనీ, అధికారులు కూడా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు సహకరించాలని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్ నాయక్, డివిజన్ గౌరవ అధ్యక్షురాలు మధులత, కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, బాలస్వామి, యాదగిరి, కొండారెడ్డి, వాలి నాగేశ్వరరావు, మహేష్, రవీందర్, మోజెస్, వాసుదేవరావు, భిక్షపతి, రాంచందర్, జనయ్య, జీహెచ్ఎంసీ ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, సూపర్‌వైజర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-మేడ్చల్

అకాల వర్షాలు వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మేడ్చల్ మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు యాటవెల్లి హన్మంత్ రెడ్డి కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి రైతులు పండించిన పంటను ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతుల పక్షాన పోరాటం చేస్తూ రైతులకు అండగా ఉంటామన్నారు.

భగత్‌సింగ్ నగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు నామినేషన్ దాఖిలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు మే 7వ తేదీన నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అడహక్ కమిటీ తెలిపింది. ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు భగత్ సింగ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతాయన్నారు. అధ్యక్షులు కార్యదర్శులు ఎన్నికల్లో బరిలో దిగే రెండు ప్యానెల్‌ల సభ్యులు బుధవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కె.శ్రీనాథ్ రావు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ సత్యం నామినేషన్ వేయగా, మరో ప్యానల్ అధ్యక్షుడిగా (మాజీ అధ్యక్షులు) డి.అల్లాబాకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.నరసింహ పోటీలో రెండు ప్యానెల్‌గా నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

'సూపర్ మాక్స్' కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల బస్ డిపో ఎదురుగా గల సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని వారి డిమాండ్ల పరిష్కారం కోసం కంపెనీ ముందు కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బుధవారం సంఘీభావం తెలిపారు. కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాకు చెందిన మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు అండగా ఉంటాననీ, కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నేతలు ఐఎస్‌రావు, లక్ష్మారెడ్డి, ఈశ్వర్‌రావు, దయాకర్, సూర్యనారాయణ, రామచందర్‌రెడ్డి, సిద్ధిరాములు, మధుకర్, జగదీష్, రవీందర్, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజీ గూడలో గల మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి 32 ఔషధీకత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, లక్ష్మీ గణపతి మూల మంత్రము, శ్రీ మహాలక్ష్మి హెూమము నిర్వహించారు. దర్బార్ సేవలో పూజల అనంతరం అన్న ప్రసాద దాతలకు ఆశీర్వచనము, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ..అన్నం పరబ్రహ్మ స్వరూపమని, శాశ్వత అన్నదానము, దశవర్ష అన్నదానము, విశేష అన్నదానము, అన్నదానము గురించి వివరించారు. అన్న ప్రసాదానికి విరాళాలను మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాద ట్రస్ట్ ద్వారా స్వీకరిస్తారని, విరాళం ఇవ్వదలచిన భక్తులు ఆలయ కార్యాలయంలో తనను సంప్రదించాలని ఆయన కోరారు. మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆరాధనతో ఆటంకాలు తొలగి, సకల శ్రేయస్సు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గీత ప్రియ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో కూడిన వర్షం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లో రోడ్లపై చెట్లు పడిపోవడంతో సమాచారం అందుకున్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి బుధవారం వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులతో కలిసి చెట్లను తొలగించారు. అనంతరం సిబ్బందితో కలిసి లోతంటూ ప్రాంతాల్లో నీటిని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.



ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు జ్యోతి సురేఖ అర్హత

అంటల్యా(టర్కీ): ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు భారత స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అర్హత సాధించింది. బుధవారంతో ముగిసిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 పోటీల అనంతరం జ్యోతి సురేఖతోపాటు పెన్నె హీలో, డన్ ఒలారు, జోసెఫ్ సెప్టెంబర్‌లో మెక్సికోలో జరిగే ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించారు. మిగిలిన బెర్త్‌ల భర్తీకి షాంఘై(మే), మెడెల్లిన్(జూన్), పారిస్(ఆగస్ట్)లలో పోటీలు జరనున్నాయి. ఈ అర్హత టోర్నమెంట్‌లు ముగిసిన అనంతరం అగ్రస్థానంలో ఉన్న ఆర్చర్లు నేరుగా ప్రపంచకప్ ఆర్చరీ ఫైనల్ పోటీలకు అర్హత సాధించనున్నారు. నేడు జరిగిన మిక్స్‌డ్ టీమ్ విభాగంలో జ్యోతి సురేఖ-ఓర్షూ జోడీ చైనీస్ తైపీకి చెందిన హి-హుయాన్, ఛీ-లున్-చెన్‌పై 158-154పాయింట్లతో గెలిచారు. ఇక మెక్సికోలోని హెర్మోసిల్లో వేదికగా సెప్టెంబర్ 9, 10న ప్రపంచకప్ ఆర్చరీ పోటీలు జరగనున్నాయి.



టాప్‌లోనే సూర్యకుమార్ యాదవ్

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 906పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. పాకిస్తాన్ వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ 811పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా చివరి టి20లో 98పరుగులతో రాణించిన రిజ్వాన్ ఖాతాలో 13పాయింట్లు జమ అయ్యాయి. దీంతో రిజ్వాన్ 798పాయింట్ల నుంచి 811పాయింట్లకు చేరుకొని 2వ స్థానాన్ని నిలబెట్టుకోగా... పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ 756పాయింట్లు మూడో స్థానంలో ఉన్నాడు. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన మార్‌క్రమ్ 758పాయింట్లు, రేస్ షా 724పాయింట్లు టాప్-5లో కొనసాగుతున్నారు. ఇక పాకిస్తాన్‌తో జరిగిన టి20 సిరీస్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజేత ఛాప్మన్(527పాయింట్లు) కెరీర్ బెస్ట్ 35వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లి(612పాయింట్లు) 12వ ర్యాంక్‌లో ఉన్నాడు.

రైతులు ఆందోళన చెందొద్దు

- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అన్నదాతల్లో భరోసా కల్పించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె తారకరామారావు తెలిపారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చెందొద్దని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కష్టకాలంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా రైతులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని కోరారు. ఈ మధ్యనే కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రైతుల విషయంలో అత్యంత సానుకూలంగా ఉండే రైతు ప్రభుత్వమని తెలిపారు. వారు ధైర్యం



కోల్పోవద్దని, వారికి అండగా కేసీఆర్ ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఒకటి, రెండు రోజులపాటు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

రాహుల్ పిటీషన్ విచారణ నుంచి తప్పుకున్న జడ్జి

అహ్మదాబాద్ : కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటీషన్ విచారణ నుంచి గుజరాత్ హైకోర్టు జడ్జి ఒకరు తనకు తానుగా తప్పుకున్నారు. 'మోడీ ఇంటిపేరు' కేసులో



కింద కోర్టు తనకు విధించిన రెండేళ్ల శిక్షను ఛాలెంజ్ చేస్తూ గుజరాత్ హైకోర్టును రాహుల్ గాంధీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ పిటిషన్ విచారణ జరగాల్సి ఉంది. అయితే ఈ పిటీషన్ విచారణ నుంచి జస్టిస్ గీతాగోపి తప్పుకున్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ తరుపున న్యాయవాది పిఎస్ ఛాంపనేరి తెలిపారు. జస్టిస్ గీతా గోపి క్రిమినల్ రివిజన్ కేసులను విచారిస్తుంటారని, ఈ కారణంతోనే ఆమె ఈ కేసు విచారణ నుంచి తప్పుకున్నట్టు న్యాయవాది తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌ను వేరే ధర్మాసనానికి లిస్ట్ చేయాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞాపన పంపినట్టు చెప్పారు.

రెండోరౌండ్‌కు సింధు, శ్రీకాంత్

● ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పివి సింధు 21-15, 22-20తో చైనీస్ తైపీకి చెందిన హు-వెన్-ఛిపై వరుససెట్లలో నెగ్గింది. తొలి గేమ్‌ను సునాయాసంగా గెలిచిన సింధు.. రెండో గేమ్‌లో ప్రత్యర్థినుంచి గట్టి పోటీని ఎదుర్కొని 22-20తో ఆ గేమ్‌ను ముగించింది. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జోడీ 177-21, 21-17, 21-18తో ఇండోనేషియాకు చెందిన మయసరి-సుగియార్తోపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-రోహన్ కపూర్ జోడీ 21-12, 21-16తో మలేషియా జోడీపై నెగ్గి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-13, 21-8తో బహ్రెయిన్‌కు చెందిన ఇబ్రహీంపై గెలుపొందగా.. కామన్వెల్త్ క్రీడల స్వర్ణ పతక



విజేత లక్ష్యసేన్ 7-21, 21-23తో మాజీ ప్రపంచ ఛాంపియన్ లో-కెన్-యు(సింగపూర్) చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. మరో పోటీలో మాల్విక బన్సోద్ 23-25, 19-21తో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి అకానే యమగుచి(జపాన్) చేతిలో పోరాడి ఓడింది.



12వ గేమ్‌లో డింగ్ లెరెన్ గెలుపు

● ఫిడే ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌షిప్

అస్టానా(కజకిస్తాన్): ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ 12వ రౌండ్ పోటీలో చైనాకు చెందిన డింగ్ లెరెన్ సంచన విజయం సాధించాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ ఇయాన్ నెపోంనియంచితో జరుగుతున్న టైటిల్ పోరులో చైనా గ్రాండ్ మాస్టర్ అద్భుతంగా పుంజుకున్నాడు. డింగ్ లెరెన్ 1.డి4తో గేమ్‌ను ప్రారంభించగా.. నెపోంనించి ఎన్ఎఫ్6తో గేమ్‌ను ప్రారంభించాడు. 34వ ఎత్తులో ఇయాన్ తప్పిదం చేయడంతో డింగ్ లెరెన్‌కు కలిసొచ్చింది. ఈ గేమ్‌లో డింగ్ లెరెన్ 38వ ఎత్తు తర్వాత ఇయాన్ ఓటమిని అంగీకరించారు. 14రౌండ్‌లపాటు సాగే ఫైనల్లో 12వ రౌండ్ ముగిసిన అనంతరం ఇరువురు 6పాయింట్లతో సమంగా ఉన్నారు. మరో రెండు గేమ్‌లు మిగిలి ఉన్నాయి.

చర్చలే పరిష్కారం

- ఉక్రెయిన్ సంక్షోభంపై జిన్‌పింగ్

బీజింగ్ : ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి చర్చలు, సంప్రదింపులే ఏకైక మార్గమని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారం అన్నారు. అణు యుద్ధంలో ఎవరికీ విజయం లభించదని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్లో మాట్లాడుతూ జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా-ఉక్రెయిన్ సంబంధాలపై, ఉక్రెయిన్



సంక్షోభంపై ఉభయ పక్షాలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాయి. యురేసియన్ వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్‌లో, ఇతర దేశాల్లో పర్యటించడానికి పంపనున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారంపై అన్ని పక్షాలతో కూలంకషమైన చర్చలు జరిపేందుకే పంపుతున్నట్లు చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరాయని పేర్కొన్నారు. చైనాతో సహకారానికి సంబంధించి, అలాగే ఇరు దేశాల సంబంధాల అభివృద్ధిపై జెలెన్‌స్కీ పదే పదే చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత పట్ల పరస్పర గౌరవం అనేది ద్వైపాక్షిక సంబంధాలకు రాజకీయ పునాది వంటిదని అన్నారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఇరు పక్షాలను ఆయన కోరారు. ఉక్రెయిన్‌తో సంబంధాలను అభివృద్ధిపరుచుకోవడానికి చైనా సుముఖతతో వుందన్నారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి

- రెజ్లర్ల పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మళ్లీ ఆందోళనకు దిగిన రెజ్లర్ల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయంగా అనేక పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న అగ్రశ్రేణి క్రీడాకారులైన రెజ్లర్లు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు "బేటీ బచావో బేటీ పడావో" అంటూ ప్రవచనాలు పలుకుతున్నదని పేర్కొన్నారు. మరోవైపు ఈ దారుణమైన నేరంలో ఆరోపణలెదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్‌గా ఉన్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను రక్షించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కూడా ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవిగా పేర్కొంటూ ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. అయినా ప్రభుత్వం, పోలీసుల నుంచి స్పందనలేదని పేర్కొన్నారు. గతంలో రెజ్లర్లు ఈ విషయంపై ఆందోళన చేసిన సందర్భంగా ప్రభుత్వం కొన్ని హామీలిచ్చినప్పటికీ అమలు దిశగా చర్యలు లేకపోవడంతో వారు ఢిల్లీలో మళ్లీ ఆందోళనకు దిగాల్సి వచ్చిందని వివరించారు. బ్రిజ్ భూషణ్‌పై వెంటనే కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం ఈమేరకు ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈదురు గాలులు, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు, వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. మామిడికాయలు పూర్తిగా నేలరాలిపోవడంతో ఆ రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.



అఖిల్ అక్కినేని, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఏజెంట్'. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

ఈ నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా మాకు చాలా ప్రతిష్టాత్మకం. అందుకే దీని విషయంలో ఎగ్జైట్‌మెంట్ ఉంది. అలాగే ఒత్తిడి కూడా ఉంది. అయితే ఒత్తిడి మాత్రం ఫలితం గురించి కాదు. గత నెల రోజులుగా రాత్రి, పగలు యూనిట్ అంతా పని చేస్తోంది. చాలా పెద్ద సినిమా. గంటన్నర సీజీ వర్క్. ప్రతి ఫ్రేమ్‌లో సీజీ ఉంటుంది.

అనిల్ సుంకర

భిన్న స్పై యాక్షన్ థ్రిల్లర్

పైగా ఇది భారీ స్పాన్ ఉన్న సినిమా. స్పై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది. అన్నీ ఫారిన్ లోకేషన్స్. యాక్షన్ సీన్స్ కొరియోగ్రఫీ షూటింగ్, ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే చాలా కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స్, డ్రామా మూవీలలో చిన్న చిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. కానీ ఏజెంట్‌లాంటి మూవీకి అది కుదరదు. ఈ సినిమా కథ అందరికీ నచ్చే పాన్ ఇండియా కంటెంట్. పాన్ ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి. కాబట్టి మొదట తెలుగుపై ఫోకస్ చేసి, సెకండ్ వీక్ నుంచి అటు వైపు ప్లాన్ చేసే ఆలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది. ఇదొక యాక్షన్ ఫిల్మ్. కథ భిన్నంగా ఉంటుంది. ముగ్గురు రా ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడా బలంగా ఉంటాయి. అఖిల్‌కి.. బిఫోర్ ఏజెంట్, ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా, ఆశ్చర్యపరుస్తాయి. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది. అంతేకాదు ఏజెంట్ క్యారెక్టర్‌లో ఫన్ ఉంటుంది. ట్రైలర్‌లో చూసే ఉంటారు. ప్రతీది ఎంజాయ్ చేస్తుంటాడు. ప్రస్తుతం దర్శకుడిగా ఓ స్పై జోనర్ సినిమా చేస్తున్నాను. అలాగే మా 14 రీల్స్‌లో ఈ ఏడాది బిగ్గెస్ట్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి. భోళా శంకర్‌కి సంబంధించి యాక్షన్ పార్ట్ చిత్రీకరణ జరుగుతోంది. ఆగస్ట్ 11న విడుదల చేస్తాం' అని తెలిపారు.

నవచిత్రం

అద్భుతమైన మ్యూజికల్ జర్నీ



శ్రియా

శ్రీయా ప్రధాన పాత్రధారిణిగా నటించిన చిత్రం 'మ్యూజిక్ స్కూల్'. ముంబైలో ఈ చిత్ర ట్రైలర్ వేడుక ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియా శరణ్, శర్మన్ జోషి, గ్రేసీ గోస్వామి, ఓజు బారువా ఈ వేడుకకి హాజరయ్యారు. ట్రైలర్‌ని హీరో విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందించిన సినిమా ఇది. చక్కటి సంగీతం, ఆసక్తికలిగించే డ్రామా, కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ అందర్నీ అలరిస్తోంది. ఈ సినిమాలో శ్రియా శరణ్, శర్మన్ జోషి సంగీత, నృత్య టీచర్లుగా నటించారు. నేటి తరం విద్యార్థుల మీద తల్లిదండ్రులు, గురువులు, సమాజం మోపుతున్న ఒత్తిడిని సున్నితంగా, అర్థవంతంగా, సంగీత ప్రధానంగా చెప్పే ప్రయత్నమే 'మ్యూజిక్ స్కూల్'. ఈ సినిమాలో పదకొండు పాటలున్నాయి. భారతీయ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఇందులోని మూడు పాటలను, అత్యద్భుతమైన సౌండ్‌తో డిజైన్ చేశారు. అత్యద్భుతమైన ప్యాషన్‌తో ఫిల్మ్ మేకర్‌గా మారిన ఐఏయస్ ఆఫీసర్ పాపారావు బియ్యాల ఈ సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. యామిని ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రాన్ని హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు. మే 12న పీవీఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. అలాగే తెలుగులో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.

పండగ లాంటి సినిమా

'లక్ష్యం', 'లౌక్యం' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గోపీచంద్ సరసన డింపుల్ హయతి కథానాయికగా నటిస్తోంది. మే 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ,'నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఎక్కడా రాజీ పడకుండా ని ని వ రా కో కావాల్సిన ప్రతీదీ సమకూర్చి, సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. శ్రీవాస్‌తో 'లక్ష్యం', 'లౌక్యం' చేశాను. మూడో సినిమా చేద్దామని అనుకున్నప్పుడు 'లక్ష్యం', 'లౌక్యం'లా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకున్నాం. దీనికి తగ్గట్టుగా భూపతి రాజా దగ్గర ఉన్న కథ వినగానే చాలా నచ్చింది. మధు, అబ్బూరి రవి కూడా ఈ కథకు చాలా హెల్ప్ చేశారు. డింపుల్ చాలా చక్కగా నటించింది. మిక్కీ జే మేయర్‌తో చేయడం ఇదే మొదటిసారి. చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. ఇప్పటికే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 5న రామబాణం మీ ముందుకు వస్తోంది. అందరూ థియేటర్‌కి వెళ్లి చూడండి. మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'గోపీచంద్, నేను సినిమా చేస్తున్నామని తెలిసినప్పటి నుంచి హ్యాట్రిక్ కాంబో అనే పాజిటివ్ వైబ్ అందరి నుంచి వచ్చింది. స్క్రిప్ట్ వర్క్, హార్డ్ వర్క్, టీం వర్క్ అన్నీ కలిపి సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. ఈ సినిమా అవుట్ పుట్ చూశాక చాలా నమ్మకం కలిగింది. ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా ఇది. ఈ సమ్మర్‌కి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా అలరిస్తుంది' అని దర్శకుడు శ్రీవాస్ చెప్పారు.'గోపీచంద్ యాక్షన్‌ని ఇష్టపడే ప్రేక్షకులకు కూడా రామబాణం ఒక పండగలా ఉంటుంది. మంచి విజయం సాధిస్తుంది' అని సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల చెప్పారు.



గోపీచంద్, డింపుల్ హాయతి

'టాటా బిర్లా మధ్యలో లైలా' చిత్రంతో నిర్మాతగా ప్రస్థానం మొదలుపెట్టి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు బెక్కెం వేణుగోపాల్. 'సత్యభామ, నేను లోకల్, పాగల్, ప్రేమ ఇష్క్ కాదల్, సినిమా చూపిస్తా మామ, హుషారు' వంటి విజయవంతమైన చిత్రాలతో సక్సెస్‌ఫుల్ నిర్మాతగా గుర్తింపు పొందిన ఆయన బర్త్‌డే నేడు (గురువారం). ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. 'నిర్మాతగా బిజీగా ఉండటమే ఈ పుట్టినరోజు ప్రత్యేకత. 2006లో అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలిచిత్రం 'టాటా బిర్లా మధ్యలో లైలా' విడుదలై, సక్సెస్‌ను అందుకున్నాను. అక్కడి నుంచి ఈ 16 సంవత్సరాల్లో నిర్మాతగా 12 సినిమాలు, వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను. దిల్‌రాజుతో నా ప్రయాణం కంటిన్యూ చేస్తాను.



బెక్కెం వేణుగోపాల్

కాంబినేషన్లు నమ్ముకుంటే నష్టాలే..

ఆయన జడ్జిమెంట్‌పై నాకు ఎంతో నమ్మకం ఉంది. సినిమా పరిశ్రమలో నిర్మాత పరిస్థితి ఎప్పుడూ క్లిష్ట పరిస్థితే.. సినిమా మీద నాలెడ్జ్ వున్న వాళ్లు, అనుభవం వున్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్ రేట్ ఎక్కువ. అనుభవంతో పాటు సినిమా మీద అంకితభావం ఉండాలి. అప్పుడే నిర్మాతగా సక్సెస్ సాధిస్తారు. అయితే ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతలు. దాని వల్ల సినిమా సూపర్‌హిట్ అయినా లాభాలు రావడం లేదు. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు భారీగా పెంచడం వల్ల సినిమాల బడ్జెట్ కూడా ఊహించని స్థాయికి పెరిగిపోతోంది. ప్రస్తుతం 'రోటి, కపడ, రొమాన్స్', నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి, సుడిగాలి సుధీర్‌తో ఓ సినిమా, అవికాగోర్‌తో ఓ క్రేజీ థ్రిల్లర్ చేస్తున్నాం. 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండుతో సినిమా చేస్తాను' అని చెప్పారు.

అరంగేట్రం.. పక్కా కమర్షియల్ చిత్రం

రోషన్, ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ ప్రభన్, అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు, కోటేష్ మానవ తదితరులు నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'అరంగేట్రం'. మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభన్ దర్శకత్వంలో మహేశ్వరి కె. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న రిలీజ్ కాబోతున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ బుధవారం ప్రసాద్ లాబ్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఇది పక్కా కమర్షియల్ మూవీ. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుంది. అలాగే మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, లవ్ స్టోరీ కూడా ఉంటుంది. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంది. పాటలు, ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయి. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగే సినిమా. ఇందులో నేనూ నటించాను. ఒక్కొక్క క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. చిన్న సినిమానే అయినప్పటికీ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. మా సినిమాను ఆదరించండి' అని తెలిపారు. 'మా సినిమా చాలా బాగా వచ్చింది. మే 5న థియేటర్స్‌లో మీ ముందుకు వస్తున్నాం' అని నిర్మాత మహేశ్వరి.కె అన్నారు. సహ నిర్మాత విజయ లక్ష్మి మాట్లాడుతూ, 'మంచి కాన్సెప్ట్‌తో చేసిన మా సినిమాను ఆదిరిస్తారనే నమ్మకం ఉంది. తప్పకుండా మా సినిమా అందరికీ నచ్చుతుంది' అని చెప్పారు. రోషన్ మాట్లాడుతూ, "విరూపాక్ష' సినిమాలో లాగానే ఇందులోనూ డిఫరెంట్ రోల్ చేశాను. సినిమా అలరిస్తుంది' అని తెలిపారు.



'అరంగేట్రం' చిత్ర బృందం

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు జ్యోతి సురేఖ అర్హత

అంటల్యా(టర్కీ): ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు భారత స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అర్హత సాధించింది. బుధవారంతో ముగిసిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 పోటీల అనంతరం జ్యోతి సురేఖతోపాటు పెన్నె హీలో, డన్ ఒలారు, జోసెఫ్ సెప్టెంబర్‌లో మెక్సికోలో జరిగే ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించారు. మిగిలిన బెర్త్‌ల భర్తీకి షాంఘై(మే), మెడెల్లిన్(జూన్), పారిస్(ఆగస్ట్)లలో పోటీలు జరనున్నాయి. ఈ అర్హత టోర్నమెంట్‌లు ముగిసిన అనంతరం అగ్రస్థానంలో ఉన్న ఆర్చర్లు నేరుగా ప్రపంచకప్ ఆర్చరీ ఫైనల్ పోటీలకు అర్హత సాధించనున్నారు. నేడు జరిగిన మిక్స్‌డ్ టీమ్ విభాగంలో జ్యోతి సురేఖ-ఓర్జూ జోడీ చైనీస్ తైపీకి చెందిన హి-హుయాన్, ఛీ-లున్-చెన్‌పై 158-154పాయింట్లతో గెలిచారు. ఇక మెక్సికోలోని హెర్మోసిల్లో వేదికగా సెప్టెంబర్ 9, 10న ప్రపంచకప్ ఆర్చరీ పోటీలు జరగనున్నాయి.



టాప్‌లోనే సూర్యకుమార్ యాదవ్

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 906పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. పాకిస్తాన్ వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ 811పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా చివరి టి20లో 98పరుగులతో రాణించిన రిజ్వాన్ ఖాతాలో 13పాయింట్లు జమ అయ్యాయి. దీంతో రిజ్వాన్ 798పాయింట్ల నుంచి 811పాయింట్లకు చేరుకొని 2వ స్థానాన్ని నిలబెట్టుకోగా... పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ 756పాయింట్లు మూడో స్థానంలో ఉన్నాడు. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన మార్‌క్రమ్ 758పాయింట్లు, రేస్ షా 724పాయింట్లు టాప్-5లో కొనసాగుతున్నారు. ఇక పాకిస్తాన్‌తో జరిగిన టి20 సిరీస్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజేత ఛాప్మన్(527పాయింట్లు) కెరీర్ బెస్ట్ 35వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లి(612పాయింట్లు) 12వ ర్యాంక్‌లో ఉన్నాడు.

రైతులు ఆందోళన చెందొద్దు

- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అన్నదాతల్లో భరోసా కల్పించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె తారకరామారావు తెలిపారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చెందొద్దని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కష్టకాలంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా రైతులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని కోరారు. ఈ మధ్యనే కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రైతుల విషయంలో అత్యంత సానుకూలంగా ఉండే రైతు ప్రభుత్వమని తెలిపారు. వారు ధైర్యం



కోల్పోవద్దని, వారికి అండగా కేసీఆర్ ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఒకటి, రెండు రోజులపాటు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

రాహుల్ పిటీషన్ విచారణ నుంచి తప్పుకున్న జడ్జి

అహ్మదాబాద్ : కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటీషన్ విచారణ నుంచి గుజరాత్ హైకోర్టు జడ్జి ఒకరు తనకు తానుగా తప్పుకున్నారు. 'మోడీ ఇంటిపేరు' కేసులో



కింద కోర్టు తనకు విధించిన రెండేళ్ల శిక్షను ఛాలెంజ్ చేస్తూ గుజరాత్ హైకోర్టును రాహుల్ గాంధీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ పిటిషన్ విచారణ జరగాల్సి ఉంది. అయితే ఈ పిటీషన్ విచారణ నుంచి జస్టిస్ గీతాగోపి తప్పుకున్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ తరుపున న్యాయవాది పిఎస్ ఛాంపనేరి తెలిపారు. జస్టిస్ గీతా గోపి క్రిమినల్ రివిజన్ కేసులను విచారిస్తుంటారని, ఈ కారణంతోనే ఆమె ఈ కేసు విచారణ నుంచి తప్పుకున్నట్టు న్యాయవాది తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌ను వేరే ధర్మాసనానికి లిస్ట్ చేయాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞాపన పంపినట్టు చెప్పారు.

రెండోరౌండ్‌కు సింధు, శ్రీకాంత్

• ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పివి సింధు 21-15, 22-20తో చైనీస్ తైపీకి చెందిన హు-వెన్-ఛిపై వరుససెట్లలో నెగ్గింది. తొలి గేమ్‌ను సునాయాసంగా గెలిచిన సింధు.. రెండో గేమ్‌లో ప్రత్యర్థినుంచి గట్టి పోటీని ఎదుర్కొని 22-20తో ఆ గేమ్‌ను ముగించింది. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జోడీ 177-21, 21-17, 21-18తో ఇండోనేషియాకు చెందిన మయసరి-సుగియార్టోపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-రోహన్ కపూర్ జోడీ 21-12, 21-16తో మలేషియా జోడీపై నెగ్గి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-13, 21-8తో బ్రహెయిన్‌కు చెందిన ఇబ్రహీంపై గెలుపొందగా.. కామన్వెల్త్ క్రీడల స్వర్ణ పతక



విజేత లక్ష్యసేన్ 7-21, 21-23తో మాజీ ప్రపంచ ఛాంపియన్ లో-కెన్-యు(సింగపూర్) చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. మరో పోటీలో మాల్విక బన్సోద్ 23-25, 19-21తో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి అకానే యమగుచి(జపాన్) చేతిలో పోరాడి ఓడింది.



12వ గేమ్‌లో డింగ్ లెరెన్ గెలుపు

• ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్

అస్టానా(కజకిస్తాన్): ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ 12వ రౌండ్ పోటీలో చైనాకు చెందిన డింగ్ లెరెన్ సంచన విజయం సాధించాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ ఇయాన్ నెపోంనియంచితో జరుగుతున్న టైటిల్ పోరులో చైనా గ్రాండ్ మాస్టర్ అద్భుతంగా పుంజుకున్నాడు. డింగ్ లెరెన్ 1.డి4తో గేమ్‌ను ప్రారంభించగా.. నెపోంనించి ఎన్ఎఫ్6తో గేమ్‌ను ప్రారంభించాడు. 34వ ఎత్తులో ఇయాన్ తప్పిదం చేయడంతో డింగ్ లెరెన్‌కు కలిసొచ్చింది. ఈ గేమ్‌లో డింగ్ లెరెన్ 38వ ఎత్తు తర్వాత ఇయాన్ ఓటమిని అంగీకరించారు. 14రౌండ్‌లపాటు సాగే ఫైనల్లో 12వ రౌండ్ ముగిసిన అనంతరం ఇరువురు 6పాయింట్లతో సమంగా ఉన్నారు. మరో రెండు గేమ్‌లు మిగిలి ఉన్నాయి.

చర్చలే పరిష్కారం

- ఉక్రెయిన్ సంక్షోభంపై జిన్‌పింగ్

బీజింగ్ : ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి చర్చలు, సంప్రదింపులే ఏకైక మార్గమని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారం అన్నారు. అణు యుద్ధంలో ఎవరికీ విజయం లభించదని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్లో మాట్లాడుతూ జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా-ఉక్రెయిన్ సంబంధాలపై, ఉక్రెయిన్



సంక్షోభంపై ఉభయ పక్షాలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాయి. యురేసియన్ వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్‌లో, ఇతర దేశాల్లో పర్యటించడానికి పంపనున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారంపై అన్ని పక్షాలతో కూలంకషమైన చర్చలు జరిపేందుకే పంపుతున్నట్లు చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరాయని పేర్కొన్నారు. చైనాతో సహకారానికి సంబంధించి, అలాగే ఇరు దేశాల సంబంధాల అభివృద్ధిపై జెలెన్‌స్కీ పదే పదే చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత పట్ల పరస్పర గౌరవం అనేది ద్వైపాక్షిక సంబంధాలకు రాజకీయ పునాది వంటిదని అన్నారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఇరు పక్షాలను ఆయన కోరారు. ఉక్రెయిన్‌తో సంబంధాలను అభివృద్ధిపరుచుకోవడానికి చైనా సుముఖతతో వుందన్నారు.

వినూత్నమైన ఫీచర్లతో సరికొత్త బోలెరో

- ఎంఎఎస్ఎక్స్ పిక్ అప్ శ్రేణి వచ్చేసింది

నవతెలంగాణ-వరంగల్: మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం) కంపెనీ తన పూర్తిగా సరికొత్త బొలెరో ఎంఎక్స్ఎక్స్ శ్రేణిని నేడు మార్కెట్లోకి విడుదల చేసింది. రూ. 7.85 లక్షల (ఎక్స్‌రూమ్) ధరతో ప్రారంభమై పూర్తి సరికొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణి శక్తివంతమైన ఫీచర్లు, పనితీరును అందించేలా కస్టమర్లు, ఆపరేటర్ కు సాటిలేని విలువ ఆధారిత ప్రయోజనాల్ని కలిగిస్తుంది. తేలికైన, మరింత ధ ఢంగా, బహుళ ప్రయోజనాల.. పూర్తిగా సరికొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణి పేలోడ్ సామర్థ్యం, ఇంధన సామర్థ్యం, భద్రత మొత్తం డ్రైవింగ్ అనుభవాలకు సంబంధించి కొత్త మైలురాళ్లను స ష్టిస్తుంది. ఇది మునుపెన్నడూ లేనంత ఎక్కువ విలువను అందించడానికి స్మార్ట్ ఇంజనీరింగ్ ను కూడా మేళవించింది. కొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణిని కనీసం రూ.24,999 డౌన్ పేమెంట్లు తో క్ చేసుకోవచ్చు, అడ్డంకులు లేని కొనుగోలు, యాజమాన్య అనుభవం కోసం ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ పథకాలను కూడా మహీంద్రా అందిస్తోంది.

ఎంఎస్ఎంఈలకు సాధికారత కొనసాగిస్తున్న అమేజాన్ బిజినెస్

నవతెలంగాణ హైదరాబాద్ : ప్లాట్ ఫాంపై సుమారు 6.5 లక్షల మంది విక్రేతలతో, 16 కోట్ల జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తులతో, అమేజాన్ బిజినెస్ హైదరాబాద్ లో వ్యాపార కస్టమర్స్ కోసం ప్రధానమైన వేదికగా నిలిచింది. 2017లో ఆరంభమైన అమేజాన్ బిజినెస్ హైదరాబాద్ నుండి నమోదవుతున్న కస్టమర్స్ 12శాతం పెంపుదల సహా టైర్ 2 పట్టణాలలో అభివృద్ధి సాధించింది. ఈసందర్భంగా అమేజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాశ్ మాట్లాడుతూ... వినియోగదారుల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ఎంఎస్ఎంఈలు డిజిటల్ పరిష్కారాలను



ఆరంభించా యన్నారు. ఉత్పత్తుల న విక్రయించడమైనా లేదా వ్యాపార సరఫరాలు కోసమైనా, డిజిటలీకరణ అనేది అభివృద్ధిని కలిగించే చర్య అన్నారు. పూర్తి ఏడాదంతటా తమ బిజినెస్ కస్టమర్స్ నుండి సానుకూలమైన స్పందన వస్తోందని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగానికి సానుకూలంగా తోడ్పడటానికి తాము చేస్తున్న ప్రయత్నాలకు తమ అభివృద్ధి అనేది ఒక నిదర్శనంగా నిలిచిందన్నారు.



అనిల్ సుంకర

భిన్న స్పై యాక్షన్ థ్రిల్లర్

అఖిల్ అక్కినేని, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఏజెంట్'. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

ఈ నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా మాకు చాలా ప్రతిష్టాత్మకం. అందుకే దీని విషయంలో ఎగ్జైట్‌మెంట్ ఉంది. అలాగే ఒత్తిడి కూడా ఉంది. అయితే ఒత్తిడి మాత్రం ఫలితం గురించి కాదు. గత నెల రోజులుగా రాత్రి, పగలు యూనిట్ అంతా పని చేస్తోంది. చాలా పెద్ద సినిమా. గంటన్నర సీజీ వర్క్. ప్రతి ఫ్రేమ్‌లో సీజీ ఉంటుంది. పైగా ఇది భారీ స్పాన్ ఉన్న సినిమా. స్పై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది. అన్నీ ఫారిన్ లోకేషన్స్. యాక్షన్ సీన్స్ కొరియోగ్రఫీ షూటింగ్, ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే చాలా కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స్, డ్రామా మూవీలలో చిన్న చిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. కానీ ఏజెంట్‌లాంటి మూవీకి అది కుదరదు. ఈ సినిమా కథ అందరికీ నచ్చే పాన్ ఇండియా కంటెంట్. పాన్ ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి. కాబట్టి మొదట తెలుగుపై ఫోకస్ చేసి, సెకండ్ వీక్ నుంచి అటు వైపు ప్లాన్ చేసే ఆలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది. ఇదొక యాక్షన్ ఫిల్మ్. కథ భిన్నంగా ఉంటుంది. ముగ్గురు రా ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడా బలంగా ఉంటాయి. అఖిల్‌కి.. బిఫోర్ ఏజెంట్, ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా, ఆశ్చర్యపరుస్తాయి. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది. అంతేకాదు ఏజెంట్ క్యారెక్టర్‌లో ఫన్ ఉంటుంది. ట్రైలర్‌లో చూసే ఉంటారు. ప్రతీది ఎంజాయ్ చేస్తుంటాడు. ప్రస్తుతం దర్శకుడిగా ఓ స్పై జోనర్ సినిమా చేస్తున్నాను. అలాగే మా 14 రీల్స్‌లో ఈ ఏడాది బిగ్గెస్ట్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి. భోళా శంకర్‌కి సంబంధించి యాక్షన్ పార్ట్ చిత్రీకరణ జరుగుతోంది. ఆగస్ట్ 11న విడుదల చేస్తాం' అని తెలిపారు.

నవచిత్రం

అద్భుతమైన మ్యూజికల్ జర్నీ



శ్రియా

శ్రియా ప్రధాన పాత్ర ధారిణిగా నటించిన చిత్రం 'మ్యూజిక్ స్కూల్'. ముంబైలో ఈ చిత్ర ట్రైలర్ వేడుక ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియా శరణ్, శర్మన్ జోషి, గ్రేసీ గోస్వామి, ఓజు బారువా ఈ వేడుకకి హాజరయ్యారు. ట్రైలర్‌ని హీరో విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందించిన సినిమా ఇది. చక్కటి సంగీతం, ఆసక్తికలిగించే డ్రామా, కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ అందర్నీ అలరిస్తోంది. ఈ సినిమాలో శ్రియా శరణ్, శర్మన్ జోషి సంగీత, నృత్య టీచర్లుగా నటించారు. నేటి తరం విద్యార్థుల మీద తల్లిదండ్రులు, గురువులు, సమాజం మోపుతున్న ఒత్తిడిని సున్నితంగా, అర్థవంతంగా, సంగీత ప్రధానంగా చెప్పే ప్రయత్నమే 'మ్యూజిక్ స్కూల్'. ఈ సినిమాలో పదకొండు పాటలున్నాయి. భారతీయ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఇందులోని మూడు పాటలను, అత్యద్భుతమైన సౌండ్‌తో డిజైన్ చేశారు. అత్యద్భుతమైన ప్యాషన్‌తో ఫిల్మ్ మేకర్‌గా మారిన ఐఏయస్ ఆఫీసర్ పాపారావు బియ్యాల ఈ సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. యామిని ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రాన్ని హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు. మే 12న పీవీఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. అలాగే తెలుగులో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.

పండగ లాంటి సినిమా

'లక్ష్యం', 'లౌక్యం' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గోపీచంద్ సరసన డింపుల్ హయతి కథానాయికగా నటిస్తోంది. మే 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ,'నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఎక్కడా రాజీ పడకుండా సినిమాకి కావాల్సిన ప్రతీదీ సమకూర్చి, సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. శ్రీవాస్‌తో 'లక్ష్యం', 'లౌక్యం' చేశాను. మూడో సినిమా చేద్దామని అనుకున్నప్పుడు 'లక్ష్యం', 'లౌక్యం'లా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకున్నాం. దీనికి తగ్గట్టుగా భూపతి రాజా దగ్గర ఉన్న కథ వినగానే చాలా నచ్చింది. మధు, అబ్బూరి రవి కూడా ఈ కథకు చాలా హెల్ప్ చేశారు. డింపుల్ చాలా చక్కగా నటించింది. మిక్కీ జే మేయర్‌తో చేయడం ఇదే మొదటిసారి. చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. ఇప్పటికే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 5న రామబాణం మీ ముందుకు వస్తోంది. అందరూ థియేటర్‌కి వెళ్లి చూడండి. మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

'గోపీచంద్, నేను సినిమా చేస్తున్నామని తెలిసినప్పటి నుంచి హ్యాట్రిక్ కాంబో అనే పాజిటివ్ వైబ్ అందరి నుంచి వచ్చింది. స్క్రిప్ట్ వర్క్, హార్డ్ వర్క్, టీం వర్క్ అన్నీ కలిపి సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. ఈ సినిమా అవుట్ పుట్ చూశాక చాలా నమ్మకం కలిగింది. ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా ఇది. ఈ సమ్మర్‌కి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా అలరిస్తుంది' అని దర్శకుడు శ్రీవాస్ చెప్పారు.'గోపీచంద్ యాక్షన్‌ని ఇష్టపడే ప్రేక్షకులకు కూడా రామబాణం ఒక పండగలా ఉంటుంది. మంచి విజయం సాధిస్తుంది' అని సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల చెప్పారు.



గోపీచంద్, డింపుల్ హాయతి

కాంబినేషన్లు నమ్ముకుంటే నష్టాలే..

'టాటా బిర్లా మధ్యలో లైలా' చిత్రంతో నిర్మాతగా ప్రస్థానం మొదలుపెట్టి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు బెక్కెం వేణుగోపాల్. 'సత్యభామ, నేను లోకల్, పాగల్, ప్రేమ ఇష్క్ కాదల్, సినిమా చూపిస్తా మామ, హుషారు' వంటి విజయవంతమైన చిత్రాలతో సక్సెస్‌ఫుల్ నిర్మాతగా గుర్తింపు పొందిన ఆయన బర్త్‌డే నేడు (గురువారం).

ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

'నిర్మాతగా బిజీగా ఉండటమే ఈ పుట్టినరోజు ప్రత్యేకత. 2006లో అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలిచిత్రం 'టాటా బిర్లా మధ్యలో లైలా' విడుదలై, సక్సెస్‌ను అందుకున్నాను. అక్కడి నుంచి ఈ 16 సంవత్సరాల్లో నిర్మాతగా 12 సినిమాలు, వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను. దిల్‌రాజుతో నా ప్రయాణం కంటిన్యూ చేస్తాను.



బెక్కెం వేణుగోపాల్

ఆయన జడ్జిమెంట్‌పై నాకు ఎంతో నమ్మకం ఉంది. సినిమా పరిశ్రమలో నిర్మాత పరిస్థితి ఎప్పుడూ క్లిష్ట పరిస్థితే.. సినిమా మీద నాలెడ్జ్ వున్న వాళ్లు, అనుభవం వున్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్ రేట్ ఎక్కువ. అనుభవంతో పాటు సినిమా మీద అంకితభావం ఉండాలి. అప్పుడే నిర్మాతగా సక్సెస్ సాధిస్తారు. అయితే ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతలు. దాని వల్ల సినిమా సూపర్‌హిట్ అయినా లాభాలు రావడం లేదు. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు భారీగా పెంచడం వల్ల సినిమాల బడ్జెట్ కూడా ఊహించని స్థాయికి పెరిగిపోతోంది. ప్రస్తుతం 'రోటి, కపడ, రొమాన్స్', నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి, సుడిగాలి సుధీర్‌తో ఓ సినిమా, అవికాగోర్‌తో ఓ క్రేజీ థ్రిల్లర్ చేస్తున్నాం. 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండుతో సినిమా చేస్తాను' అని చెప్పారు.

అరంగేట్రం.. పక్కా కమర్షియల్ చిత్రం

రోషన్, ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ ప్రభన్, అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు, కోటేష్ మానవ తదితరులు నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'అరంగేట్రం'. మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభన్ దర్శకత్వంలో మహేశ్వరి కె. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న రిలీజ్ కాబోతున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ బుధవారం ప్రసాద్ లాబ్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఇది పక్కా కమర్షియల్ మూవీ. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుంది. అలాగే మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, లవ్ స్టోరీ కూడా ఉంటుంది. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంది. పాటలు, ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయి. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగే సినిమా. ఇందులో నేనూ నటించాను. ఒక్కొక్క క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. చిన్న సినిమానే అయినప్పటికీ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. మా సినిమాను ఆదరించండి' అని తెలిపారు. 'మా సినిమా చాలా బాగా వచ్చింది. మే 5న థియేటర్స్‌లో మీ ముందుకు వస్తున్నాం' అని నిర్మాత మహేశ్వరి.కె అన్నారు. సహ నిర్మాత విజయ లక్ష్మి మాట్లాడుతూ, 'మంచి కాన్సెప్ట్‌తో చేసిన మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. తప్పకుండా మా సినిమా అందరికీ నచ్చుతుంది' అని చెప్పారు. రోషన్ మాట్లాడుతూ, "విరూపాక్ష' సినిమాలో లాగానే ఇందులోనూ డిఫరెంట్ రోల్ చేశాను. సినిమా అలరిస్తుంది' అని తెలిపారు.



'అరంగేట్రం' చిత్ర బృందం

మదర్‌థెరిస్సా అండ్ మీ విడుదలకు సిద్ధం

'మదర్ థెరిస్సా అండ్ మీ' శక్తిమంతమైన ఈ కథ, ఆశ, కరుణ, ప్రేమలతో సమ్మిళితమైన ముగ్గురు అసాధారణ మహిళల జీవితమని మేకర్స్ తెలిపారు.

తాజాగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం రిలీజ్ చేసింది. విడుదలైన అతి తక్కువ సమయంలోనే ఈ చిత్ర ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఈ చిత్రం ఇంగ్లీష్, హిందీలో విడుదలై తరువాత స్పానిష్‌లో అనువాదం చేశారు.

'క్రీ వెస్టన్', 'మిలియన్స్ కెన్ వాక్' వంటి చిత్రాల దర్శకుడు కమల్ ముసలే ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో ఇక తన పాత్ర కవిత గురించి బనితా సంధు మాట్లాడుతూ, 'నిజ జీవితంలో కవిత పాత్రకు నాకు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. కవిత తనలో తాను వెతుక్కునే అమ్మాయి' అని తెలిపారు.

మదర్ థెరిస్సా పాత్రలో నటించిన జాక్వెలిన్ ఫిట్జి-కోర్నాజ్ మాట్లాడుతూ, 'ఈ చిత్రం క్రౌడ్ ఫండింగ్ ద్వారా రూపొందించారు. విడుదల తర్వాత ఈ చిత్రానికి వచ్చే లాభాలను అనాథాశ్రమాలకు, ఆరోగ్యం, విద్య వంటి సంక్షేమశాలలకు అందజేస్తాం' అని అన్నారు. క్రీ వెస్టన్ మూవీస్, లెస్ ఫిల్మ్స్ డు లోటస్, కవితా థెరిస్సా ఫిల్మ్ బ్యానర్‌పై సంయుక్తంగా నిర్మితమైంది. ఈ సినిమాలో బనితా సంధు, జాక్వెలిన్ ఫ్రిట్జి-కోర్నాజ్, దీప్తి నావల్ ప్రధాన పాత్రల్లో నటించారు. సినీపోలిస్, పెన్ మరుధర్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా మే 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.



బనితా సంధు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.